ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
15-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 228 పేజీలు: 10+4 వెల: 8.00

మోడీ పర్యటన వేళ.. ఎన్‌కౌంటర్ల మోత 5లో
15-17 తేదీల్లో ప్రధాని మూడు రాష్ట్రాల పర్యటన

# వరద బాధితులకు పూర్తి సాయం

## బీమా అంశాల పరిష్కారంలో సరైన న్యాయం అవసరం

## 7087 కి.మీ.రోడ్ల పునరుద్ధరణకు రూ.186 కోట్ల నిధులు విడుదల

### ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో 3931 రహదారుల అభివృద్ధి: సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదబాధితులందరికి పూర్తి న్యాయం,నష్ట పరిహారం అందిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.వరద సహాయకచర్యలు, బాధితులకు ప్రయోజనం కలిగించే దిశలో ఆయన నిరంతరం అధికారులు, ఆయా సంస్థలు, మంత్రులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఈ సమావేశాల అంశాలను సిఎం చంద్రబాబు తన "ఎక్స్" ఖాతా ద్వారా వెల్లడించారు. సిఎంఒ కార్యాలయం నుంచి ఇదే అంశాలపై సమాచార పత్రాలు అందుబాటులోకి వచ్చాయి. మానవతా కోణంలోనూ బాధితులకు సహాయసహకారాలలో అందించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిందంతా చేస్తున్నాయి. ఇదే విధంగా ఇన్సూరెన్స్ బ్యాంకులు సేవలందించాలి. సంస్థలపై విశ్వసనీయత పెరిగేలా కృషిచేయాలి. ఇప్పటి నుంచి ఏడు రోజుల్లో క్లెయిమ్‌ల పరిష్కార పూర్తికావాలి. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు. చివరి మైలు వరకూ న్యాయం అందాలి. ఇన్సూరెన్స్ కంపెనీలు. బ్యాంకర్లు, ఎలక్ట్రానిక్ వస్తు కంపెనీల ప్రతినిధుల అర్బన్ కంపెనీ ప్రతినిధులతోను తమ సమావేశాన్ని నిర్వహించినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు.

గతంలో ఎన్నడూలేని విధంగా విజయవాడకు వరద ముంపు ఎదురైంది. సంక్షోభ స్థితిలో ఉన్నవారికి మానవతా కోణంలో సహాయసహకారాలు అందించాల్సి అవసరముంది. వినూత్న ఆలోచనలతో ప్రజలకు సహాయసహకారాలు అందించాం. 110కి పైగా ఫైర్ ఇంజిన్లతో గృహాలు, రహదారులను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేశాం. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికి విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా న్యాయమైన సెటిల్ మెంట్స్ జరిగేలాచూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిందంతా చేస్తున్నాయి. ఇదే విధంగా ఇన్సూరెన్స్ కంపెనీలు, బ్యాంకులు నిబద్ధతతో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సేవలందించాలి. వాహనాల గృహాల, వ్యాపార వాణిజ్య ఆస్తులనష్టాలకు సంబంధించి జరిగిన నష్ట >>2



# కృష్ణలో ఇంకా కొనసాగుతున్న బోట్ల తొలగింపు ప్రక్రియ

### ప్రకాశం బ్యారేజ్ వద్ద చురుకుగా సాగుతున్న పనులు

### నదిలో 18 అడుగుల లోతున చిక్కుకున్న రెండు బోట్లు

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్ద బోట్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. నాలుగు రోజులుగా వీటిని వెలికితీసే ప్రక్రియ విస్తృతంగా సాగుతోంది. బేకమ్ సంస్థ ఆధ్వర్యంలో వైజాగ్‌కు చెందిన అబ్బులు బృందం ఈ పనులు చేపట్టింది. బ్యారేజీ వద్ద కృష్ణా నదిలో 18 అడుగుల దిగువన రెండుబోట్లు చిక్కుకున్నాయి. బోట్లు ఒక >>2

# ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణ!

### కమిషనర్ పర్యవేక్షణలోనే ఇక నియంత్రణ, పాలన

### ఎస్పీ లేదా డిఐజి స్థాయి అధికారిని నియమించే అవకాశం

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను కూటమిప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈ శాఖ అస్తవ్యస్తంగా తయారైందనే ఆరోపణల నేపథ్యంలో 2020 మే నెల కంటే ముందున్న ఎక్సైజ్ శాఖ స్వరూపాన్ని ఇప్పుడు పునరుద్ధరించింది. బహుళ అధికారుల పర్యవేక్షణ, నియంత్రణ నుంచి ఈ శాఖను తప్పించి నియంత్రణ, పర్యవేక్షణ, పరిపాలన బాధ్యతలన్నీ ఎక్సైజ్ ఎమిషనర్‌కు అప్పగించింది. వైఎస్సార్సీ హయాంలో రద్దైపోయిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని మళ్లీ పునుద్ధరించింది. దీనికి ఎస్పీ లేదా డిఐజి స్థాయి అధికారిని డైరెక్టర్‌గా నియమించనుంది. ఈ మేరకు ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర స్థాయిలో కార్యనిర్వాహక, ఎన్‌ఫోర్స్‌మెంట్, డిస్టిలరీ, బెవరేజస్ కార్పొరేషన్ విభాగాల సమాహారంగా ఎక్సైజ్ కమిషనరేట్ ఉంటుంది.

ఈ నాలుగు విభాగాలకు ఎక్సైజ్ కమిషనర్ అదిపతికగా వ్యవహరిస్తారు. ఆయన నేతృత్వంలో కార్యనిర్వాహక విభాగానికి అదనపు కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి డైరెక్టర్, డిస్టిలరీ విభాగానికి సంయుక్త కమిషనర్ బెవరేజస్ కార్పొరేషన్‌కు ఎండి ప్రధాన బాధ్యులుగా ఉంటారు. ఒక్కో జిల్లాకు ఒక్కో అసిస్టెంట్ కమిషనర్‌తో పాటు అనకాపల్లి రాజమహేంద్రవరం జోన్లకు అదనంగామరో ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్లు ఉంటారు. 26 జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక ఎక్సైజ్ సూపరింటెండెంట్ సహాయకారులుగా ఉంటారు. ప్రకాశం జిల్లాలోని మార్కాపురం తిరుపతి జిల్లాకు సంబంధించిన ఎఇఎస్ పలాసలో, అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించిన ఎఇఎస్ రంపచోడవరంలో ఉంటారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 208 సెబ్ స్టేషన్లుగామారిపోయాయి. ప్రతి స్టేషన్‌కు ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి ఎస్‌హెచ్‌వోగా ఉంటారు. ఎక్సైజ్‌తోపాటు స్టేషన్ పరిధిలో ఎన్‌ఫోర్స్‌మెంట్, రెగ్యులేషన్, 74 రకాల లైసెన్సులు, పర్మిట్లు ,షాపులు, బార్‌లు రెవెన్యూ, నేర నియంత్రణ బాధ్యతలన్నీ ఎస్‌హెచ్‌వో పర్యవేక్షించాల్సి ఉంటుంది.

# ముగ్గురు ఐపిఎస్‌లపై చర్యకు రంగం సిద్ధం?

### ముంబయి నటి జత్వానీ కేసులో కీలక మలుపు

### చక్రం తిప్పిన విద్యాసాగర్‌పై కేసు నమోదు

### సహకరించిన ఎసిపి హనుమంతరావు, సిఐ సత్యన్నారాయణపై వేటు

### తెర వెనుక సూత్రధారులు, పాత్రధారులకు బిగుస్తున్న ఉచ్చు?

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** నటి కాదంబరి జత్వానీ కేసు కీలక మలుపు తిరిగింది.ఈ కేసులో ఆమెపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన అప్పటి సిఐ ఎం.సత్యన్నారాయణతో పాటు అప్పటి ఎసిపి హనుమంతరావుపై వేటు పడింది. వీరిద్దరిని సస్పెండ్ చేస్తూ సిపి రాజశేఖరబాబు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం జత్వానీ తన తల్లిదండ్రులు, న్యాయవాదులతో కలిసి ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కుక్కల విద్యాసాగర్ తదితరులపై ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు మేరకు కుక్కల విద్యాసాగర్ తదితరులపైన అసభ్య ప్రవర్తన, కుట్ర,మోసం (192,211,218, 220,354,467, 420,469,రెడ్ విత్ 120బి) తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. శనివారం కూడ ఆమె కేసుకు సంబంధించిన వివరాలను ఇబ్రహీంపట్నం పోలీసులకు అందచేశారు.

జత్వానీ కేసులో అప్పటి ఎసిపి హనుమంతరావు ప్రస్తుతం కాకినాడలో డిఎస్‌పిగా పనిచేస్తున్నారు. దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన అప్పటి ఇబ్రహీంపట్నం సిఐ ఎం. సత్యన్నారాయణ కేసు పూర్వాపరాలు పరిశీలించకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేయడమే కాక వెనువెంటనే ముంబాయి వెళ్లి జత్వానీని అరెస్ట్ చేసారు. ప్రస్తుతం ఆయన గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ సిఐగా పనిచేస్తున్నారు. ఈ కేసులో తెర వెనుక నుండి వ్యవహారం నడిపించిన ముగ్గురు ఐపిఎస్‌లైన సీతారామాంజనేయులు,క్రాంతి రాణా టాటా,విశాల్ గున్నీలపై కూడ చర్యలకు రంగం సిద్ధం అవుతున్నట్లు సమాచారం.ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసును నమోదు చేసి,తనను తన తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేసిన ముగ్గురు ఐపిఎస్‌లపై కూడ చర్య తీసుకోమని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలియవచ్చింది.తనను కస్టడీకి తీసుకున్న ఐదు రోజుల పాటు తనపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని, నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి కూడ తనను ఇంటరాగేషన్ చేశారని, తనను,తన కుటుంబ సభ్యులను ఒక తప్పుడు కేసులో 42 రోజుల పాటు జైలులో మగ్గేలా చేశారని,కారకులపై చర్యలు తీసుకోమని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.జత్వానీ ఫిర్యాదుపై ఇబ్రహీంపట్నం ప్రస్తుత సిఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. కేసు నమోదుకు ముందు న్యాయసలహా తీసుకున్నట్లు తెలియవచ్చింది.



శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన జత్వానీ

దీంతో ముగ్గురు ఐపిఎస్‌లపై చర్యల నిమిత్తం ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు, ప్రభుత్వ ఆదేశాల అనంతరం వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపై చిక్కుముడి త్వరలో వీడనుంది. ముగ్గురు ఐపిఎస్‌ల అరెస్ట్ అనంతరం ఈ కేసులో ఇంకా రాజకీయ 'పెద్ద' తలకాయలు ఎంతమంది ప్రముఖ వ్యాపారికి అనుకూలంగా తెరవెనుక ఇన్‌వాల్వ్ అయ్యారో అనే వ్యవహారంపై త్వరలో చిక్కుముడి వీడనుంది.ఈ కేసులో త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాలు కల్గించే సంఘటనలు జరుగుతాయనేది నిర్వివాదాంశమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**ఎంత మంది రాజకీయ నాయకులకు ఉచ్చు బిగుసుకోనుందో?**

ఈ కేసులో జత్వానీ పేర్కొన్న ఫిర్యాదు ప్రకారం అసలు నిందితులను అరెస్ట్ చేస్తే,విచారణలో ఎంత మంది ఈ కేసులో ఇన్‌వాల్వ్ అయ్యారో, ఎంత మంది రాజకీయ నాయకులు తెరవెనుకనున్నారో, ఎంతమంది ఈ కేసు ద్వారా లబ్ధి పొందారో అనే విషయంపై త్వరలో పోలీసులు నిర్వహించే నిష్పక్షపాత విచారణతో సందిగ్ధత వీడనుంది.పోలీసుల విచారణలో త్వరలో ఈ కేసులో తెర వెనుక ఉన్న సూత్రధారులు,పాత్రధారుల మెడకు ఉచ్చు బిగియనుంది.

# కోల్‌కతా హత్యాచారం కేసు
## మాజీ ప్రిన్సిపాల్ అరెస్టు

**కోల్‌కతా, సెప్టెంబరు 14:** నగరంలోని ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీడాక్టరు హత్యాచారం కేసులో సిబిఐ మొట్టమొదటి అరెస్టునుప్రకటించింది. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌ను అరెస్టుచేసినట్లుప్రకటించింది. అలాగే మొదట కేసును నమోదుచేసి దర్యాప్తుచేసిన స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను కూడా అరెస్టుచేసింది. దర్యాప్తులో తదుపరి విచారణను పక్కదారిపట్టించేందుకే కృషిచేసినట్లు ఎస్‌హెచ్‌ఒపై అభియోగాలు నమోదు చేసింది. ప్రిన్సిపాల్‌ఘోష్, ఎస్‌హెచ్‌ఒ ఇద్దరూకూడా దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు కృషిచేసారని, సిబిఐఆరోపించింది. నిరసన తెలుపుతున్న వైద్య విద్యార్థులు సిఎం నివాసంనుంచి తిరిగివచ్చిన కొద్దిసేపటికే సిబిఐ ఈఅరెస్టులు ప్రకటించింది. సమావేశం ప్రత్యక్షప్రసారానికి అంగీకరించకపోవడంతో వైద్యవిద్యార్థులు వెనక్కి తిరిగి వచ్చేసారు. ఇదిలా ఉంటే దర్యాప్తులోభాగంగా సిబిఐ మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌ను ప్రశ్నిస్తూనేఉంది. అంతేకాకుండా ఘోష్‌పై అత్యాచారం, హత్య అభియోగాలనుకూడా నమోదుచేసింది. ఈకేసులోప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌తోపాటు సహనిందితుడు అనూప్‌దత్తానుకూడా సిబిఐ పలుమార్లు ప్రశ్నించింది.

# గన్నవరంనుంచి మరిన్ని నగరాలకు విమానాలు

### వచ్చేనెల విశాఖ-విజయవాడ కొత్త సర్వీసు

### ఆరంభం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



జాతీయరహదారి నుండి విమానాశ్రయంలోకి అప్రోచ్‌రోడ్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి

**గన్నవరం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధానికి ఉన్న ఏకైక విమానాశ్రయమైన విజయవాడ విమానాశ్రయంనుండి దేశంలోని మరిన్ని నగరాలకు, విదేశాలకు విమాన సర్వీసులు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని, వచ్చేనెల్లో విశాఖపట్నం-విజయవాడ మధ్య నూతనవిమానసర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర పౌరవిమానయానశాఖా మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. గన్నవరం విమానా శ్రయం నుండి జాతీయరహదారికి నూతనంగా నిర్మించిన అప్రోచ్‌రోడ్‌ను శనివారం ఉదయం బందరు యంపి వల్లభనేని బాలశౌరి, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, మైసూర్ యువరాజు యంపి యదువీర్ వడియార్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం విమానాశ్రయం ఆవరణలో మొక్కలు నాటారు. న్యూఢిల్లీ -గన్నవరంల మధ్య ఇండిగో నూతన విమానసర్వీసును మంత్రి ప్రారంభించి తొలి ప్రయాణికుడికి బోర్డింగ్‌పాస్‌ను అందించారు. ఈసందర్భంగా విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణ పనుల జాప్యంపై మంత్రి అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. టెర్మినల్ భవనాన్ని సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా జరిగిన సభలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నెలకి సరాసరి 80వేలమంది ప్రయాణికులు ఇక్కడి నుండి రాకపోకలు సాగించగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈమూడునెలల కాలంలో ప్రయాణికుల సంఖ్య లక్షకుపైగా చేరిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ముంబాయికి రెండు, బెంగుళూరుకు ఒకటి, ఢిల్లీకి ఒకటి మొత్తం నాలుగు నూతన సర్వీసులు ప్రారంభించామన్నారు. రాజధానికి ఉన్న విమానాశ్రయం ఇదే కనుక దీని అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పారు. ఇక్కడి నుండి ఎయిర్‌కనెక్టివిటీని పెంచితే కేవలం ప్రయాణికులకే సౌలభ్యం కాకుండా రాష్ట్రఅభివృద్ధికి మేలు కలుగుతుందన్నారు. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కేంద్ర పౌరవిమానయానశాఖామంత్రిగా అశోక్‌గజపతిరాజు ఉన్న సమయంలో గన్నవరం నుండి 32 విమానసర్వీసులు నడిచేవని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వాటి సంఖ్య 24కు పడిపోయిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో టెర్మినల్ భవననిర్మాణ పనులు ప్రారంభం కాగా గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇంత వరకు నిర్మాణం పూర్తికాలేదని ఆరోపించారు. ప్రస్తుతం భవననిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు. ఇక్కడి నుండి దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు విమానసర్వీసులు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రిని కోరారు.





# ఎన్ఎస్‌జి-2గా గుంటూరు రైల్వే స్టేషన్

### డివిజనల్ రైల్వే మేనేజర్ రామకృష్ణ

**సచివాలయం సెప్టెంబరు 14:** గుంటూరు రైల్వే స్టేషన్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.110 కోట్ల వార్షిక ఆదాయాన్ని మరియు 5.92 మిలియన్ల ప్రయాణికులను నిర్వహించడం ద్వారా నాన్ సబర్బన్ గ్రూపు 2 (ఎన్ఎస్‌జి 2) హోదాను గుంటూరు రైల్వే డివిజన్ సాధించిందని గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) ఎం.రామకృష్ణ తెలిపారు. రైల్వేబోర్డు నిర్వహించిన తాజా సమీక్షలో గుంటూరు రైల్వే స్టేషన్ రూ.110 కోట్ల ఆదాయాన్ని ఆర్జించి మరియు తద్వారా ఎన్ఎస్‌జి 2గా వర్గీకరించబడిందన్నారు. అంతకు ముందు ఎన్ఎస్‌జి 3గా ఉందన్నారు. ఇటీవల సమీక్ష నిర్వహించిన రైల్వే బోర్డు, రైల్వే స్టేషన్‌కు ఎన్ఎస్‌జి 2 హోదాను ప్రదానం చేసిందన్నారు. ప్రయాణికుల వార్షిక ఆదాయం రూ.100 కోట్ల నుండి రూ.500 కోట్ల వరకు లేదా సంవత్సరానికి 10 నుండి 20 మిలియన్ల మంది బయటి ప్రయాణికులను హ్యాండిల్ చేసిన రైల్వే స్టేషన్ ఎన్ఎస్‌జి 2 స్టేషన్‌గా వర్గీకరించడుతుందన్నారు. పెరుగుతున్న ప్రయాణికుల డిమాండ్‌ను తీర్చడానికి మేము పని చేస్తూ ఉంటామన్నారు. భౌగోళిక మరియు స్ట్రాటెజిక్ లొకేషన్ కారణంగా ఎన్ఎస్‌జి 2 కేటగిరీ కింద దక్షిణ మధ్య రైల్వేలోని టాప్ 11 రైల్వే స్టేషన్‌లలో గుంటూరు ఒకటిగా చేరిందని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సిహెచ్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఇప్పుడు గుంటూరు డివిజన్‌లో ఎన్ఎస్‌జి 4 కింద మొత్తం 5 స్టేషన్లు, ఎన్ఎస్‌జి 5 కింద 11 స్టేషన్లు మరియు ఎన్ఎస్‌జి 6 కింద 40 స్టేషన్లు మరియు 4 హాల్ట్ స్టేషన్లు ఉన్నాయన్నారు.

# 5 లక్షల లడ్డూలు తయారీ దిశగా ప్రణాళికలు!

### ప్రసాదం ఉత్పత్తికి బూందీపోటులో మెరుగైన సదుపాయాలు



**ప్రభాతవార్తప్రతినిధి - తిరుమల:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు 5లక్షల వరకు తయారీచేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందుకోసం బూందీ తయారీపోటులో భద్రతతో బాటు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చూస్తున్నారు. తిరుమలలో ప్రస్తుతంరోజుకు 4లక్షల వరకు లడ్డూలు తయారుచేస్తున్నారు. ఇందులో 3లక్షల >>2

# హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి
## ఆరులేన్లుగా విస్తరణ

**విజయవాడ సెప్టెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న 65వ జాతీయ రహదారిని విస్తరించే దిశలో జాతీయరహదారుల ప్రాధికార సంస్థ సంబంధిత పనుల్లో జోరు పెంచింది.దీంతో హైదరాబాద్-విజయవాడ ఆరు వరుసలుగాగా జాతీయ రహదారి విస్తరణ విస్తీర్ణం మరింత పెరగనుంది. తొలుత ఈ రహదారిని హైదరాబాద్ సమీపంలోని దండు మల్కాపూర్ నుండి జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి వరకు విస్తరించాలనుకున్నారు.తరువాత నందిగామ శివారు వరకు విస్తరించాలనుకున్నారు.అయితేప్రస్తుతం గొల్లపూడివరకు పెంచాలని కేంద్ర రవాణా,జాతీయ రహదారుల మంత్రత్వశాఖ నిర్ణయించింది. తొలుత దండు మల్కాపూర్ నుండి జగ్గయ్యపేట వరకు విస్తరణ పనులు చేపట్టేందుకు వీలుగా 181.5 కి.మీకు సవివర నివేదిక (డిపిఆర్) తయారు చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. తాజాగా గొల్లపూడి వరకు విస్తరించాలని నిర్ణయించి మరో 40 కిలోమీటర్ల పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని డీపీఆర్ తయారు చేయించాలని నిర్ణయించారు. దీనికి ఈ నెల 24వ తేదీని తుది గడువుగా నిర్ణయిస్తూ తాజాగా టెండర్లను కేంద్ర రవాణా,జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆహ్వానించింది. ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న 17 ప్రమాదకర ప్రాంతాల(బ్లాక్‌స్పాట్స్)ను రూ.925 కోట్లతో చక్కదిద్దే పనులను ఇటీవల జాతీయ రహదారుల సంస్థ చేపట్టింది. ఈ టెండరులో దిద్దుబాటు పనులను మినహాయించినట్లు కేంద్రం ప్రకటించింది.



శనివారం సీతారామ్ ఏచూరి భౌతికకాయంవద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ

# సీతారామ్ ఏచూరి భౌతిక కాయం ఎయిమ్స్‌కు అప్పగింత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** వామపక్ష ఉద్యమనేత సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి భౌతిక కాయాన్ని పార్టీసాంప్రదాయాన్ని పాటిస్తూ కుటుంబసభ్యులు అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థకు అప్పగించారు. అంతకుముందు భౌతికకాయాన్ని సిపిఎం కేంద్రకార్యాలయంలో పార్టీకార్యకర్తలు, సందర్శకులకోసంఉంచారు. కుటుంబసభ్యులు, పార్టీనేతలు ఘన నివాళుల అనంతరం ఆయన భౌతిక కాయాన్ని శనివారం సాయంత్రం ఎయిమ్స్‌కు అప్పగించినట్లు వైద్యసంస్థ తెలిపింది. ప్రజల సందర్శనార్థం ఎకెజిభవన్‌లో ఉంచారు. భారీఎత్తున ప్రజలు సిపిఎం కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తరలివచ్చి తమ అభిమాన నేతకు కడసారి వీడ్కోలు చెప్పారు.

ముందు వసంత్‌కుంజ్‌లోని ఆయననివాసంలో ఒకరోజంతా ప్రజల సందర్శనార్థం ఉంచారు. ప్రకాష్‌కారత్, బృందాకారత్ ఇతర ముఖ్యనేతలు, పార్టీరహితంగా ప్రముఖ నాయకులు అందరూవిచ్చేసి సీతారామ్ ఏచూరికి ఘననివాళులర్పించారు. ఏచూరి తుదిశ్వాసతో కేంద్రకార్యాలయంలోని పార్టీ జెండాను అవనతంచేసారు. శనివారం ప్రముఖులందరి సందర్శన తర్వాత 72 ఏళ్ల సీతారామ్ఏచూరి భౌతికకాయం ఎయిమ్స్‌కు తరలి వెళ్లింది. ఆయన భౌతిక కాయాన్ని విద్యాసంబంధిత బోధనాంశాలకు, పరిశోధనలకు వినియోగిస్తారని తెలిపింది.

# పల్ల కడియంలో వృద్ధ దంపతులు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం పల్ల కడియం గ్రామంలో వృద్ధ దంపతులు రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రాజానగరం ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆ గ్రామానికి చెందిన వెలుచూరి గోవింద్ (75), అప్పాయమ్మ (64) ఇంటి ఆవరణలో ఒక కోతి పొలాలకు ఉపయోగించే క్రిమి సంహారక గుళికల మందు ప్యాకెట్ పడేసింది. సరిగ్గా కళ్ళు కనిపించని అప్పాయమ్మ అది టీపొడి అనుకుని శుక్రవారం ఉదయం పాలల్లో వేసి కాచి తన భర్తతో పాటు టీ అనుకుని పొరపాటున ఇద్ద్దరు సేవించారు. కొద్ది సేపటికి గోవింద్, అప్పాయమ్మ నోటి నుండి నురగలు, వాంతులు కావడంతో స్థానికులు చికిత్సకోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వృద్ధ దంపతులు మృతి చెందారు. రాజానగరం ఎస్సై మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వృద్ద దంపతుల మృతితో పల్ల కడియంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/09/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 682285
2nd Prize Rs.7000/- 06850
3rd Prize Rs.3500/-
21755 23577 24472 42523 48246
61760 77073 82268 84224 86245
4th Prize Rs.200/-
0316 0492 1086 1311 3106
4429 5792 7465 8540 9022
5th Prize Rs.100/-
0776 1198 1727 2079 2767
5276 8315 8597 9360 9862
6th Prize Rs.50/-
0061 1520 2844 5039 6414 8180
0067 1566 3050 5102 6585 8243
0134 1602 3058 5188 6690 8994
0341 1623 3066 5206 6723 9057
0363 1624 3315 5574 6743 9181
0656 1699 3386 5603 6858 9366
0784 1893 3389 5669 6933 9456
0866 1905 3474 5911 7003 9477
0930 1965 3607 5982 7127 9501
1040 2130 3786 6020 7219 9518
1085 2150 3871 6042 7402 9635
1142 2151 4066 6139 7528 9662
1352 2216 4285 6174 7621 9699
1374 2252 4286 6218 7629 9867
1376 2293 4304 6340 7683 9976
1407 2717 4702 6344 7833
1472 2725 4705 6395 7948

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 561597
2nd Prize Rs.7000/- 42707
3rd Prize Rs.3500/-
11726 17116 19008 21946 21953
31349 57885 59904 75822 93168
4th Prize Rs.200/-
0219 0608 0992 1661 1905
2983 5956 8360 9647 9698
5th Prize Rs.100/-
2580 3908 3941 4621 4797
4846 5662 7327 7730 9715
6th Prize Rs.50/-
0260 1861 3338 5333 7024 8353
0288 2102 3461 5361 7168 8401
0399 2163 3573 5395 7218 8427
0548 2193 3809 5475 7232 8550
0550 2194 3948 5979 7332 8571
0612 2251 3956 6061 7408 8828
0706 2356 4122 6086 7439 8863
0836 2505 4123 6207 7533 9080
0843 2525 4169 6237 7636 9193
0846 2528 4299 6344 7663 9264
0969 2657 4389 6347 7712 9537
1129 2839 4490 6404 7749 9819
1191 2847 4503 6564 7795 9884
1464 2848 4516 6602 7803 9920
1541 2909 4605 6745 7934 9969
1568 2935 4758 6828 7985
1756 3045 5155 6841 8146

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 592485
2nd Prize Rs.7000/- 77601
3rd Prize Rs.3500/-
00286 10860 14083 29820 31277
42365 47645 78879 92980 95522
4th Prize Rs.200/-
0011 0437 1582 2014 2650
3251 5264 6076 7487 9294
5th Prize Rs.100/-
0747 1940 2134 3168 3373
4350 4504 5271 5452 8217
6th Prize Rs.50/-
0030 1447 3031 4446 6462 8379
0152 1470 3041 4785 6601 8423
0174 1670 3166 4851 6608 8561
0212 1888 3349 4863 6730 8591
0247 1986 3564 5057 6827 8602
0488 2073 3566 5060 6900 8777
0648 2167 3645 5358 7057 8873
0850 2220 3666 5396 7167 8882
0885 2277 3855 5398 7334 8977
1026 2278 3901 5503 7581 9031
1117 2352 3961 5751 7618 9145
1241 2528 4047 5855 7660 9299
1292 2567 4155 5907 7889 9423
1320 2600 4182 5978 8003 9647
1350 2611 4231 6024 8029 9911
1380 2670 4287 6143 8183
1413 2883 4376 6438 8300

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 476136
2nd Prize Rs.7000/- 23252
3rd Prize Rs.3500/-
10407 28102 37915 47179 57115
64455 74486 82722 85649 89646
4th Prize Rs.200/-
0121 1235 2004 3706 4494
5061 7318 7592 8025 8693
5th Prize Rs.100/-
0323 4815 4911 6078 7029
7681 8240 8359 8963 9633
6th Prize Rs.50/-
0036 1534 2990 5827 7165 8910
0251 1692 2999 5894 7264 9080
0256 1751 3025 5895 7391 9094
0543 1841 3156 5941 7427 9225
0593 2188 3225 5950 7466 9271
0638 2247 3640 5971 7557 9386
0654 2273 3942 5981 7832 9432
0709 2324 4029 6113 7881 9559
0813 2334 4213 6128 7896 9573
0992 2347 4389 6138 7920 9593
1002 2463 4539 6356 8196 9782
1060 2478 4722 6562 8249 9786
1127 2521 4789 6563 8411 9850
1133 2799 5267 6886 8551 9857
1300 2819 5360 6946 8577 9913
1360 2919 5466 7056 8687
1447 2952 5790 7090 8713

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 440505
2nd Prize Rs.7000/- 86416
3rd Prize Rs.3500/-
07087 09423 24472 25687 40081
62012 66400 79989 85767 90533
4th Prize Rs.200/-
0640 1848 5027 5168 5421
5488 7111 7665 8706 9970
5th Prize Rs.100/-
1026 1272 4212 5250 6303
7465 8353 8763 9281 9919
6th Prize Rs.50/-
0176 2340 3940 5089 6419 8504
0330 2412 4090 5200 6615 8519
0503 2502 4143 5256 6699 8592
0582 2535 4144 5351 6866 8635
0795 2818 4177 5559 6930 8675
1205 3003 4231 5793 6996 8902
1224 3100 4309 5825 7065 8938
1292 3164 4405 5892 7106 8979
1303 3305 4446 5900 7135 9115
1311 3388 4575 6025 7466 9118
1398 3470 4596 6105 7617 9245
1449 3533 4612 6155 7672 9434
1576 3621 4619 6276 7788 9504
1717 3652 4654 6306 7797 9659
1901 3674 4688 6314 7817 9940
2019 3724 4907 6371 7867
2141 3818 4926 6372 8109

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 213900
2nd Prize Rs.7000/- 87456
3rd Prize Rs.3500/-
00485 02115 16893 17800 18695
22297 55486 55875 59779 64599
4th Prize Rs.200/-
1033 4446 4671 6492 7008
7881 8423 8501 8915 9235
5th Prize Rs.100/-
0714 1983 3990 4426 4593
4794 8240 8417 9495 9561
6th Prize Rs.50/-
0207 1347 3439 5186 6499 8528
0447 1393 3478 5236 6717 8700
0462 1499 3502 5277 6788 8721
0541 1620 3644 5314 6819 8980
0547 1738 3747 5336 6902 9007
0602 1763 3850 5533 6983 9029
0694 1804 3938 5555 7173 9077
0829 1887 4131 5732 7244 9102
0880 2163 4137 5777 7269 9282
1097 2191 4144 5804 7670 9296
1145 2527 4194 5919 7702 9369
1218 2530 4232 6044 7723 9393
1232 2843 4340 6078 7768 9413
1250 2997 4470 6085 7832 9771
1254 3014 4520 6180 8104 9830
1280 3062 4816 6285 8277
1284 3402 5163 6380 8393

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 854120
2nd Prize Rs.7000/- 95219
3rd Prize Rs.3500/-
02051 03650 13138 31039 59953
72566 73500 77671 78836 88625
4th Prize Rs.200/-
0836 1412 2333 2431 2797
4111 4327 6660 7176 9287
5th Prize Rs.100/-
0930 1128 1307 1726 3713
6039 6179 8445 8463 9454
6th Prize Rs.50/-
0040 1778 3360 4659 6565 8958
0112 2059 3361 4851 6581 8962
0145 2100 3586 4937 6895 8990
0221 2212 3590 4960 6916 9123
0223 2218 3591 4966 7093 9172
0338 2433 3827 4990 7188 9246
0451 2437 3834 5035 7448 9277
0485 2440 3965 5260 7536 9303
0492 2502 4026 5465 7828 9322
0604 2540 4079 5504 7999 9370
0852 2623 4150 5510 8012 9430
1150 2692 4167 5530 8174 9491
1162 2967 4184 5917 8196 9720
1205 3013 4397 6046 8561 9961
1309 3041 4443 6357 8617 9962
1314 3068 4527 6466 8886
1437 3311 4593 6549 8911

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 528328
2nd Prize Rs.7000/- 51530
3rd Prize Rs.3500/-
04957 36516 38915 39942 47887
60529 65913 80065 84045 84745
4th Prize Rs.200/-
1301 1859 4995 5464 6158
8132 8404 8433 8872 8917
5th Prize Rs.100/-
1185 1702 3032 4326 5092
5095 5528 5896 6316 7568
6th Prize Rs.50/-
0050 1543 3011 5456 6917 8411
0140 1575 3584 5530 6933 8544
0339 1875 3749 5666 6936 8561
0378 1890 3967 5741 7012 8653
0478 1922 4190 5761 7066 8698
0512 1940 4328 5792 7135 8765
0578 2001 4406 5827 7286 8858
0579 2096 4490 5882 7422 8923
0676 2218 4524 6383 7534 9353
0715 2251 4660 6402 7562 9370
1035 2289 5057 6462 7924 9498
1064 2349 5078 6595 7974 9508
1193 2540 5182 6634 8054 9583
1251 2565 5206 6758 8215 9699
1270 2609 5262 6857 8251 9736
1359 2812 5372 6868 8252
1534 2939 5413 6909 8308

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 672703
2nd Prize Rs.7000/- 64514
3rd Prize Rs.3500/-
14702 22335 29938 50191 54764
67805 71153 79042 91468 99516
4th Prize Rs.200/-
0669 0763 1619 3005 5740
7560 7958 8793 9102 9338
5th Prize Rs.100/-
0082 2004 2906 3165 3723
4312 5198 6151 6695 8358
6th Prize Rs.50/-
0009 1219 2829 4585 6595 8159
0066 1383 2998 4960 6637 8264
0140 1543 3437 5202 6675 8485
0147 1574 3464 5519 6690 8808
0152 1649 3775 5534 6694 8886
0208 1673 3839 5540 6782 8922
0221 1717 3956 5553 6808 8959
0353 1877 4053 5750 6881 9048
0417 1887 4127 5763 7101 9266
0633 1972 4146 5777 7298 9582
0635 1990 4232 6045 7392 9693
0784 2035 4262 6216 7502 9705
0967 2074 4284 6252 7618 9712
0981 2460 4293 6291 7747 9761
0997 2672 4351 6303 7845 9797
1113 2700 4482 6463 7861
1184 2746 4578 6548 8014

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 375651
2nd Prize Rs.7000/- 50947
3rd Prize Rs.3500/-
18827 22201 35786 38049 50571
52149 60860 78170 82625 96018
4th Prize Rs.200/-
0132 1516 4276 5365 5934
6503 6961 7638 8172 9856
5th Prize Rs.100/-
2762 4742 6175 6475 6621
6978 7456 7971 8674 9028
6th Prize Rs.50/-
0076 1517 3224 4804 6669 8870
0085 1522 3278 4873 6679 8898
0342 1546 3348 4892 6865 8983
0355 1666 3455 4992 7063 9066
0435 1723 3457 5202 7217 9112
0531 1739 3527 5419 7612 9210
0560 1802 3837 5445 7650 9282
0636 1933 3860 5447 7791 9356
0802 2023 3862 5453 7950 9472
0898 2047 3896 5528 8094 9557
0993 2155 3957 5598 8117 9623
1052 2224 4122 6099 8184 9768
1160 2763 4202 6185 8383 9783
1180 2816 4360 6369 8467 9883
1187 2889 4381 6395 8676 9961
1295 3155 4397 6400 8756
1430 3212 4436 6611 8758

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 761345
2nd Prize Rs.7000/- 83567
3rd Prize Rs.3500/-
26193 37289 37842 48427 59317
59726 72139 72946 83916 94454
4th Prize Rs.200/-
0284 1098 2027 3448 3496
7366 8090 8274 8457 9115
5th Prize Rs.100/-
0195 0454 1459 1773 3556
6834 7794 7799 8579 9513
6th Prize Rs.50/-
0010 1591 3378 5338 6907 8353
0037 1593 3479 5340 7261 8632
0102 1609 3491 5424 7325 8879
0191 1646 3760 5542 7350 9188
0359 1778 3936 5587 7419 9227
0502 1819 4140 5789 7458 9259
0602 1830 4163 5822 7468 9457
0671 1888 4265 5979 7505 9500
0702 2092 4301 6155 7507 9503
0704 2113 4338 6229 7567 9555
0955 2509 4530 6235 7803 9596
1065 2548 4599 6256 7814 9633
1077 2558 4746 6347 7921 9695
1155 2730 4853 6350 7964 9739
1305 2989 5003 6418 7992 9759
1409 3004 5134 6465 8230
1570 3316 5329 6628 8269

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 982760
2nd Prize Rs.7000/- 69403
3rd Prize Rs.3500/-
14552 25304 36251 47725 58243
58833 69858 71909 82571 93416
4th Prize Rs.200/-
1985 2330 3264 5498 7160
7206 7340 7705 9839 9914
5th Prize Rs.100/-
0629 1240 3474 4057 6018
7635 8020 9305 9758 9908
6th Prize Rs.50/-
0097 1915 3997 5217 6956 8328
0178 2122 4043 5235 7074 8602
0270 2282 4083 5394 7120 8612
0322 2364 4174 5413 7164 8762
0345 2481 4190 5531 7172 8829
0388 2570 4344 5553 7265 8850
0441 2616 4372 5651 7287 8951
0565 2707 4593 5849 7294 9269
1127 2713 4616 5987 7334 9412
1360 2832 4705 6268 7365 9450
1364 3022 4737 6308 7426 9455
1464 3025 4808 6388 7740 9617
1530 3406 4875 6531 7796 9691
1538 3407 4880 6822 7803 9888
1714 3714 4894 6894 7889 9892
1781 3728 4930 6895 7992
1847 3924 5042 6952 8262

# పూర్తి సాయం

>> లని వచ్చిన ప్రతి క్లెయిమ్‌నూ సరైన విధంగా అసెస్ చేసి ఆ మేరకు పూర్తిస్థాయిలో సెటిల్‌మెంట్ చేయాలి. మొత్తం మీద పదిరోజుల్లో ఈ ప్రక్రియ పూర్తిచేసేందుకు కృషిచేయాలి. ప్రజలకు భరోసా కల్పించేలా సంస్థ విశ్వసనీయతను పెంచేలా బాధిత ప్రజలకు సేవలందించాలి. మానవతా కోణంలోనూ సాయపడాలన్న దృక్పథంతో పనిచేయాలి. సంక్షోభంలో ఉన్న ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కించేందుకు తమవంతు సహకారం అందించాలి. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు. చివరి మైలు వరకూ న్యాయం అందాలి సర్వేను వేగవంతం చేయాలి. అవసరమైతే ఫీల్డ్ సర్వేయర్లను పెంచుకోండి ఎట్టిపరిస్థితుల్లోనూ ఫోర్సుడ్ సెటిల్‌మెంట్స్ జరక్కూడదు. ఒకవేళ క్లెయిమ్ పరిష్కారంలో నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రభుత్వం పరంగా తగిన చర్యలకు ముందుకెళతాం. ప్రో యాక్టివ్‌గా బ్యాంకులు వరద ప్రభావిత ప్రజలకు సేవలందించాలి. రుణాల రీషెడ్యూలింగ్, రీస్ట్రక్చర్ వెసులుబాట్లను కచ్చితంగా అమలుచేయాలి. కొల్లేటరల్ సెక్యూరిటీ వంటి నిబంధనలు లేకుండా చూడాలి. వడ్డీ విషయంలో అదనపు భారం అనేది లేకుండా చూడాలి. కొత్తగా నీడ్ బేస్డ్ లోన్స్‌ను బాధితులను అందించాలి. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల రిపైర్ల విషయంలో కంపెనీలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. 100శాతం లేబర్ చార్జీల్లో 50 శాతం వరకు స్పేర్ పార్ట్స్‌లో రాయితీ కల్పిస్తూ సేవలందించాలి. ఇప్పుడు మీరు స్పందించే తీరే కస్టమర్లలో విశ్వసనీయతను పెంపొందిస్తుంది. మార్కెట్లోబ్రాండ్ నిలబడుతుంది. అవసరం మేరకు టెక్నీషియన్లను పెంచుకోండి హైదరాబాద్, చెన్నై నుంచి కూడా వనరులను సమీకరించుకోండి. కష్టకాలంలో అన్ని మార్గాలద్వారా బాధిత ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరమున్నది గుర్తుంచుకోండి. అయిదు రోజుల్లోగా వచ్చిన ఫిర్యాదులన్నీ పరిష్కరించేలా కంపెనీలు రోజుల్లోగా వచ్చినఫిర్యాదులన్నింటినీ పరిష్కరించేలా కంపెనీల సేవా కేంద్రాలు కృషిచేయాలి. రాష్ట్రంలో రోడ్లపై ఎక్కడా గుంతలు కనిపించకూడదు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే పాత కాంట్రాక్టర్లను చూడాల్సి వస్తుంది. సస్పెండ్ చేయడానికి వెనకాడను. రెండు నెలల్లో యుద్ధప్రాతిపదికన గుంతలన్నీ పూడ్చాలి. లేకపోతే చర్యలు తప్పవు అని సీఎం చంద్రబాబు అధికారులను హెచ్చరించారు. గుంతలమయమైన 7087 కి.మీ.రోడ్లు పునరుద్దరించేందుకు రూ.186 కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధి నుంచి విడుదల చేయాలని ఆదేశించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఖజానాను ఖాళీచేసి వెళ్లిపోయింది. పనులు చేసేందుకు అవకాశం లేకుండా చేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోకపోవడంతో అవి అధ్వానంగా మారాయని, దీనితోడు ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో అవి మరింత దారుణంగా తయారయ్యాయన్నారు. వరదలతో దెబ్బతిన్న రోడ్లను ప్రోక్టివ్ సర్వే చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానంలో 3931 రాష్ట్ర రహదారులను అభివృద్ధి చేసేందుకు వీలుగా సాధ్యాసాధ్యాల నివేదిక సిద్ధ చేయాలని సూచించారు. ఇందుకు సంబంధ సంస్థను నియమించుకోవాలని ఆదేశించారు. రూ.350 కోట్లు విడుదల చేయాలని ఆర్థికశాఖ అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని 45 వేల కి.మీ. రహదారుల పరిస్థితి తెలుసుకునేందుకు లైడార్ సర్వే చేయాలన్నారు. గతంలో 2016లో ఈ సర్వే చేసినట్లు సీఎం వెల్లడించారు.

## ఎన్టీఆర్ జిల్లాను వరద ప్రభావిత జిల్లాగా ప్రకటించిన ప్రభుత్వం

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వాయుగుండం ప్రభావంతో కురిసిన అత్యంత భారీవర్షాలతో అతలాకుతలమైన ఎన్టీఆర్ జిల్లాను వరద ప్రభావిత జిల్లాగా ప్రభుత్వం ప్రకటించింది. చాలాచోట్ల 30 సెం.మీ.కు పైగా వర్షపాతం 48 గంటల్లో నమోదైంది. అత్యంత భారీవర్షాల కారణంగా కృష్ణా నది మున్నేరు, బుడమేరుకు పెద్దఎత్తున వరద ముంచెత్తడంతో ఎన్టీఆర్ జిల్లాలోని అధికశాతం ప్రాంతాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది. వరదల కారణంగా పలువురు మరణించారు. పశువులు చనిపోయాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి. వ్యవసాయ ,ఉద్యాన పంటలు నీటమునిగాయి. ప్రభుత్వ ప్రైవేట ఆస్తులతోపాటు పరిశ్రమకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఎన్టీఆర్ జిల్లాలో లక్షల మంది ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం పడింది అని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా శుక్రవారం ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఒడిశా టు కర్ణాటక గంజాయి రవాణా గుట్టు రట్టు

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రం నుంచి కర్ణాటకు తరలి వెళ్తున్న గంజాయి గుట్టు రట్టయింది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సీఐ ఎం.చిన్నంనాయుడు విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం చిమోగో జిల్లా మారవగత్తినకు చెందిన ఎన్.రాజేష్ గౌడ్ అదే కర్ణాటక హరేజ్ గ్రామానికి చెందిన జి.మధు అలియాస్ మనులు శనివారం స్టేషన్ రోడ్డులో ఆర్అండ్‌బి బంగ్లా వద్ద ఉండగా వీరి వద్ద నుంచి 11.07 కిలోల గంజాయిని, రెండు సెల్‌ఫోన్‌లను సీజ్ చేసినట్లు చెప్పారు. బ్లాస్టింగ్ పనులు చేస్తూ చెడు వ్యసనాలకు బానిసై సునీల్‌అనే వ్యక్తితో పరిచయమై గంజాయిని రవాణా సాగిస్తున్నాడని, తనకు పరిచయమున్న మధుతో కలిసి గంజాయిని కొనుగోలుచేసి బెంగళూరునకు తరలి వెళ్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు.



శనివారం న్యూఢిల్లీలో 4వ అఖిల భారత రాజ్‌భాషా సమ్మేళనంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్

# విచారణకు హాజరైన ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, రఘురామ్, దేవినేని అవినాష్, జోగి రమేష్‌లు

**మంగళగిరి,సెప్టెంబరు 14,ప్రభాతవార్త :** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో వైసీపీ నేతలను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు శనివారం విచారించారు.వైసీపీ ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి,తలశిల రఘురామ్,దేవినేని అవినాష్, విజయవాడ న్యాయవాది బొగ్గు గవాస్కర్‌లు మధ్యాహ్నం 3గంటల నుంచి రాత్రి 9గంటల వరకు మంగళగిరి రూరల్ పోలీస్టేషన్‌లో పోలీసులు విచారించారు.ఏఎస్పీ కొల్లి శ్రీనివాసరావు, నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ మురళీకృష్ణ,రూరల్ సిఐ శ్రీనివాసరావులు నేతలను విచారించారు. మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ సుదీర్ఘ సమయం పాటు రాత్రి 9గంటల వరకు కొనసాగింది. పోలీసుల విచారణలో 35ప్రశ్నలను అడిగి వైఎస్సార్సీ నేతల నుండి వివరాలు సేకరించారు.ఘటనలో సమయంలో మీరు వినియోగించిన సెల్‌ఫోన్స్,కాల్స్ ఎవరెవరితో మాట్లాడారు అనే అంశాలపై ప్రశ్నించారు.సీఎం చంద్రబాబు నాయుడు నివాసంపై దాడికేసులో వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ రాత్రి 8గంటలకు మంగళగిరి రూరల్ పోలీస్టేషన్‌కు విచారణ నిమిత్తం వచ్చారు.రాత్రి 9గంటలకు తిరిగి విచారణ ముగించుకొని వెళ్ళారు.

**పోలీసుల విచారణకు సహకరిస్తున్నారు : వైఎస్సార్సీ న్యాయవాది శర్మ**

సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు వైఎస్సార్సీ నేతలు పోలీసులకు పూర్తిస్థాయిలో విచారణకు సహకారం అందిస్తున్నారని వైఎస్సార్సీ న్యాయ వాది శర్మ శనివారం రాత్రి తెలిపారు.వైసీపీ నేతల విచారణ ముగింపు అనంతరం శర్మ మీడియాతో మాట్లాడారు.సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం సెల్ ఫోన్‌లు ఇవ్వలేదని,పాస్‌పోర్టులను పోలీసులకు అందజేయడం జరిగిందన్నారు. పోలీసులు ఎప్పుడు విచారణకు పిలిస్తే అప్పుడు వచ్చేందుకు వారు సిద్దంగా ఉన్నారని తెలిపారు.

**వైఎస్సార్సీ నేతలు విచారణకు సహకరించలేదు : డిఎస్పీ మురళీకృష్ణ**

టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసుతోపాటు కరకట్ట వెంబడి గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంపై దాడి కేసులో వైసీపీ నేతలను విచారించామని డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేవినేని అవినాష్,జోగి రమేష్,లేళ్ళ అప్పిరెడ్డి గవాస్కర్ తలశిల రఘురామ్ లను విచారించామని గవాస్కర్,అవినాష్,రఘురాంలు తమ పాసపోర్టులను అప్పగించారని తెలిపారు.దర్యాప్తుకు వైసీపీ నేతలు సహకరించలేదని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేదని డిఎస్పీ తెలిపారు.ఆ సమయంలో వారి ఇంటివద్ద ఉన్నామని తెలిపారని కానీ ఇంటి వద్ద లేరని పోలీసులు విచారణలో తేలిందని పేర్కొన్నారు. చాలా ప్రశ్నలకు తెలియదని సమాధానం చెప్పారనిపేర్కొన్నారు.వారిచ్చిన సమాధానాలను తిరిగి పరిశీలించి అవసరమైతే మళ్ళీ విచారణకు పిలిపిస్తామని డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.

## ప్రధాని జన్మదినంరోజున అజ్మేర్‌దర్గా భారీ అన్నదానం

**అజ్మేర్, సెప్టెంబరు 17:** భారతప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినం సందర్భంగా ప్రసిద్ధ అజ్మేర్ షరీఫ్ దర్గా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోంది. నాలుగువేల కిలోల శాకాహారాన్ని పంపిణీచేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా అన్నం, నెయ్యి, డ్రైఫ్రూట్స్ పదార్థాలను భక్తులు పేదలకు వడ్డించనున్నారు. ఆయన జన్మదినం సందర్భంగా దేశంలోని పలు ప్రార్థనా మందిరాల్లోసేవా కార్యక్రమాలునిర్వహిస్తారు. మేం నాలుగువేల కిలోల శాకాహారం సిద్ధం చేస్తున్నాం. సేవా పఖ్వాడా ప్రచంరగత ఏడాది ప్రధానిమోడీ పుట్టినరోజు సందర్భంగాప్రారంభించారు. ఇక ఈ ఆహారాన్ని బిగ్‌షాహీ దేగ్ (ఒక పెద్దపాత్ర)లో సిద్ధంచేస్తారు. ఆహార పంపిణీ కోసం దర్గా 550 ఏళ్లుగా ఈ సాంప్రదాయం కొనసాగిస్తోంది.

## తొలగింపు ప్రక్రియ

>> దానికి ఒకటి లంకెపడి ఉండటంతో బయటకు తీయడం కష్టతరంగా మారింది. శుక్రవారం సాయంత్రం బోట్లను కలిపిఉన్న చిక్కుముడిని అబ్బులు బృందం విడదీసింది. బ్యారేజీ నుంచి 200 మీటర్ల దూరం వరకు బోట్లను పొక్లెయినర్‌తో లాగేందుకు చర్యలు చేపట్టారు. బోట్లకు గొలుసులు కట్టి బ్యారేజి నుంచి లాగాలని ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## కేథార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులు క్షేమం

**విజయవాడ సెప్టెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** కేదార్‌నాథ్ యాత్రలో చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు సురక్షితంగా ఉన్నారు. వీరిలో కొంతమంది యాత్రికులు గుప్త కాశీకి చేరుకున్నారు. మరో ముగ్గురు యాత్రికులు కూడ మరి కాసేపట్లో గుప్తకాశీకి చేరుకోనున్నారు. ఆపదలో ఉన్నామని, కిందకు చేరుకోలేక పోతున్నట్లు శుక్రవారం పలువురు యాత్రికులు విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడుని సంప్రదించారు. ఈ విషయాన్ని వెంటనే మంత్రి లోకేష్,సిఎం కార్యాలయం దృష్టికి ఎంపి తీసుకెళ్లారు. ఉత్తరాఖాండ్,కేంద్ర ప్రభుత్వ అధికారులతో మంత్రి లోకేష్,సిఎం కార్యాలయ అధికారులు మాట్లాడారు. దీంతో శనివారం వారిని సురక్షిత ప్రాంతానికి చేర్చారు. యాత్రికులు ఎంపీకి,లోకేష్‌కు,సిఎం కార్యాలయానికి ధన్యవాదాలు తెలిపారు.

**పైడితల్లి అమ్మవారి జాతరకు సిఎం చంద్రబాబున ఆహ్వానించి ఎంపీ కలిశెట్టి**

విజయనగరం పైడితల్లి అమ్మవారి జాతరకు హాజరుకావాలని సిఎం చంద్రబాబును ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఢిల్లీలో కలిసి ఆహ్వానం అందచేశారు. పైడితల్లి అమ్మవారిని సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి దర్శించుకున్న రోజునే చంద్రబాబుకు బెయిలు లభించిందని పేర్కొన్నారు. విజయవాడలోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు అంకితభావంతో చేపట్టిన సేవలకు ప్రజల్లో మంచి గుర్తింపు లభించిందన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని విపత్తులను ఎలా ఎదుర్కోవాలో రుజువు చేశారని కలిశెట్టి అప్పలనాయుడు కొనియాడారు.

# తయారీ దిశగా ప్రణాళికలు!

>> వరకు లడ్డూలు రోజువారీగా భక్తులకు విక్రయాలు జరుగుతున్నాయి. మరో లక్షలడ్డూలను బయటి ప్రాంతాల్లో భక్తులకు విక్రయాలకు పంపుతున్నారు. వారాంతం, ప్రత్యేక పర్వదినాలు, సెలవురోజుల్లో లడ్డూలు మరిన్ని భక్తులకు అవసరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో త్వరలో రోజుకు 5లక్షల లడ్డూలు నాణ్యతగా తయారుచేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతుండటంతో అందుకు తగ్గట్లు అవసరమైన లడ్డూప్రసాదాల తయారు చేయాలని అధికారులు ఆలోచన. లడ్డూతయారీలో కీలకమైన బూందీ తయారుపోటులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంది. లడ్డూ ప్రసాదాల కోసం భక్తులు డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి రోజువారీగా 5లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. అయితే ఆ మేరకు ఉత్పత్తి జరగడంలేదు. తిరుమలకొండపై భక్తుల రద్దీ లక్షమందికి చేరుతోంది. సాధారణరోజుల్లో సరాసరి 80వేలమంది నుండి 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు. 85వేల వరకు ఉచిత లడ్డూప్రసాదం అందజేస్తున్నా మిగిలిన లడ్డూల్లో ఒక్కో భక్తుడు కనీసం 10లడ్డూలు అవసరమై కొనుగోలుచేసినా 3లక్షల వరకు అవసరమవుతోంది. రద్దీ మరీ విపరీతంగా పెరిగిన రోజుల్లో ఒక్కో భక్తునికి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తుంటారు. టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ప్రోటోకాల్ శాఖలు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు ఆలోచన చేస్తున్నారు. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు అమ్మకాలు జరుగుతున్నాయంటే దేవుని ప్రసాదానికి ఉన్న ప్రాధాన్యత ఏ పాటిదో అర్థమవుతుంది. ఏడాదిలో 15కోట్ల లడ్డూలు విక్రయాలు జరుగుతుండటం విశేషం. ప్రతినెలా కూడా 22లక్షలమంది వరకు భక్తులు వెంకన్ననుదర్శించుకుంటుండగా లడ్డూలఅమ్మకాలు మాత్రం కోటిపైనే ఉంటుంది.

**డిమాండ్ మేరకే 5లక్షలు లడ్డూలు !:**

తిరుమలేశుని దర్శనార్థమ్ వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు ఉత్పత్తిలో కీలకమైన బూందీ తయారీకి అధునాతన యంత్రపరికరాలు అవసరమని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తోబాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 3వేల వరకు ,వడలు 2వేలవరకు తయారుచేస్తున్నారు. ఈ ప్రసాదాల తయారీలో బూందీపోటులో సామర్థ్యం పెంచాలనే దిశగా ఆలోచన చేస్తున్నారు.

తిరుమలేశుని లడ్డూప్రసాదానికి ఉన్న ప్రత్యేకత, పవిత్రతతో 2014లో పేటెంట్ హక్కులు కూడా టిటిడి పొందింది. దీంతో శ్రీవారి లడ్డూలను ఇంకెక్కడా బయట తయారు చేయడానికి వీల్లేదు. లడ్డూప్రసాదం తయారీలో నాణ్యత ఉన్న ఆవునెయ్యి, మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు. దానికంటే ముందే ఆలయానికి సమీపంలో ఉన్న బూందీపోటులో కిలోల కొద్దీ బూందీ తయారీకి పోటు కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి సా.6.12
శ్రవణం సా.6.48
వర్జ్యం : రా.10.26-11.53
దు.సా.4.37-5.26
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆస్తి వివాదాలు ఎదురై చికాకులుపెడతాయి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు అనుకూలం.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మిథునం:** పూర్వపు మిత్రుల నుండి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకొంటారు. వస్తుసేకరణ.

**కర్కాటకం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుని ఎంతటిపనినైనా సాధిస్తారు.

**సింహం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సాంకేతిక విద్యలపట్ల ఆసక్తిచూపుతారు.

**కన్య :** జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వాహనసౌఖ్యం.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృశ్చికం:** కళాకారులకు, సాంకేతిక నిపుణులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. ప్రయాణాలు.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుండును. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:**సంఘంలో కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులు పదోన్నతి అవకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## జగన్ ఐదేళ్ల పాలనే రాష్టానికి అతి పెద్ద విపత్తు : నాదెండ్ల మనోహర్

**విజయవాడ,సెప్టెంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ఐదేళ్ళ పాలనే ఏపీకి అతి పెద్ద విపత్తు అని మంత్రి నాదెండ్ల మనోహర్ విమరి ్శంచారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా క్రింద గత ప్రభుత్వం రూపాయి కూడ చెల్లించలేదన్నారు. 2020 ఖరీఫ్‌నుండి రైతులకు పంట భీమా కూడ ఇవ్వలేదని చెప్పారు. వరద భాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని తెలిపారు. అర్థం లేని విమర్శలతో వైకాపా కాలక్షేపం చేస్తోందని మండిపడ్డారు. కష్టాల్లో ఉన్న వరద భాధితులను ఆదుకోవాలన్న ఆలోచనే జగన్‌కు లేదన్నారు. ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించిన దాఖలాలు లేవని చెప్పారు. ఎక్కడ కష్టమొచ్చినా జనసేన సైనికులు ముందుంటున్నారని ఆయనతెలిపారు. సహాయ కార్యక్రమాల్లో మీరూ భాగస్వాములు కావచ్చు.నాయకుడు ఎలా ఉండాలో పవన్‌ను చూసి నేర్చుకోండి. ప్రతి పంచాయితీకి రూ.లక్ష చొప్పున విరాళమిచ్చార. తెలుగు రాష్ట్రాలకు రూ.కోటి చొప్పున సాయం చేశారు. ఈ వయసులో సిఎం చంద్రబాబు రాత్రింబడళ్ళు కష్టపడుతున్నారు. బుడమేరు గండ్లు పూడ్చి వాటర్ సీపేజ్ లేకుండా పనులు జరుగుతున్నాయి. అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారిపై చ్యలు తీసుకున్నాం అని నాదెండ్ల మనోహర్ చెప్పారు.ఈ సమావేశంలో శాసనమండలి సభ్యుడు పిడుగు హరిప్రసాద్, జనసేన పార్టీ నిర్వహణ కమిటీ కన్వీనరు కల్యాణం శివ శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం కారణంగానే ఆరోగ్యశ్రీకి రూ.2500 కోట్ల బకాయిలు!

### మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై వైఎస్ జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆరోపించారు.ఐదేళ్లు జగన్ అధికారంలో ఉన్నారు. 8840 కోట్లు వైద్య కళాశాల నిర్మాణానికి ఖర్చు చేయాల్సి ఉండగా 2120 కోట్లు మాత్రమే ఖర్చు చేసారని ఆరోపించారు. దాంట్లో కూడా 700 కోట్లు బకాయిలు పడ్డారని అన్నారు. మేం అధికారంలోకి వచ్చి మూడు నెలలు మాత్రమే మీరు ఐదేళ్ల పులివెందులలో ఆసుపత్రి కట్టారు, కళాశాలలు కట్టలేదని విమర్శించారు. పులివెందులలో సీట్లు అడ్డుకున్నారని ఆరోపణలు చేస్తున్నారని కళాశాల నిర్మాణం కాకుండా, వసతులు లేకుండా విద్యా ప్రమాణాలను ఎలా ప్రారంభించాలని ప్రశ్నించారు. రాజమంత్రిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి కందులు దుర్గేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి వైద్య కళాశాల నిర్మాణంలో ఉందని, ఎన్ఎంసీకి నివేదికలు ఇచ్చారని తెలిపారు. వైద్య విద్య అందించాలంటే ప్రమాణాలుంటాయిని, వాటిని పాటించకుండా చేస్తే ప్రజల ప్రాణాలతో ఆడుకున్నట్టేనని వ్యాఖ్యానించారు సత్యకుమార్ యాదవ్ వైద్య విద్యకోసం ఎదురు చూస్తున్న విద్యార్తులు దీనిపై అవగాహన చేసుకోండని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 12 కళాశాలలో రాబోయే ఏడాదికి విద్యా సంవత్సరం ప్రారంభిస్తామని వెల్లడించారు. ఇక మద్యంపై 10 లక్షల కోట్లు గత ప్రభుత్వం అప్పుపెట్టివెళ్లిందని గుర్తు చేశారు. ఏపీ బేవరేజ్ కార్పొరేషన్ మీద ముందుగానే అప్పు చేసిన ఘనత జగన్ దేనని ఆరోపించారు. 13 సార్లు గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ మీద ముందుగానే అప్పు చేసిన ఘనత జగన్ దేనని యాజమాన్యాలు చెప్పినట్లు తెలిపారు. గత ప్రభుత్వం 2500 కోట్లు బకాయిలు పెట్టింది వెళ్లిందని 652 కోట్లు మేం బకాయిలు చెల్లించామని వివరించారు. అధికారంలోకి వచ్చిన 3 నెలలోనే వేలాది కోట్లుబకాయిలు చెల్లించడం భారమే, కానీ, గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తామని అన్నారు. సదరన్ సర్టిఫికేట్ల అంశంలో సర్వే జరుగుతుందని తప్పుడు సర్టిఫికేట్లు పెట్టినవారి పెన్షన్లు తొలగిస్తామని ఎవరైన ఫేక్ సర్టిఫికెట్స్ ఇచ్చారని తేలితే వైద్యులపైన చర్యలు తప్పవని మంత్రి సత్యకుమార్.హెచ్చరించారు.

## సిఎం సొంత జిల్లాలో సమర్ధనాయకత్వం కరవు!

### - పార్టీ ప్రక్షాళన చేస్తే తప్ప బలోపేతం కాదంటున్న తెలుగుతమ్ముళ్లు

**తిరుపతి,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘ రాజకీయ అనుభవం, పరిపాలన దక్షత ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత జిల్లాలో పార్టీ పరిస్థితి పట్టించుకోవాలని తెలుగుతమ్ముళ్ళు కోరుతున్నారు. తిరుపతి జిల్లాతో బాటు సిఎం ప్రాతినిథ్యం వహిస్తున్న చిత్తూరుజిల్లాలో పార్టీకి సమర్ధనాయకత్వం అవసరమని చెబుతున్నారు. గత ఐదేళ్ళలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి అధికార వైసిపిని ఎదుర్కోలేక కొందరు తెలుగుతమ్ముళ్ళు, నేతలు కోవర్టులుగా మారారని ఏకంగా కార్యకర్తలు చంద్రబాబు, యువనేత లోకేశ్‌కు మొరపెట్టుకున్న విషయంవిదితమే. అలాంటి నేతల పేర్లను స్వయంగా బయటపెట్టి అధినేతలకు వివరించారు. అయినా అప్పటి పరిస్థితుల్లో రెండు జిల్లాల్లోని పార్టీలో కోవర్టులుగా మారిన, పనితీరు మారని నేతలపై అధిష్టానం వేటు వేయలేకపోయారనేది ఇప్పుడు కొందరు టిడిపి నేతలు, కార్యకర్తల్లో అసహనం,అగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పుడు అందరి సహకారంతో....కార్యకర్తల ధైర్యంతో ఈ ఏడాది మేలో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో 14 అసెంబ్లీస్థానాలకు గాను తిరుపతిలో జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మినహాయించి 13 మంది ఎమ్మెల్యేలు టిడిపి వారే. ఇప్పుడు పార్టీ కేడర్‌ను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని కార్యకర్తలు బహిరంగంగానే వినిపిస్తున్న వ్యాఖ్యలు. తిరుపతిలో పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, అసెంబ్లీ ఇన్‌ఛార్జి సుగుణమ్మ తమ వర్గాన్ని తప్ప పార్టీని ,కార్యకర్తలను పట్టించుకోవడంలో విఫలం చెందారని పార్టీ అధిష్టానంకు ఫిర్యాదులు అందాయి. అంతేగాక తిరుపతి ఎమ్మెల్యే జనసేన పార్టీ ఆరణి శ్రీనివాసులు టిడిపి నేతలను, కేడర్‌ను పక్కన పెట్టి, తన వారిని అందలం ఎక్కిస్తున్నారనే విధంగా వ్యవహరిస్తున్నారనేది కార్యకర్తల వాదన. చంద్రబాబునాయుడు శరిష్మాతో పూర్తిగా అధికారంలోకి వచ్చిన టిడిపి ఇప్పుడు చిత్తూరు జిల్లాలో పార్టీని ప్రక్షాళన చేస్తే తప్ప పనిచేయని వారిని, కోవర్టులను పక్కన పెట్టలేరని కార్యకర్తలు బహిరంగంగా చెబుతున్నారు. దీనిపర్యవసానమే చిత్తూరు ఎంపిగా టిడిపి దగ్గుమళ్ళ ప్రసాదరావు గెలవగా, తిరుపతి రాజంపేట పార్లమెంట్ స్థానాల్లో వైసిపి ఎంపిలు గెలిచారనేది ఇందుకు నిదర్శనమంటున్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచినా ఎంపి అభ్యర్థిని కోల్పోవాల్సి వచ్చిందని తెలుగుతమ్ముళ్ళ వ్యాఖ్యలు. ఇక రాజంపేట ఎంపి అభ్యర్థిని పార్టీలో నేతలు సమన్వయంతో లేకపోవడంతోనే ఓడిపోయారనేది అంచనా. జడ్పీ ఛైర్మన్, ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు అన్నీ వైసిపి చేతిలో ఉన్నాయి. పైగా పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డిలను ఎదుర్కోవడానికి ఇప్పుడున్న పార్లమంట్ అధ్యక్షులు, ఇన్‌ఛార్జిలు వైసిపినేతలను ఎదుర్కోవడం కష్టమని ప్రజలు ,టిడిపి కార్యకర్తలు ఘంటాపథంగా చెబుతున్నారు. పెద్దిరెడ్డి ప్రభావంతోనే తిరుపతి ,రాజంపేట ఎంపిలు గెలిచారనేది ఎన్‌డిఎ కూటమికి తెలిసిన విషయం. ఆయన వ్యవహారంపై రెండు జిల్లాల్లో టిడిపి నేతలు ఎవరూ కూడా విమర్శించే స్థాయిలో లేరనేది కార్యకర్తల్లో ఆవేదన. చిత్తూరు పార్లమెంట్ ఇన్‌ఛార్జి సిఆర్ రాజన్ వైసిపిని ఎదుర్కోనే స్థితిలో లేరంటున్నారు. తిరుపతి పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్ పై పలు ఆరోపణలు అదిష్టానం వద్దకెళ్ళాయి. పార్టీ నాయకత్వంలో లోపం కొట్టొచ్చినట్లు కనిపించినా జగన్‌పై వ్యతిరేకత మెజార్టీతో టిడిపి గెలిచిందని జనం విశ్వాసం. ఇప్పుడు బాబు సొంత జిల్లాల్లో పార్టీని బలోపేతం చేయాలంటే కొత్త నాయకత్వం అవసరమని తమ్ముళ్ల అభిప్రాయం.



రైల్వే విద్యుత్ ట్రాక్షన్ శిక్షణ కేంద్రం ఇమేజ్

## రైల్వే ఇటిటిసి సీనియర్.. ఇన్‌స్ట్రక్టర్ల పరీక్ష ఫలితాలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే విద్యుత్ ట్రాక్షన్ శిక్షణ కేంద్రం (ఇటిటిసి)లో ఖాళీగా ఉన్న స ఈనియర్ ఇన్స్‌ట్రక్టర్ల పోస్టులు భర్తీకి నిర్వహించిన పరీక్ష ఫలితాలకు సంబంధిత ఉన్నతాధికారులు విడుదల చేశారు. విజయవాడ నగరంలోని జోనల్ రైల్వే విద్యుత్ విభాగానికి చెందిన రైల్వే ఇటిటిసి కేంద్రంలో ఖాళీగా ఉన్న సీనియర్ ఇన్స్‌ట్రక్టర్ల పోస్టులను భర్తీ చేసేందుకు జులై 02న రాత పరీక్షను నిర్వహించి, రాత పరీక్షలో 60 శాతం పై చిలుకు మార్కులు సాధించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిని ఉత్తీర్ణులు పరిగణలోకి తీసుకొని ఫలితాలను విడుదల చేశారు. విజయవాడ డివిజన్‌కు చెందిన వారు ఏడుగురు,సికింద్రాబాద్ డివిజన్‌కు చెందిన వారు ఐదుగురు, గుంతకల్లు డివిజన్ నుంచి మరో ముగ్గురు అభ్యర్థులు క లిపి మొత్తం 15 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు : తోకల దుర్గారావు, కె.రాంబాబు, ఎ.ప్రభోద్‌కుమార్, కె.శ్రీనివాస్, వై.శంకర్‌రావు, జి.శ్రీనివాసరావు, జి.నాగరమేష్, ఎం.శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసులు, జి.ఆనందు, సిహెచ్.శ్రీనివాసరావు, పి.ఆనందరావు, ఎజి.శ్రీపతి, టిఎస్ఎస్‌వి.జుపసాద్‌రావు, దాసం సతీష్‌లు ఉత్తీర్ణులు అయ్యారు. వీరికి సంబంధించిన మూడేళ్ల వార్షిక పనితీరు అంచనా నివేదిక (అపార్స్) వివరాలను ఆయా డివిజన్‌ల సంబంధిత ఉన్నతాధికారులు నిర్ణీత కాల వ్యవధిలోగా జోనల్ ప్రధాన కేంద్రానికి పంపాలని, ఉత్తీర్ణత సాధించిన వారికి త్వరలో తరగతి గదుల బోధనా విధానాన్ని పరీక్షించేందుకు డెమో పరీక్షను నిర్వహించి ఉత్తమ ప్రతిభ సామర్థ్యాలు కనబరిచిన అభ్యర్థులను సీనియర్ ఇన్స్‌ట్రక్టర్లుగా ఎంపిక చేస్తామన్నారు.

## తెలుగు సాహిత్య పరిమళం కవయిత్రి మొల్ల సాహిత్యం : మంత్రి కొల్లు రవీంద్ర

### తొలి తెలుగు కవయిత్రి మొల్ల విగ్రహం విజయవాడలో ఆవిష్కరణ



కవయిత్రి మొల్ల విగ్రహ ఆవిష్కరణ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర ఇన్‌సెట్ మొల్ల విగ్రహావిష్కరణ

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** తొలి తెలుగు కవయిత్రి మొల్ల. తెలుగుజాతి గర్వించే కవ యిత్రి అని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ శాస్త్ర శాఖామాత్యులు కొల్లు రవీంద్రఅన్నారు.ఆమెను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులు చదవాలి. నన్నయ్య ఆది కవి అయితే మొల్ల ఆది కవయిత్రి. తెలుగు సాహిత్య చరిత్రలో మొల్లకు ప్రత్యేక స్థానం . అచ్చ తెలుగు పదాలతో రామాయణం రచించిన మొదటి కవియిత్రి మొల్ల,. ప్రతి ఒక్కరూ మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. చేతివృత్తులు, కులవృత్తులను కాపాడుకోవాలి. కొల్లు రవీంద్ర రాష్ట్ర ఎక్సైజ్ గనులు, భూగర్భశాస్త్ర శాఖామాత్యేలు మహా కవయిత్రి ఆతుకూరి మొల్ల మాండలికంలో రచనలు చేసిన తొలి తెలుగు కవయిత్రి ‘అన్నారు. అంతటి కవయిత్రి కాంస్య విగ్రహాన్ని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేయడం అభినందనమయమని కొనియాడారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మొల్ల కాంస్య విగ్రహాన్ని మైసూర్ మహారాజా ఎంపీ, యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్‌కు కుమ్మరిశాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగు జాతికి విలువైన రత్నం మొల్ల అని కొనియాడారు. నన్నయ్యఆదికవి అయితే ఆదికవయిత్రి మొల్ల అని కీర్తించారు. తెలుగు సాహిత్య చరిత్రలో రచయిత్రి మొల్లకు ప్రేత్యక స్థానం ఉందన్నారు. రామాయణాన్ని అచ్చ తెలుగులో సామాన్యులకు సైతం అర్ధమయ్యే రీతిలో అనువదించిన మహా కవియిత్రి మొల్ల అని అన్నారు. మొల్లను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులుచదవాలని ఆకాంక్షించారు. బాలికల చదువు దేశానికే వెలుగని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తెలుగు భాష గొప్పదని అటువంటి తెలుగును భావితరాలకు అందించాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేసుకోవాలనేఇ మంత్రో కొల్లు రవీంద్ర కోరారు. మాతృభాషకు మొదటి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు ప్రపంచదేశాల్లో ఇప్పటికి మన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను నిలబడ్డాయంటే దానికి కారణం రామాయణ ఒక్కటే అని అన్నారు. మహా కవియిత్రి మొల్ల అని తెలుగు రచయిత కావడంమన అదృష్టమన్నారు.ఎంఎల్సీలు దువ్వారపు రామారువు కె.ఎస్.లక్ష్మణరావు ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్ గద్దే రామ్మోహన్ యార్లగడ్డ వెంకట్రావ్ కమ్మరి శాలివాహన సంఘ ప్రముఖులు ప్రసంగించారు. మంత్రి అతిధులను ఘనంగా సత్కరించారు.

## మాజీ సిఎం జగన్ విదేశ పర్యటనపై అస్పష్టత

**విజయవాడ,సెప్టెంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ జగన్ విదేశీ పర్యటనపై అస్పష్టత నెలకుంది.ఆయన విదేశాలకు వెళ్ళేందు సీబీఐ కోర్టు అనుమతిని పొందారు.ఈ క్రమంలో ఆయన పాస్‌పోర్టు సమస్య పరిష్కారం అయింది.అయితే ఆయన విదేశీ పర్యటనపై ఎటువంటి ప్రకటన వెలువడలేదుఈ నేపథ్యం జగన్ మరోసారి బెంగుళూరు వెళ్ళారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన బెంగుళూరుకు వెళ్ళడం జగన్‌కు ఇది తొమ్మిదోసారి కావడం గమనార్హం.జగన్ లండన్ పర్యటపపై ఇంకా క్లారిటీ రాలేదు.నిజానికి జగన్ 3 నుండి 25 మధ్య లండన్ వెళ్లానంటూ అభ్యర్ధనకు హైదరాబాద్ సిబిఐ కోర్టు ఆనుమతి తెలిపింది.

## తిరుపతిలోని సినిమాథియేటర్‌లో ప్రియురాలు కోసం ఇద్దరు విద్యార్థులు ఘర్షణ

### -ఎంబియూ విద్యార్థులుగా గుర్తించిన పోలీసులు

**తిరుపతి,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతికి సమీపంలోని ఎంబియులో వైద్యకోర్సును అభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులు ప్రియురాలైన తోటి విద్యార్థిని కోసం ఘర్షణ పడ్డారు. తిరుపతినగరంలోని ఓ సినిమాథియేటర్‌లో శనివారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. థియేటర్‌లోనే యువతి సమక్షంలో మరో స్నేహితుడిపై కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరచడంతో సంచలనంగా మారింది. తిరుపతి ఈస్టు పోలీసుల వివరాల మేరకు.....ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన లోకేశ్ (18)చంద్రగిరి సమీపంలోని ఎంబియూలో పారామెడికల్ కోర్సు చదువుతున్నాడు. అదే తరగతిలో చదువుకుంటున్న తిరుపతిజిల్లా సూళ్ళూరుపేటకు చెందిన (18)యువతి, కార్తీక్(18)ఇద్దరూ కూడా అదే యూనివర్సిటీలో పారిమెడికల్ కోర్సు చదువుతున్నారు. కార్తీక్,యువతి కలసి శనివారం మధ్యాహ్నం తిరుపతిలోని సినిమాథియేటర్‌కు వచ్చారు. అదే థియేటర్‌కు లోకేష్ కూడా రావడంతో వారిద్దరూ వెనుక సీట్లో కూర్చున్నారు. సినిమా చూస్తుండగానే కార్తీక్ పథకం ప్రకారం తెచ్చుకున్న కత్తితో లోకేశ్‌పై దాడిచేసి పొట్టభాగంలో పొడిచాడు. దీంతో అక్కడ కొంత ఘర్షణ జరిగింది. కత్తితో పొడిచిన వెంటనే కార్తీక్, యువతి పరార య్యారు. రక్తంతో ఉన్న విద్యార్థిని థియేటర్ సిబ్బంది వెంటనే రుయా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తిరుపతి ఈస్టు పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని తీవ్రంగా గాయపడిన లోకేశ్‌ను తరలించారు.

## 16న గుజరాత్ పర్యటనకు సిఎం చంద్రబాబు

**విజయవాడ.సెప్టెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు ఈ నెల 16నగుజరాత్ పర్యటనకు వెళ్ళనున్నారు.కేంద్ర నూతన,పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో గాంధీనగర్‌లో జరిగే 4వ గ్లోబల్ రెన్యువల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్,ఎక్స్‌పో (ఆర్‌ఈ-ఇన్వెస్ట్ 2024)లో ఆయన పాల్గొంటారు. మూడు రోజుల పాటు జరిగే సదస్సుకు 16న ప్రధాన మోడీ ప్రారంభించనున్నారు. ఉపరాష్ట్రపతి జగన్‌దీప్ ధన్‌ఖడ్ ప్రారంభోన్యాసం చేయనున్నారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్,గుజరాత్,మధ్యప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, కర్నాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు భాగస్వాములుగా ఉన్నాయి.

# తిరుమల సమాచారం

## శుభలేఖ పంపితే శ్రీవారి ఆశీర్వచనం కానుక అందుకోవచ్చు

### - నెలరోజుల ముందే టిటిడికి పంపాలి



**తిరుమల,సెప్టెంబర్14 ప్రభాత వార్తప్రతినిధి:** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతూ ప్రతిరోజూ కల్యాణోత్సవం జరిపించుకుంటున్న తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీర్వచనం కోసం భక్తులు ఉవ్విళ్ళూరుతుంటారు. మరీ ముఖ్యంగా యువతీ యువకులు కాబోయే నూతన దంపతులు తమ పెళ్ళిరోజుకు నెలరోజుల ముందు శుభలేఖతో కూడిన చిరునామాను టిటిడికి పంపితే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీర్వదించిన వివాహకానుకను పూర్తి ఉచితంగా చేరవేస్తారు. ఇందుకోసం వివాహంనిశ్చయమైన నెలరోజులు ముందు మొదటి శుభలేఖను స్వామివారికి పోస్టులో పంపాల్సి ఉంటుంది. టిటిడికి అందిన వెంటనే ఆ చిరునామాకు వధూవరులు చేతికి కట్టడానికి కంకణాలు, అక్షతలు,వివాహ విశిష్టత తెలిపే పుస్తకం, కుంకుమప్రసాదం, పద్మావతిశ్రీనివాసుల ఆశీర్వచనం బహుమతి పంపుతారు. శుభలేఖలను భక్తులు ఇఒ, టిటిడి పరిపాలన భవనం, కెటిరోడ్డు, తిరుపతి -517501 చిరునామాకు పంపాల్సి ఉంటుంది.

## 17న అనంతపద్మనాభవ్రతం - శాస్త్రోక్తంగా చక్రస్నానం



**తిరుమల,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఈనెల 17వతేదీ మంగళవారం ఉదయం అనంత పద్మనాభవ్రతం వైభవంగా జరగనుంది. ఇందులో భాగంగా ఆరోజు ఉదయం 6గంటలకు శ్రీవారి సుదర్శనచక్రత్తాళ్వార్‌ను ఆలయం నుండి ఊరేగింపుగా స్వామివారి పుష్కరిణి వద్దకు తీసుకొస్తారు. అక్కడ అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో స్నపనతిరుమంజనం అభిషేకం నిర్వహిస్తారు. ఈ వ్రతంలో భూభారాన్ని మోస్తున్న అనంతుడిని, ఆదిశేషుడిని శయ్యగా చేసుకుని పవళించి వున్న శ్రీమహావిష్ణువును పూజించడం ప్రత్యేకత.

## 18న తిరుమలలో గరుడసేవ



**తిరుమల,సెప్టెంబర్14 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలో శ్రీనివాసుడికి అత్యంత కమనీయమైన,ప్రాధాన్యతవున్న గరుడవాహనసేవ 18వతేదీ బుధవారం జరగనుంది. పౌర్ణమి సందర్భంగా ఆరోజు రాత్రి 7గంటలకు ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవ నిర్వహించడం పరిపాటి. అయితే ప్రతినెలా పౌర్ణమికి గరుడసేవ జరుగుతుంది. ఈనెల 18వతేదీ పౌర్ణమిన గరుడసేవ నిర్వహిస్తున్నారు.

## భక్తులతో తిరుమల కిటకిట - వెంకన్న సర్వదర్శనానికి 16గంటలు



**తిరుమల,సెప్టెంబర్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు....వారాంతం కావడంతో గోవిందుని దర్శనం కోసం తిరుమలకు భక్తులు పోటెత్తారు. రెండవశనివారం, ఆదివారం, సోమవారం మిలాద్ ఉన్ నబీ కారణంగా సెలవు రావడంతో ఇష్టదైవం దర్శనం చేసుకోవడానికి లక్షమందికిపైగా భక్తులు దేశం నలుమూలల నుండి తిరుమలకు వచ్చారు. శనివారం ఉదయానికి తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు కంపార్టుమెంట్లు భక్తులతో నిండాయి. సర్వదర్శనం కోసం 16గంటలు సమయం పడుతోంది. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్దంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 47వేలమంది భక్తులు మహాలఘు దర్శనం చేసుకున్నారు. ఈ రద్దీ మూడురోజులు కొనసాగుతుందని భావిస్తున్నారు.

## శ్రీకాళహస్తి యాగశాలలో ‘పవిత్రోత్సవాల’ పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా శనివారం యాగశాలను ఏర్పాటు చేసారు. ఆలయ ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ సారధ్యంలో యాగ ‘శాలను ఏర్పాటు చేసారు. ఆలయంలో నిర్వహిస్తున్న సేవలు,అభిషేకాల్లో తెలిసి తెలియక జరిగే అపచారాల నివృత్తికి ప్రయాశ్చిత్తంగా పవిత్రోత్సవాలను నిర్వ హించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో యాగశాల ఏర్పాటు చేసారు. ఇక్కడ పూజలకు ఆలయంలోని ఈశాన్య మూల ఏర్పాటు చేయబడిన యాగశాలలో హోమాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఇక్కడ హోమాలతోపాటు కలశస్థాపన జరిపారు. ప్రతి రోజూ ఇక్కడ హోమాలు నిర్వహిస్తారు.చివరి రోజు ఇక్కడ పూర్ణాహుతి జరిపి ఆలయాధికారులు,ధర్మకర్తల మండలి సిబ్బందికి పవిత్రాలు అందిస్తారు. పూజా కార్యక్రమాల్ని ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ సూచనలతో పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షించారు. ఆలయ ఇఒ ఎన్‌వి యస్ఎన్ మూర్తి, ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్, ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎసి మల్లికార్జున్ ప్రసాద్,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు ఉన్నారు.అలంకార మండపం నుంచి పవిత్రాలను యాగశాల వద్దకు చేర్చారు.అక్కడ ప్రత్యేకంగా కలశాలను ఏర్పాటు చేసారు. పూజలు, హోమాలు నిర్వహించారు.



యాగశాలకు పట్టు వస్త్రాలను తీసుకెళుతున్న డిప్యూటీ ఇఒ కృష్ణారెడ్డి,డాక్టర్ స్వామినాధన్, సురేష్ గురుకుల్

**పవిత్రాల ఊరేగింపు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల సందర్భంగా శనివారం ఆలయంలోని నాలుగు ప్రకారాల్లో పవిత్రాలను ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి సారధ్యంలో ఊరేగింపు జరిపారు.ఆలయంలో సంప్రదాయ సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో యాగశాల వద్ద శనివారం ఉదయం అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ పూజలు నిర్వహించగా సుగంధ ద్రవ్యాలను తట్టల్లో నాలుగు ప్రకారాల్లో ఊరేగింపు జరిపారు. ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్, ఎస్ఎంకె పరశురాం గురుకుల్(అచ్చితా గురుకుల్) ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు సుదర్శనం నాయుడు, హరియాదవ్, నాగభూషణం యాదవ్ వెంటరాగా ఊరేగింపు జరిపి యాగశాలలో శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు.

## భవిష్యత్తులో వరద ప్రవాహానికి అడ్డులేకుండా కల్వర్టులు నిర్మిస్తాం :మంత్రి నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో వరద నీరు దాదాపు తగ్గిపోయిందని ఏపి పూరపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. రేపటికల్లా మొత్తం 32 వార్డులు సాధారణ స్థితికి వస్తాయని తెలిపారు. వరద నీటితో ఇళ్ళల్లో చాలా బురద పేరుకుపోయిందని, అన్ని వీధుల్లో ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేసి క్లీనింగ్ చేయిస్తున్నామన్నారు.విజయవాడ నగరం లోని కండ్రిక,బోస్‌నగర్,జరనలిస్టు కాలనీల్లో నారాయణ పర్యటించారు. వరద నీరు ఉన్న ప్రాంతాలతో పాటు శానిటేషన్ జరుగుతున్న చిన్న చిన్న రోడ్లపై ఆయనే స్వయంగా బైక్ నడుపుకుంటూ వెళ్ళారు. వరద నీరు ఉన్నప్రాంతాల్లో వందలాది మంది పారిశుధ్య కార్మికులతో క్లీనింగ్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. జర్నలిస్టు కాలనీలో వరద నీటిని భారీ మోటార్లతో యబటికి పంపింగ్ చేస్తున్న పనులను పరిశీలించారు. వరద నీరు ఉన్న ప్రాంతాల్ల ఎన్యుమరేషన్ కొన్ని చోట్ల జరగలేదని భాధితులు చెబుతున్నారన్న మంత్రి అలాంటి చోట్ల మరోసారి చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఇంజనీరింగ్‌తోపాటు, ఇతర ప్రొఫెషనల్ విద్యార్థులకు ఇవ్వాల్సిన రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేదు. దీంతో డిగ్రీనుంచి ఆపై స్థాయివరకు ఉన్న విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌ను చెల్లించలేదు. గత ఏడాదిలో ఇంజనీరింగ్ ఫీజులను పెంచుతూ తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) నిర్ణయం తీసుకుంది. దీంతో గత ఏడాదితోపాటు ఈ ఏడాది. వచ్చే ఏడాది కూడా గత ఏడాదిలో పెంచిన ఫీజులను వసూలు చేస్తారు. ఇక ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో మెడికల్ కాలేజీలకు సంబంధించిన ఫీజులను గత ఏడాది నిర్ణయించింది. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ రూ.3650కోట్లు ఉంటుందని ప్రైవేటు



కాలేజీల యాజమాన్యాలు చెబుతున్నాయి. వాటిలో రూ. 600 నుంచి రూ.650 కోట్ల వరకు కేవలం డిగ్రీ, పీజీ విద్యార్థులకు సంబంధించినవి ఉన్నాయి. ప్రస్తుతం డిగ్రీ పూర్తయిన వారు అటు పీజీలోకి అలాగే ఇతర ఉన్నత విద్యలోకి వెళ్లాలంటేవారికి సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి. ఈ నేపథ్యంలో తమకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అయినా చెల్లించండి లేదంటే విద్యార్థుల నుంచి ఫీజులను అయినా వసూలు చేసుకోనివ్వండని యాజమాన్యాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. రీయింబర్స్‌మెంట్ బకాయిలతో గత మూడేళ్ల నుంచి ఉన్నందున తాము విద్యార్థులు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్‌ను ఇస్తామని కాలేజీల యాజమాన్యాలు స్పష్టం చేశాయి.

# ఫీజుల భారం ఎప్పటికి తీరేను?

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. పాఠశాలల నుంచి జూనియర్, డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు కూడా విద్యాసంవత్సరాన్ని ప్రారంభించాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే విద్యా సంస్థల యాజమాన్యాలు మొదట అడిగేది ఫీజులు. ఫీజులు చెల్లిస్తేనే కాలేజీలు, స్కూల్స్‌కి రావాలంటున్నారు. కొన్ని ప్రైవేటు స్కూల్స్‌అయితే ఈ ఏడాది ఫీజు చెల్లించకపోతే విద్యార్థులు బుక్స్, నోట్‌బుక్స్ కూడా ఇవ్వకుండా ఆపిన సందర్భాలను కూడా ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు అయితే ఫీజు చెల్లించకపోతే కాలేజీకి రావద్దని ఖరాఖండిగా చెప్పేస్తున్నాయి. ఇంజనీరింగ్ కాలేజీలు, పీజీ కాలేజీల్లో ఫీజురీయింబర్స్ ప్రభుత్వం నుంచి చెల్లించకపోవడంతో విద్యార్థులనే చెల్లించాలని లేకపోతే ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వబోమని స్పష్టం చేస్తున్నాయి. అయితే విద్యార్థులు అయినా ఫీజులు చెల్లించాలని లేకపోతే ప్రభుత్వం నుంచి రావల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల అయినా చేయాలని స్పష్టం చేస్తున్నాయి. తమకు ఫీజులు ఏదో రూపంలో వస్తేనే విద్యార్థులకు వారి సర్టిఫికెట్స్‌ను జారీ చేస్తామని చెబుతున్నాయి. తమకు ఫీజుల రూపంలో డబ్బులు రాకపోతే వారికి ఇవ్వాల్సిన ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను ఇవ్వబోమని యాజమాన్యాలు స్పష్టం చేశాయి. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజులు భరించలేనంతగా ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న 11వేల ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో 40వేల ప్రభుత్వ స్కూల్స్‌లోని విద్యార్థుల కంటే ఎక్కువ మంది చేరుతున్నారు. ప్రభుత్వ స్కూల్స్‌లో 28 లక్షల మంది చేరితే ప్రైవేటు స్కూల్స్‌లో 32 లక్షల మంది చేరుతున్నారు. దీంతో ప్రైవేటు స్కూల్స్ ఫీజులను తమకు ఇష్టానుసారంగా పెంచేస్తున్నాయి. ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల వసూలుకి సంబంధించి ఇప్పటి వరకు ఎటువంటి ఉత్తర్వులు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహారిస్తున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు బాగా ఇబ్బందిపడేది పాఠశాల స్థాయిలోనే. పాఠశాల స్థాయిలో విద్యార్థి 10 సంవత్సరాలపాటు ఉంటాడు. కాబట్టి స్కూల్ ఫీజులపై బాగా ఇబ్బందులు పడుతారు. ఒకరికి ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలుంటే వారి సంపాదనలో 90శాతం పిల్లల చదువులకు అయ్యే ఫీజుకే చెల్లించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు దేశంలో ఢిల్లీలోని ప్రైవేటు స్కూల్స్ తరువాత హైదరాబాద్‌లోని స్కూల్స్‌లోనే ఫీజులు ఎక్కువగా ఉన్నాయని ఒక నివేదికలో బహిర్గతమైంది. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర



ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే 2019లో తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితేకమిటీ ప్రతిపాదనలు ప్రైవేటుస్కూల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్ పేరెంట్స్ ఆరోపించారు. స్కూల్ యాజమాన్యాలు 15శాతం కంటే ఎక్కువగా ఫీజును పెంచాలనుకుంటే ప్రభుత్వం నియమించిన జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ అనుమతులు తీసుకోవాలని సూచించింది. అంటే 15 శాతం కంటే తక్కువగా అయితే యాజమాన్యాలు తమ ఇష్టంప్రకారం పెంచుకోవచ్చనేది ప్రతిపాదనగా ఉంది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాల పరిమితిని ప్రభుత్వం రెండు, మూడుసార్లు పొడిగిస్తూ వచ్చింది. రెండు మూడు సార్లు కాలపరిమితి పెంచిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపాదనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో తిరుపతి రావు కమిటీ ఏర్పాటు అయిన దగ్గర నుంచి కూడా ప్రైవేటు స్కూల్స్ ప్రతి ఏడాది కనీసం 10 శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూనే ఉన్నారు. ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూ స్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. ఫీజులను ప్రైవేటు స్కూల్స్ తమఇష్టానుసారం వసూలు చేస్తున్నప్పటికీ వాటిలో కల్పిస్తున్న సౌకర్యాలు మాత్రం అరకొరగానే ఉంటున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను ప్రైవేటు స్కూల్స్‌లో వేయకతప్పడం లేదని కానీ ఇక్కడ సౌకర్యాలు లేకునప్పటికీ ఫీజులు మాత్రం విపరీతంగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సరైన మార్గదర్శకాలను జారీచేసి ఫీజునియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయితే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజునియంత్రణ కోసం చట్టంతీసుకురావాలనే యోచనలో ఉన్నట్టుతెలుస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం విద్యాశాఖపై ఇద్దరు మంత్రులతో సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది. సబ్ కమిటీ కొద్దిరోజుల క్రితం విద్యాశాఖ అధికారులతో సమావేశమైంది. ఫీజుల నియంత్రణ కోసం తగిన మార్గదర్శకాలను జాగ్రత్తగా పంపించాలని ప్రైవేటు యాజమాన్యాలకి అనుకూలంగా లేకుండా మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజులు ఇంతవసూలు చేయాలంటూ ఉత్తర్వులు ఏమీ లేవు. కానీ ట్యూషన్‌ఫీజుగా ఇంటర్ మొదటి సంవత్సరం వారికి రూ.1940 ద్వితీయ సంవత్సరంవారికి రూ.1980 వసూలు చేయాలని. ప్రతిఏడాది ఈ ఫీజును 10శాతం పెంచాలని ఇంటర్‌బోర్డు నిబంధనల్లో ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 10 శాతం పెంపును అమలు చేయలేదు. పెంపును అమలు చేయాలని తెలంగాణ ప్రైవేటుజూనియర్ కాలేజీల యాజమాన్యాలసంఘం ప్రభుత్వాన్ని గత 10 సం॥గా కోరుతూనేఉంది. అయితే ఇంటర్ బోర్డు నుంచి కానీ, ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఫీజులపై ఎలాంటి నిర్ణయం లేనందున ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ. 10,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. అయితే కార్పొరేట్ కాలేజీలు ప్రతి ఏడాది రెసిడెన్షియల్ పేరుతో రూ.లక్ష నుంచి రూ.4లక్షల వరకు వసూలు చేస్తున్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీల్లో అయితే ఫీజులను నిర్ణయించినప్పటికీ వాటికి సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం ఇస్తోంది. కానీ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది. ఇప్పటివరకు 2020, 2021 బకాయిలతోపాటు 2022 బకాయిలు అలాగే 2023 బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని ప్రైవేటు కాలేజీల యాజమా న్యాలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోతే విద్యార్థులు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకెళ్లాలని రీయింబర్స్‌మెంట్ వచ్చిన తరువాత వాటిని విద్యార్థులే తీసుకోవచ్చని చెబుతున్నాయి. ●

# 'మణి' మంటలు..

**ఎ.వి.వి ప్రసాద్**

మణిపూర్

మల్లీ మంటలు చెలరేగు తున్నాయి. అయినా చల్లారిందెప్పుడు? నాలుగైదు నెలల క్రితం ఎన్నికల సమయంలో కొంత విరామం ఇచ్చినా, తరువాత నుంచి అదే కథ సీరియల్‌గా సాగుతోంది. మణిపూర్‌లో జాతుల ఘర్షణ హఠాత్తుగా మొదలయింది కాకపోయినా, పదహారు నెలలుగా మాత్రం రావణ కాష్టంలా రగులుతోంది. అటు మైతీలు, ఇటు కుకీలు ఇద్దరూ తమపట్టును విడవకుండా బరిలోకి దిగుతున్నారు. వాళ్లకు మద్దతు నిచ్చేవిద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు యధాశక్తి ఆందోళనలు చేపడుతున్నాయి. ఆందోళనలు ఆయుధాలను, డ్రోన్‌లను ఉపయోగించే స్థాయికి చేరుతూండడంతో 'మణిపూర్ దృశ్యం' దేశంలోచాలా ఆసక్తికరంగా మారుతోంది. ఈ పరిస్థితిని స్థానిక ఉగ్రవాదులు తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడంతో కేంద్రం అదనపు బలగాలను పంపించి రాష్ట్రంలో అలజడులను ఆదుపుచేయడానికి ప్రయత్నిస్తోంది. అయితే అది తాత్కాలికమే అవుతోంది. మైతీలు, కుకీల ఘర్షణలను అదుపుచేయడం ఒక ఎత్తయితే విద్యార్థుల ఆందోళనలను అదుపు చేయడం భద్రతా బలగాలకు పెద్దతలనొప్పిగా మారుతోంది. గతవారం రోజులుగా విద్యార్థుల ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో మరో రెండువేల మంది సిఆర్‌పి సిబ్బందిని కేంద్రం మణిపూర్‌కు పంపించింది. వారం రోజులుగా పన్నెండు మందిమరణించగా, కొన్ని వేలమంది గాయపడ్డారు. పలుచోట్ల డ్రోన్, రాకెట్ దాడులు జరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి. పౌర ఆవాసప్రాంతాల్లో డ్రోన్లు రాకెట్ల శకలాలను స్వాధీనం చేసుకొన్నట్లు డిజిపి జయంత్ సింగ్ ప్రకటించడాన్ని బట్టి పరిస్థితి ఎంత ఉద్రిక్తంగా ఉన్నదో అర్థమవుతుంది. గతవారం తాబల్ ప్రాం తంలో జరిగిన ఆందోళనల్లో నిరసనకారుల నుంచి దూసుకొచ్చిన తూటాలకు కొందరు పోలీసులు కూడా గాయపడినట్లు సమాచారం. దానితో లోయలోని ఐదు సమస్యాత్మక జిల్లాలో ఇంటర్నెట్‌ను నిలిపి వేయడంతోపాటు ఇంఫాల్, పరిసర ప్రాంతాల్లో కర్ఫ్యూ కూడా విధించారు. కొన్ని చోట్ల స్కూళ్లు, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. శాంతి భద్రతల పరిరక్షణలో విఫలమైన డిజిపి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, మహిళలు గత మంగళవారం రాజ్‌భవన్ ముట్టడికి ప్రయత్నించడంతో సంక్షుభిత వాతావరణం మరింత వేడెక్కింది. రాష్ట్ర భద్రతా సలహాదారును తొలగించాలని కూడా వారు డిమాండ్ చేస్తున్నారు. వారు మైతీల డిమాండ్ వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలియడంతో విద్యార్థుల ఆందోళనలు అధికమయ్యాయి. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుండి తమకు స్పష్టమైన హామీ లభించేదాకా ఆందోళనలు ఆగబోవని కూడా వారు అంటున్నారు. గత 16 నెలలుగా జరుగుతున్న ఆందోళనల్లోదాదాపు 230 మంది మరణానికి కారణమైన మైతీలు, కుకీల విషయంలో కేంద్రంఒక స్పష్టమైన విధానం అనుసరించక పోవడంకూడా ఈ అంతర్యుద్ధానికి మరో కారణమనిపిస్తుంది. రాష్ట్ర జనాభాలో దాదాపు53 శాతం గాఉన్న మైతీలు తమను



బీరేన్ సింగ్

ఎస్టీలుగా గుర్తించాలని చాలాకాలం నుంచే డిమాండ్ చేస్తున్నారు. అయితే దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్న కుకీలు కేంద్రం తమకుఅన్యాయం చేస్తే ఎంతటి పోరాటానికైనా తాము వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు. మైతీలకు ఆర్థికబలం, రాజకీయబలం ఎక్కువకావడంతో తమకు అన్యాయం జరుగుతుందనే కుకీలు భావిస్తున్నారు. దానితో ఇరువర్గాలు హింసాత్మక ఘర్షణలకు పాల్పడడంతో పరిస్థితిపూర్తిగా అదుపు తప్పినట్లు కనిపిస్తోంది. కేంద్ర హోంశాఖ సారథ్యంలోని యూనిఫైడ్ కమాండ్ రాష్ట్రప్రభుత్వ ఆధీ నంలో ఉంచాలని విద్యార్థి సంఘాలు గవర్నర్‌ను కూడా కలిసి డిమాండ్ చేశాయి. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ విద్యార్థి నేతలనుచర్చలకు కూడా ఆహ్వానించినా వారు శాంతియుతంగా సిఎంను కలవడంలో విఫలమయ్యారు. నిఘావ్యవస్థ వైఫల్యం కూడా ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. జాతుల మధ్య వైరం, జాతులు ప్రభుత్వం నడుమ అంతులేని అగాథం సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. సిఎం బీరేన్ సింగ్ కుకీలపై దాడులను ప్రోత్సహించినట్టు తెలిపే ఆడియోలు బహిర్గతం కావడంతో ఈఅంశం కూడా సంక్షోభాన్ని మరింతగా రగుల్చుతోంది. రెండువారాలక్రితం ఓ గ్రామంపై డ్రోన్లతో జరిగిన బాంబుదాడుల వెనుక సిఎం మద్దతుదారులున్నారని కూడా వినిపించింది. డ్రోన్‌దాడులు మిలిటెంట్ గ్రూపులు జరిపాయా, లేకప్రభుత్వ మద్దతుదారులదే ఆ పాపమని రుజువైతే చివరికి సిఎంకూడా రాజీనామా చేయవలసిరావచ్చు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువమంది కుకీలే అయినట్లుఇటీవల ఒకసర్వే తేల్చడంతో అదికూడా ప్రభుత్వంపై బురద చల్లుతోంది. గవర్నర్ లక్ష్మణ్‌ప్రసాద్ ఆచార్య గతవారం రెండుసార్లు ప్రత్యేకంగా సిఎంను పిలిపించుకొని తాజాపరిస్థితిపై చర్చలుజరిపారు. కేంద్రంలోను, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమేఉంది గనుకసమస్య తేలికగా పరిష్కారమవుతుందని చాలా మంది భావించారు గానీ అటువంటి సూచనలేవీ కనిపించకపోవడం, గవర్నరే ప్రత్యేకంగా పిలిపించి సిఎంతో మాట్లాడడంతో రాష్ట్రంలోనాయకత్వ మార్పునకు అవకాశం ఉన్నట్లు కూడా పరిశీలకులు భావిస్తున్నారు. కుకీతెగలకు చెందిన తడౌ కమ్యూనిటీతో త్వరలో చర్చలు జరుపుతామని బీరేన్ సింగ్ ప్రకటించినట్లు చెబుతున్నారు. వెంటనే చర్చలు జరపకుండా, ఇంకాఇలాంటి ప్రకటనలతోనే ప్రభుత్వం కాలయాపన చేస్తే లోయలో పరిస్థితి పూర్తిగా చేతులు దాటిపోతుంది. తామునివసించే కొండప్రాంతాన్ని 'కూకీలాండ్'గా గుర్తించి నోటిఫై చేయాలనే డిమాండ్ కూడా ఇటీవల అధికంగా వినిపిస్తోంది. అందుకే కేంద్రం, రాష్ట్రప్రభుత్వం, ఆందోళన జరుపుతున్నవర్గాలతో త్వరగా చర్చలు జరిపితే ఏదైనా పరిష్కారం లభిస్తుంది. తొలుత ఆపని చేయాలి. అదిలేకుండా బలగాలను పెంచుకుంటూ వెళ్లినంత మాత్రాన శాంతియుత పరిస్థితులు ఎలాఏర్పడతాయి! ప్రభుత్వ వర్గాలు ఈ విషయంపై సీరియస్‌గా ఆలోచించాలి. ఆందోళనకారులు ఆయుధాలను వదలిచర్చల టేబుల్‌వద్దకు వస్తేనే రాష్ట్రంలో సూర్యోదయమవుతుంది. ●

# కమల వాగ్ధాటికి కంగుతిన్న ట్రంప్!

**గన్ని మోహన్**

అమెరికా


ప్రపంచదేశాలన్నీ ఎంతో ఆసక్తిగా చూసిన అమెరికా అధ్యక్ష అభ్యర్థుల డిబేట్ నవంబరులో జరిగే పోలింగ్‌పై ప్రభావంచూపిస్తున్నది. అధ్యక్ష అభ్యర్థులుగా రిపబ్లికన్ల వైపునుంచి మాజీ అధ్యక్షుడు దొనాల్డ్ ట్రంప్, డెమొక్రాట్లనుంచి ప్రస్తుత ఉపాధ్యక్షురాలుకమలా హ్యారిస్‌ల మధ్యనడిచిన ఉత్కంఠ భరితమైన చర్చ ప్రపంచదేశాలన్నీ ఎంతోఆసక్తిగా చూసాయి. అధ్యక్ష అభ్యర్థులు ఇరువురి మధ్య జరిగిన చర్చనుబట్టిచూస్తే పోటీ ముఖాముఖిగా ఉంటుందన్న అంచనాలు పెరిగాయి. చర్చాకార్యక్రమంలో బైడెన్‌ను తడబాటుకు గురిచేసిన ట్రంప్ ఈసారి జరిగిన చర్చలోతానే తడబాటుకు గురికావడంహ్యారిస్ పైచేయి సాధించడం వంటి సంఘటనలు వీక్షకులను కట్టిపడేశాయి. 90 నిమిషాలపాటు జరిగిన సుదీర్ఘ చర్చలోట్రంప్‌ను ప్రతి అంశంలోను కమలా హ్యారిస్ ఇరుకునపెట్టగలిగారు. అలాగే హ్యారిస్ బలహీనతలను బయటపెట్టినా వాటిని తనకు సానుకూలంగా మలుచుకోవడంలో ట్రంప్ విఫలం అయ్యారు. డిబేట్‌లో తానే నెగ్గానని ట్రంప్ సమర్థించుకున్నప్పటికి మీడియా నిజనిర్ధారణ పరంగా చూస్తే హ్యారిస్ పైచేయి సాధించారనే చెప్పాలి. చర్చకు సారథ్యం వహించిన మోడరేటర్లకు కూడా ట్రంప్ అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. ఒక నిమిషంలో ఆర్థికవ్యవస్థపైనా వెనువెంటనే ఇమిగ్రేషన్ విధానం, ఆ తర్వాత హెల్త్‌కేర్ ఇలా పలుఅంశాలను ఏక కాలంలో ప్రస్తావించే ప్రయత్నంచేసి తనకుతానుగా విఫలం అయ్యారనిపిస్తోంది. హైతీ వలసదారులపై చేసిన వ్యాఖ్యలు ఆయనకు ప్రతికూలం అయ్యాయి. ట్రంప్‌ను మరోసారి ఎన్నుకుంటే ప్రపంచం మనల్ని చూసి నవ్వేపరిస్థితి వస్తుందని కమలా హ్యారిస్ తనదైనశైలిలో వ్యాఖ్యలుచేసి ట్రంప్‌ను మరింతగా రెచ్చగొట్టారు. ఫిలడెల్ఫియాలోని నేషనల్ కాన్‌స్టిట్యూషన్ సెంటర్‌వేదికగా జరిగిన ఈ చర్చాకార్యక్రమాన్ని ప్రపంచం మొత్తం ఎంతో ఉత్కంఠతో వీక్షించింది. గృహనిర్మాణ వ్యయం భరించి యువతకు మరింత చేయూతనిస్తామని, అవకాశాలను బట్టి ఆర్థికవ్యవస్థ పునర్‌నిర్మాణానికి కృషి జరుగుతుందని, తనలా కాకుండా ట్రంప్ మాత్రం ధనవంతులకు, కార్పొరేట్లకు పన్నులు తగ్గించాలన్న యోచనలో ఉన్నారంటూ ఆది నుంచే సుతిమెత్తని విమర్శలతో ట్రంప్‌ను ఇరుకున పెట్టగలిగారు. రిపబ్లికన్లు ప్రత్యేకించి ట్రంప్ అధికారంలోకి వస్తే అమెరికా ప్రజలు నిత్యావసరాలపై ట్రంప్ ట్యాక్స్ చెల్లించుకోవాల్సిందేనంటూ ఎద్దేవా చేసారు. ట్రంప్ తన హయాంలో ఇతరదేశాలపై విధించిన సుంకాల వల్ల అమెరికాకు రాబడులుపెరిగాయని చైనాపై తాను విధించిన సుంకాలు ఇప్పటికీ వసూలవుతున్నాయంటూ చెప్పుకొచ్చారు. ట్రంప్ విధానాలను మరోసారి తిప్పికొట్టిన హ్యారిస్ ప్రపంచంలోని ప్రముఖ ఆర్థికవేత్తలు 16 మంది ట్రంప్ విధానాలు అమలుచేస్తే వచ్చే ఏడాదిలోనే మళ్లీ మాంద్యంలోకి అమెరికా వెళుతుందని విశ్వసిస్తున్నారని ఛలోక్తులు వేస్తూ ట్రంప్‌లో అసహనం పెంచేసారు. దేశ ఆర్థిక



కమలా హ్యారిస్


వృద్ధి, ప్రజల సంక్షేమానికి డొనాల్డ్‌ట్రంప్‌వద్ద ఎలాంటి ప్రణాళికలేదని, మీకోసం పనిచేయడం కంటే తననుతాను రక్షించుకోడానికే ట్రంప్ ఎక్కువ పాటుపడతారంటూ విమర్శనాత్మక చర్చకు తావిచ్చి హ్యారిస్ పైచేయిగా నిలిచారు. ప్రత్యేకించి ట్రంప్‌కు ఎంతమాత్రం ఇష్టంలేనిప్రాజెక్టు2025, కొవిడ్ మహమ్మారి అంశాలను లేవనెత్తి రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిని మరింత ఇరకాటంలోకినెట్టారు. చర్చలో కేంద్ర బిందువుగా మారిన అబార్షన్ హక్కులపై వాడివేడి చర్చ జరిగినా కమలా హ్యారిస్ చాకచక్యంగా అధిగమించారు. తొమ్మిదోనెలలో కూడా గర్భస్రావం అనుమతించాలని డెమొక్రాట్లు కోరుకుంటున్నారని ట్రంప్ ప్రస్తావనకు తెచ్చారు. ఇందుకు కారణం డెమొక్రాట్ల వైస్‌అభ్యర్థి టిమ్ వాల్జ్ తొమ్మిదోనెలలో గర్భస్రావంకోసం వాదించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సమస్యపై నిర్ణయం తాను రాష్ట్రాల పరిధిలో ఉండేందుకే ఇష్టపడతానని, అత్యాచారం అక్రమసంబంధాలకేసుల్లో మినహాయింపులను తాను నమ్ముతానంటూ ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలుచేసి మరింతగా చిక్కులు కొనితెచ్చుకున్నారు. ఈ కీలక అంశంతోపాటు క్యాపిటల్ హిల్స్ అల్లర్లపై ట్రంప్‌కు ఎలాంటి పశ్చాత్తాపం లేదంటూ మరోసారి ఆ అంశాన్ని లేవనెత్తి ట్రంప్‌ను మాట్లాడనీయకుండా చేయడంలో కమలా కృతకృత్యురాలైంది. క్యాపిటల్‌హిల్స్ దాడిలో ట్రంప్‌తీరు, మాజీ అధికారులు ట్రంప్‌పైచేసిన విమర్శలను పదేపదే ప్రస్తావించి ట్రంప్‌ను ఇంచుమించు అగాథంలోకినెట్టివేసారు. చర్చ కొనసాగుతున్న కొద్దీ హ్యారిస్ ట్రంప్‌ను మరింత డిఫెన్స్‌లోకి నెట్టివేయగలిగారు. విదేశీ నేతలు ఆయన్నుచూసి నవ్వుకుంటున్నారని ఆయన ర్యాలీలకు వచ్చే ప్రజలు ముందుగానే వెళ్లిపోతున్నారంటూ వ్యంగ్యోక్తులు విసిరి ట్రంప్‌లో అసహనం పెంచడంతోపాటు ఆయన వాదించుకోలేనిపరిస్థితిని తెచ్చిపెట్టారు. ద్రవ్యోల్బణం కట్టడి, వలసలు నియంత్రణ, అఫ్గాన్ నుంచి సేనల ఉపసంహరణ వంటి అంశాల్లో బలమైన వాదనలు లేని కమలాహ్యారిస్‌ను ట్రంప్ ఎంత మాత్రం ఇరుకున పెట్టలేకపోయారు. ప్రచారంలో కూడా ట్రంప్ వ్యక్తిగతంవైపు వెళ్లారు. హ్యారిస్ కంటే తానే అందంగా ఉంటానని ఒకసారి, ఆమె ఒక నల్లజాతీయురాలని మరోసారి, మార్క్సిస్టు అని దేశానికి ప్రమాదం అని రకరకాలుగా చెప్పుకుంటూ ప్రచారంచేసినా తీరాడిబేట్‌కు వచ్చేసరికి ట్రంప్ తనను తాను రక్షించుకోలేక హ్యారిస్‌కే ఓటుబ్యాంకును పెంచినవారయ్యారు. అంతేకాకుండా మరోసారి డిబేట్‌లో పాల్గొనడానికి తనకు ఆసక్తిలేదని ప్రకటించి తానే గెలిచానని తనకు తాను గొప్పలుచెప్పుకోవడం ట్రంప్ తన బలహీనతలు తానే స్పష్టంచేసుకున్నట్లయింది. కమలా హ్యారిస్ బలహీనతలు తెలిసినా వాటిపైదాడిచేసే అవకాశం కూడా ట్రంప్‌వదులుకుని నిస్సహాయులయ్యారని ఈ డిబేట్ స్పష్టంచేసింది. తొలిచర్చలోనే తన అనర్గళమైన వాగ్ధాటితో హ్యారిస్ రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌ను అడుగడుగునా ఇరుకునపెట్టి అమెరికా అధ్యక్షపీఠంపై తొలి మహిళ తప్పదన్న సంకేతాలు ఇచ్చారు. ●

# ఇంజినీరింగ్‌లో 'భారతరత్న' మన మోక్షగుండం



**సుంకవల్లి సత్తిరాజు**

మానవ పరిజ్ఞానాన్ని అర్థవంతంగా, నిర్మాణాత్మకమైన పద్ధతిలో ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించే శాస్త్ర, సాంకేతిక ప్రక్రియను 'ఇంజినీరింగ్' అని నిర్వచించవచ్చు. చెరువులు తవ్వడం, బావులు తవ్వడం, మోటతో నీటిని పంటలకు మళ్లించడం, రాతి కట్టడాలు నిర్మించడం మట్టితో కుండలు తయారు చేయడం, కలపతో, లోహాలతో యంత్ర సామాగ్రిని తయారు చేసి వినియోగించడం వంటి పనులతో మన పూర్వీకులు ఏనాడో తమఇంజినీరింగ్ ప్రతిభను నిరూపించుకున్నారు. అయితే అప్పట్లో ఇంజినీరింగ్ అనే పదానికి ఇంత ప్రాముఖ్యత లేదు. కాలక్రమంలో అనేక మార్పులు సంభవించి, అనేక ఆధునిక పద్ధతులు అమల్లోకి వచ్చాయి. ప్రతి విషయంలోను ఇంజినీరింగ్ ప్రక్రియ విస్తృతంగా వినియోగించబడుతున్నది. ఆనకట్టలు కట్టడం, వరద గేట్లు ఏర్పాటు చేయడం, భవనాల నిర్మాణం వంటి విషయాలకే ఒకప్పుడు ఇంజినీరింగ్ ప్రక్రియ వినియోగించబడేది. మారిన పరిస్థితుల్లో ఇంజినీరింగ్ రంగం అనేక రూపాలు సంతరించుకుంది. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో అభివృద్ధి చెందింది. ఇంజినీరింగ్ రంగం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని, తన పరిధిని మరింత విస్తృతపరచుకుంది. సృజనాత్మకత, శాస్త్రీయత, సాంకేతికత, రూపకల్పన అనే అంశాలు ఇంజినీరింగ్ రంగాన్ని శిఖరాగ్రంలో నిలబెట్టాయి. సాంకేతిక పరిజ్ఞానం తోడవడం ఇంజినీరింగ్ రంగం ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేసింది. సైన్స్‌ను గణితాన్ని రంగరించి, శాస్త్రీయ సూత్రాలను ఆచరణలో పెట్టి, వివిధ యంత్రాలకు రూపకల్పన చేయడం, వాటిని వివిధ వ్యవస్థలకు అన్వయించి వేగంగా పనిచేయించడంలో ఇంజినీరింగ్ విభాగం ప్రాధాన్యత సంతరించుకుంది. యంత్రపరికరాల రూపకల్పన, రహదారుల నిర్మాణం, నౌకాయానం, నీటి ప్రాజెక్టులు, భవన నిర్మాణాల వంటి పలుఅంశాల్లో ఇంజినీరింగ్ రంగం వర్తమాన సాంకేతిక పరిజ్ఞానంతో కలిసిపయనిస్తున్నది. ఆధునిక యుగంలో ఇంజినీరింగ్ రంగం శాఖోపశాఖలుగా విస్తరించింది. ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది. భువన, గగనాలను శాసించే స్థాయికి మానవ విజ్ఞానం పెరిగింది. ఇంత అభివృద్ధి సాధించిన మానవుడు ప్రకృతిని జయించలేక చతికిలపడుతున్నాడు. ప్రకృతి సృష్టిస్తున్న విధ్వంసాలకు అనేక మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తమైపోతున్నాయి. ఎంతో మంది నిరాశ్రయులై అలమటిస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోను, తెలంగాణలోను సంభవించిన వరద ముంపునకు లక్షలాది మంది ప్రజలు నరకయాతన పడ్డారు. ప్రజలు రోజుల తరబడి వరద ముంపులో బిక్కుబిక్కుమని బతుకీడ్చారు. ఇటీవల కేరళలోని వయనాడ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి పలు రాష్ట్రాలు భారీ వర్షాలతో వరద ముంపునకు గురయ్యాయి. దేశంలోని అనేక నదులు, వాటి ఉపనదులు పొంగిపొర్లాయి. ప్రకృతి విలయ తాండవానికి పలు దేశాలు కకావికలమైపోతున్నాయి. ఇటీవల చైనాలో సంభవించిన యాగీతుఫాను సృష్టించిన విలయానికి సంబంధించిన దృశ్యాలుఅత్యంత భయానకంగా ఉన్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికలు పంపించినా, ముందు జాగ్రత్త చర్యలతో ప్రాణనష్టాన్ని కొంతవరకు నివారించవచ్చు. కాని ప్రకృతి ప్రళయాన్ని ఆపడం సాధ్యంకాదు. వాయు మనో వేగంతో దూసుకొస్తున్న నీటి ప్రవాహాన్ని అప్పటికప్పుడు నిరోధించడం దుర్లభం. అయితే నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో వరద ముంపు నుండి ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడవచ్చు. వరద నీరు జనావాసాలను ముంచెత్తకుండా పటిష్టమైన ఇంజినీరింగ్ ప్రణాళికలతో వరదలను నివారించి, అపారమైన జలరాశులను పరిరక్షించి, సాగునీటికి, తాగునీటికి, విద్యుత్ అవసరాలకు వినియోగించుకోవచ్చు. చిత్తశుద్ధితో నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి, నీటి ఎద్దడి రాకుండా కాపాడవచ్చు. అందుకోసం ప్రతిభవంతులైన ఇంజినీర్ల సహాయం అవసరం. భారీ వర్షాలు కురిసినప్పుడు ప్రాణనష్టం జరగకుండా నీటి ప్రవాహాన్ని నిలువరించడం ప్రస్తుతం మనముందున్న తక్షణ సమస్య. ఈ సంవత్సరం




జరుపుకుంటున్న జాతీయ ఇంజినీర్ల దినోత్సవం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా పేర్కొనవచ్చు. దేశంలోనిపలు ప్రాంతాల ప్రజలు వరద ముంపునకు గురికావడం, తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడడం, ఆంధ్రప్రదేశ్‌లో బుడమేరు, తెలంగాణలో మున్నేరు పొంగిపొర్లి మునుపెన్నడూ లేని విధంగా ప్రజలను వరద ముంపునకుగురిచేయడం, విజయవాడలో బుడమేరు నీటి ఉధృతికి లక్షలాది మంది ప్రజలు సుమారు వారంరోజులపాటు వరద ముంపులో నానాఇబ్బందులు పడడం, భవంతులన్నీ నీట మునిగిపోయి, ప్రజలంతా ఆహారం కోసం ఎదురుచూడడం వంటి దృశ్యాలను చూసి దేశ ప్రజలందరి కళ్లుచెమర్చాయి. బుడమేరు బెజవాడ 'దుఃఖదాయిని'గా మరో మారు నిరూపించుకున్నది. తెలంగాణ రాష్ట్రంలో కూడా వాగులు, వంకలు, పొర్లి ప్రజలు అతలాకుతలమైపోయారు. భారీ వర్షాలు కురవడం కొత్తేమీకాదు. గతంలో ఇంతకంటే ఎక్కువ వర్షాలు కురిసిన సందర్భాలున్నాయి. అయితే ప్రస్తుత వరదల్లో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజల నివాసాలన్నీ ముంపునకు గురికావడం, రోజుల తరబడి ప్రజలు వరదల్లో అగచాట్లు పడడం చూశాం. ఇందుకు గల కారణాలను అన్వేషించాలి. పరిష్కారమార్గాలు కనుగొని, ఈ వరదసమస్యకు ముగింపునివ్వకపోతే భవిష్యత్తులో నగరాలన్నీ నీటమునగక తప్పదనే సంకేతాలు వెలువడుతున్నాయి. అర్బన్ ప్రాంతాలతోపాటు రూరల్ ప్రాంతప్రజలు కూడా వరదముంపునకు గురికాకతప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల వలన సంభవించిన వరదలు ప్రభుత్వాలకు అనేక పాఠాలు నేర్పాయి. భవిష్యత్తులో నిర్మించే నీటిప్రాజెక్టుల నిర్మాణ విషయంలోను, గేట్ల విషయంలోను, నదులు, సరస్సుల విషయంలోను, నూతన కట్టడాల నిర్మాణంలోను అత్యంత ప్రతిభావంతులైన ఇంజినీర్ల సేవలను వినియోగించుకోవలసిన అవశ్యకతను ప్రస్తుత పరిస్థితులు చాటిచెబుతున్నాయి. చెరువులను పునరుద్ధరించడం, చెరువుగట్లను పటిష్టపరచడం, అక్రమ కట్టడాలను నిర్మించకుండా కట్టుదిట్టమైన చర్యలను చేపట్ట డం, బ్యారేజీల నిర్మాణంలోను, నాణ్యత విషయంలోను, వరద ప్రవాహాన్ని అదుపులో ఉంచడానికి, గేట్ల ఏర్పాటు విషయంలోను, అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంతరించుకున్న ఇంజినీరింగ్ నిపుణులు వినియోగించాలి. వాగులు వంకలు పొంగిపొర్లకుండా, నీటిసామర్థ్యాన్ని తట్టుకునే విధంగా పటిష్టమైన ఇంజినీరింగ్ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. నగరాల్లో కురిసేవర్షాలకు ఇళ్లు మునిగిపోకుండా కట్టుదిట్టమైన డ్రైనేజీవ్యవస్థలను రాబోయే అవసరాలకు తగ్గట్టుగా నిర్మించాలి. సాగునీటి ప్రాజెక్టులకుమోక్షం కలుగునా? అనే సందేహంకలుగుతున్నది. ఆలసయ్యమయ్యే కొద్దీప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరిగిపోతున్నది. ప్రాజెక్టుల విషయంలో అలసత్వం అంతిమంగా ప్రజా జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నది. టెక్నాలజీ అంతగా అభివృద్ధిచెందని రోజుల్లోనే మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్‌కాటన్ వంటి ప్రతిభావంతులైన ఇంజినీర్లు భారతదేశంలోని పలు ప్రాంతాల్లో నీటిపారుదల ప్రాజెక్టుల కోసం విశేషమైన కృషిచేసి, లక్షలాది ఎకరాల భూములను సస్యశ్యామలం చేయడమేకాకుండా వరదముంపును నివారించగలిగారు. ఎంతోమంది భారతీయ ఇంజినీర్లు తమ ప్రతిభతో ప్రపంచప్రఖ్యాతిగాంచారు. మనదేశానికి చెందిన సుప్రసిద్ధ ఇంజినీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య తన అపారమైన మేథాశక్తితో, ఇంజినీరింగ్ నైపుణ్యంతో నీటిప్రాజెక్టులను నిర్మించి ప్రజల హృదయాల్లో 'ఎం.వి'గా చిరస్థాయిగా మిగిలిపోయారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య అపారమైన ఇంజినీరింగ్ సామర్థ్యానికి మైసూర్‌లోని కావేరి నదిపై నిర్మించబడ్డ కృష్ణరాజ సాగర్ ఆనకట్ట ప్రత్యక్ష నిదర్శనం. ఇంజినీరింగ్ రంగంలో విశ్వేశ్వరయ్య చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా నాటిభారత ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న నిచ్చిసత్కరించింది. ఇంజినీరింగ్ రంగానికే వన్నెతెచ్చి 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఇంజినీరింగ్'గా పిలవ బడ్డ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్నిజాతీయ ఇంజినీర్ల దినోత్సవంగా పాటించడం జరుగుతున్నది. ప్రతిభకు ఎల్లలు లేవని, ప్రతిభ ఉంటే ఏ రంగంలోనైనా విశేషంగా రాణించవచ్చని నిరూపించిన మోక్షగుండం విశ్వేశ్వర్య ఖ్యాతి అజరామరం. ఆచంద్ర తారార్కం. ●

# మీ సోదరిగా వచ్చా..ఇదే నా చివరిప్రయత్నం



## వైద్యుల నిరసన శిబిరంలో సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కతా, సెప్టెంబరు 14:** కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచారంకేసులో డిమాండ్ల సాధనకోసం వైద్యులుచేస్తున్న నిరవధిక ఆందోళనలో అనూహ్యపరిణామం చోటుచేసుకుంది. అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దీక్షా శిబిరానికి వెళ్లి వైద్యులనుద్దేశించి ప్రసంగించారు. నేను ముఖ్యమంత్రిగా మీవద్దకు రాలేదని, మీ పెద్దసోదరిగా మాత్రమే వచ్చానని అన్నారు. స్వాస్థ్యభవన్‌ఎదుట జూనియర్ వైద్యులు గత నెలరోజులుగా ఆందోళన సాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మధ్యాహ్నం నిరసన శిబిరానికి సిఎం మమతా బెనర్జీ హాజరయ్యారు. ఆమెను చూడగానే న్యాయం కావాలి అంటూ జూనియర్ డాక్టర్లు నినాదాలుచేసారు. మీ సమస్యను పరిష్కరించడానికి ఇదే నా చివరి ప్రయత్నం అని అన్నారు. గతంలో తాను కూడా విద్యార్థి నాయకురాలిగా ఉద్యమాల్లో పాల్గొన్నా. ఆందోళన చేయడం మీ హక్కు కానీ సమస్యను పరిష్కరించేందుకు మీతో చర్చలకోసం చాలారోజులనుంచి ఎదురుచూస్తున్నా భద్రతా సిబ్బంది వద్దని చెప్పినప్పటికీ మీ ఆందోళనలకు సెల్యూట్‌చేసేందుకు ఇక్కడకు వచ్చాయి. ముఖ్యమంత్రిగా కాదు మీ దీదీ అంటే సోదరిగా వచ్చా నాకు సిఎం పదవి ముఖ్యం కాదు నేనొక్కదాన్నే ప్రభుత్వాన్ని నడిపించడంలేదు. బాధితురాలికి న్యాయం జరగాలనే తాను కోరుకుంటున్నట్లు మమతా బెనర్జీ అన్నారు.

ఎండా,వానాల్లోను మీరు రోడ్లపై ఆందోళనచేస్తుంటే నాకు ఎన్నో నిద్రలేని రాత్రులు ఎదురయ్యాయని, మీ డిమాండ్లను కచ్చితంగా అధ్యయనంచేస్తాం. బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం. ఆర్జీకర్ ఆసుపత్రిలో రోగుల సంరక్షణ కమిటీని రద్దుచేస్తున్నా. దర్యాప్తును వేగవంతం చేయాలని సిబిఐని కోరుతున్నా. నామీద విశ్వాసం ఉంటే చర్చలకు రండి. మీరు వెంటనే విధుల్లోచేరండి. మీపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని బెనర్జీ అన్నారు. తమ డిమాండ్లపై చర్చ జరిగేవరకూ రాజీకొచ్చే ప్రసక్తేలేదని వైద్యులు తేల్చిచెప్పడంతో సిఎం అక్కడినుంచి వెళ్లిపోయారు. మీనిరవధిక ఆందోళన వల్ల అటు మీ కుటుంబాలు కూడా ఆందోళన చెందుతున్నాయని, అనేకమంది రోగులు వైద్యం అందక చనిపోయారని అన్నారు. తానేమి ఉత్తరప్రదేశ్ తరహా కార్యాచరణ అమలుచేయనని మీరు ఎంతోశ్రమిస్తున్నారని, మీరెంత ముఖ్యమో నాకు తెలుసునని ఆమె అన్నారు. ఇదే నాచివరి ప్రయత్నం అని మీకు నాపై నమ్మకం ఉంటే మీ ఫిర్యాదులన్నింటినీ పరిశీలించి చర్యలు తీసుకుంటానన్నారు. సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ ఉందని, పదవ తేదీవరకు మాత్రమే గడువు ఇచ్చిందని గుర్తుచేసారు. మీరు ఇబ్బందిపడటం నాకు ఎంతమాత్రం ఇష్టంలేదని, మీసోదరిగా మిమ్మల్ని విజ్ఞప్తిచేసేందుకే ఇక్కడికి వచ్చానని ఆమె చెప్పారు. తానుసైతం 26 రోజులపాటు సింగూర్‌లో ఆందోళన చేసానని ఆనాడు తనవద్దకు ప్రభుత్వపరంగా ఎవ్వరూ రాలేదని ఆమె అన్నారు. ఆమె దీక్షాశిబిరానికి రావడంపై వైద్యులు స్వాగతించారు. పారదర్శకమైన సమావేశం జరగాలని, ఐదు డిమాండ్లపై చర్చలుజరగాలని వారు చెప్పారు. ట్రైనీ డాక్టర్ హత్యోదంతంలో బాధ్యులైన అందరిపైనా చర్యలు తీసుకోవాలని, వారిలో కళాశాల ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌పైనా కఠిన చర్యలుండాలని డిమాండ్‌చేసారు. అలాగే కోల్‌కత్తా నగర పోలీస్ కమిషనర్ వినీత్‌గోయల్ రాజీనామా చేయాలని, ఆరోగ్యశాఖ కార్యదర్శి నారాయణ్ స్వరూప్‌నిగమ్ కూడా రాజీనామా చేయాలన్నారు. హెల్త్‌కేర్ వర్కర్లు పనిచేసే చోట సరైనభద్రత కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో బెదిరింపుల ధోరణులు నిర్మూలించాలని వారు కోరుతున్నారు.



శనివారం న్యూఢిల్లీలో ఏచూరి భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి జెపి నడ్డా, కేరళ సిఎం పినరయ్ విజయన్ తదితరులు

# 15-17 తేదీల్లో ప్రధాని మూడు రాష్ట్రాల పర్యటన

## వేలకోట్ల విలువైన రైల్వేప్రాజెక్టులకు శంకుస్థాపన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:**ఓవైపు హర్యానా, జమ్ము కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూనే ప్రధానిమోడీ ఆదివారం నుంచి మంగళవారం వరకూ మూడు రాష్ట్రాల్లో పర్యటనకు వెళుతున్నారు. జార్ఖండ్‌లోని టాటానగర్‌లో 660కోట్ల విలువైన రైల్వేప్రాజెక్టులకు భూమి పూజ, మరికొన్నింటిని జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అలాగే జార్ఖండ్ నుంచే ఆరు వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. గుజరాత్ పర్యటనలోభాగంగా ఎనిమిది వేల కోట్ల విలువైన అభివృద్ధిప్రాజెక్టులకు శంకుస్థాపనలుచేస్తారు. అలాగే ప్రపంచ స్థాయి పునరుత్పత్తి ఇంధన ఇన్వెస్టర్ల సదస్సును ఆయన ప్రారంభిస్తారు. ఈసందర్భంగా గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను కూడా ప్రారంభిస్తారు. మహిళా సంక్షేమానికి ఒడిశా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సుభద్ర పథకాన్ని ప్రారంభిస్తున్నారు. అలాగే భువనేశ్వర్‌నుంచే ప్రధానమంత్రి 26 లక్షలమంది ప్రధానిమంత్రి ఆవాస్‌యోజన లబ్దిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అదనపు కుటుంబాల ఎంపికకోసం ఈసందర్భంగా గృహనిర్మాణ శాఖ రూపొందించిన ఆవాస్‌ప్లస్2024 యాప్‌ను కూడా ప్రారంభిస్తారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన లబ్దిదారులతో ముచ్చటిస్తారు. అహ్మదాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టును ప్రారంభించి గిఫ్ట్‌సిటీవరకూ మెట్రోలో ప్రయాణిస్తారు. ఒక్క గుజరాత్‌లోనే ఎనిమిది వేలకోట్ల విలువైన ప్రాజెక్టులుప్రారంభిస్తారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్ జిల్లా హజారిబాగ్ పట్టణంలో కోచింగ్ డిపోకు శకుస్థానచేయడంతోపాటు మాధుపూర్ బైపాస్ లైన్‌కు శంకుస్థాపనచేస్తారు. గిరిధ్ జైసిధ్ హజారిబాగ్ పట్టణాలమధ్య దూరాన్నిఈ బైపాస్‌లైన్ తగ్గిస్తుంది. గుజరాత్‌లో భుజ్‌నుంచి అహ్మదాబాద్‌కు వందే మెట్రో రైలును ప్రారంభిస్తారు. మొట్టమొదటిసారిగా 20 కోచ్‌ల వందేభారత్‌ను వారణాసినుంచి ఢిల్లీకి ప్రవేశపెడుతున్నారు. ఒడిశాలో కోటిమంది మహిళలకు లబ్దిచేకూరేందుకు వీలుగా మొట్టమొదటిసారి సుభద్ర పథకాన్ని ప్రారంభిస్తారు. ఈ స్కీం కింద 21ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు ఐదేళ్లపాటు 50వేల రూపాయలు అందుకుంటారు. రెండు సమాన వాయిదాల్లో పదివేల వంతున ఆతర్వాత అందిస్తారు.అలాగే భువనేశ్వర్‌లోనే 2800 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు భూమి పూజనిర్వహిస్తారు. జాతీయ రహదారులప్రాజెక్టులకు సంబంధించి వెయ్యికోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. 14 రాష్ట్రాలపరిధిలో సుమారు పది లక్షలమంది లబ్దిదారుల పిఎం ఆవాస్‌యోజన పక్కాగృహాల లబ్దిదారుల గృహప్రవేశం వర్చు వల్‌గా ప్రారంభిస్తారు.



## అంతరిక్షం నుంచే ఓటు వేయనున్న సునీతా విలియమ్స్!

**వాషింగ్టన్, సెప్టెంబర్ 14:** బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యల కారణంగా అంతరిక్షంలోనే చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ తాజాగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికాలో త్వరలోనే జరగబోయే ఎన్నికల గురించి ప్రస్తావించారు. ఆ ఎన్నికల్లో తాము అంతరిక్షం నుంచే ఓటు హక్కు వినియోగించుకుంటామని చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సునీత, విల్‌మోర్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఐఎస్ఎస్ నుంచే ఓటు వేయాలనుకుంటున్నట్లు వీరిద్దరు తెలిపారు. బ్యాలెట్ కోసం మా అభ్యర్థనను కిందకు పంపించాం. అమెరికా పౌరులుగా ఓటు హక్కు వినియోగించుకోవడం మా కీలక కర్తవ్యం. మా విధిని నెరవేర్చు కునేందుకు నాసా సహకరిస్తుంది అని విల్‌మోర్ వెల్లడించారు. అనంతరం సునీత మాట్లాడుతూ ఓటు మాబాధ్యత. అంతరిక్షం నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎదురుచూస్తున్నా అని ఆనందం వ్యక్తం చేశారు.

# మోడీ పర్యటనవేళ జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ల మోత!



**శ్రీనగర్, సెప్టెంబరు 14:** కేంద్రపాలితప్రాంతం జమ్ముకాశ్మీర్‌లో మరో నాలుగురోజుల్లో అసెంబ్లీ ఎన్నికలుప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో వరుసగా ఉగ్రదాదులు ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. 24 గంటల వ్యవధిలోనే మూడుచోట్ల జరిగిన కాల్పుల ఘటనల్లో ఐదుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. మరోవైపు ఉగ్రవ్యతిరేక ఆపరేషన్‌లో ఇద్దరు జవాన్లు అమరులయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జమ్ముకాశ్మీర్ పర్యటనకు ముందు ఈపరిణామాలు చోటుచేసుకోవడంగమనార్హం. బారాముల్లా జిల్లాలోని పట్టాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘావర్గాలనుంచి పక్కాసమాచారం వచ్చింది. దీంతో ఆర్మీ, జమ్ముకాశ్మీర్ పోలీసులు అర్ధరాత్రి దాటిన తర్వాత సంయుక్త ఆపరేషన్‌చేపట్టారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుఝామున భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులకు దిగారు. దీనితో బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ముగ్గురు ఉగ్రవాదులు హత మైనట్లు ఆర్మీ నార్తర్న్ కమాండ్ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోంది. అంతకుముందు కతువా జిల్లాలో రైజింగ్‌స్టార్ కార్ప్స్ జమ్ముకాశ్మీర్ పోలీసులు ఉగ్రవ్యతిరేక ఆపరేషన్‌ను చేపట్టాయి. సుదీర్ఘంగా కొనసాగిన ఈఎన్‌కౌంటర్‌లో ముందు రోజు రాత్రి ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు కిష్త్‌వార్ జిల్లాలో ఉగ్రవాదులతోజరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు సైనికులు అమరులయ్యారు. వారిలో ఒకరు జూనియర్‌కమిషన్డ్ అధికారి కావడం గమనార్హం. ఉగ్రవాదుల కదలికలపై అందిన సమాచారంతో యాంటి టెర్రస్ట్ ఆపరేషన్ చేపట్టగాఈఘటన చోటుచేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధానిమోడీ శనివారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించారు. దోడా జిల్లాలో జరిగే ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే వరస ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం గమనార్హం. కిష్త్‌వార్, ఉధంపూర్; పూంఛ్; రాజౌరి జిల్లాల్లో యాంటి టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లుభద్రతా బలగాలు వెల్లడించాయి.

ఈ ప్రాంతాల్లోవరుసగా రెండోరోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. గత 42 ఏళ్లలో భారతప్రధాని ఈజిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి. జమ్ము కాశ్మీర్‌లో ఈనెల 18న తొలివిడతపోలింగ్ జరుగుతుంది. చీనాబ్ లోయలోని కిష్త్‌వాడ్ రాంబన్, దోడాతోపాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24స్థానాలకు పోలింగ్‌జరగనుంది.

# అమెరికాలో మన జర్నలిస్టును అవమానించిన కాంగ్రెస్



## ప్రధాని నరేంద్ర మోడీ

**జమ్మూకశ్మీర్, సెప్టెంబరు 14:** అమెరికాలో మన జర్నలిస్టును కాంగ్రెస్ అవమానించిందని ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాక్‌స్వాతంత్ర్యానికి సారథులుగా ప్రకటించుకునేవారు ఈ పరిస్థితికి కారణమయ్యారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం జమ్మూకశ్మీర్ పర్యటనలో జర్నలిస్టుపై దాడి గురించి ప్రస్తావిస్తూ హస్తం పార్టీపై ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపి రాహుల్‌గాంధీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఒక జర్నలిస్టుపై దాడి జరిగినట్లు కథనాలు వెలువడ్డాయి. రాహుల్‌గాంధీ బృందం ఆ ఘటనకు పాల్పడినట్లు వాటి సారాంశం. వారు ప్రేమ దుకాణాలు నడుపుతున్నామని ప్రచారం చేసుకుంటుంటారు. కానీ అమెరికాలో మన జర్నలిస్టును అవమానించారు. ఈ ఘటన విదేశీ గడ్డపై మన గౌరవాన్ని తగ్గించింది. రాజ్యాంగం అనే పదం కాంగ్రెస్‌కు సరిపోదు' అని ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే చేసిన వ్యాఖ్యలను ఎండగట్టారు. వారు కేంద్రంలో అధికారంలోకి రావాలనుకునేది ప్రజలను జైలుకు పంపడానికా? లేక ప్రజల కోసం పనిచేయడానికా? అని ప్రశ్నించారు. తాము ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లు వెల్లడించారు. ఎలాంటి ఎజెండా లేనప్పుడు ప్రజలను జైలుకు పంపాలని అనుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడిన ఖర్గే 400 అంటూ ప్రచారం చేసిన వారు ఎక్కడికి వెళ్లారు? వారి సీట్లు 240కి పడిపోయాయి. మాకు మరో 20 సీట్లు వచ్చి ఉంటే వారంతా జైలుకు వెళ్లేవారు. వారు జైలుకెళ్లడానికి అర్హులు అని బిజెపిపై విమర్శలు చేశారు. నాలుగు రోజుల్లో తొలివిడత ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో ఈరోజు ప్రధాని మోడీ దోడా జిల్లాలో పర్యటించారు.

వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించారు. మీరు విశ్వసించిన రాజకీయపార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టిసారించారు. జమ్మూకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి అని దుయ్యబట్టారు. గత 42 ఏళ్లలో భారత ప్రధాని ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబర్ 18న తొలివిడత పోలింగ్ జరగనుంది. చీనాబ్ లోయలోని కిష్త్‌వాడ్, రాంబన్, దోడాతో పాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

## టపాసులతో కేజ్రీవాల్‌కు స్వాగతం

### అభిమానులపై కేసు నమోదు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** మద్యం విధానానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిన్న రాత్రి తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. సిఎంకు టపాసులతో స్వాగతం పలికారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. బాణసంచా వినియోగంపై ఢిల్లీలో నిషేధం ఉండటమే ఇందుకు కారణం. తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఢిల్లీ సివిల్ లైన్స్‌లో సిఎం నివాసం వెలుపల ఆప్ కార్యకర్తలు టపాసులు పేల్చారు. దీంతో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. దీంతో భారతీయ న్యాయ సంహిత చట్టం కింద గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం వెల్లడించారు.

## ఏమో.. నా మనసు మారొచ్చేమో!

### కమలాహారిస్‌తో మరో డిబేట్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 14:** అమెరికాలో నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా నిర్వహించిన మొదటి డిబేట్‌లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ హోరాహోరీగా తలపడ్డారు. ఈ క్రమంలో తాను కమలా హారిస్‌తో మరో డిబేట్‌కు సిద్ధంగా లేనని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇంతలోనే ఆయన తన మాట మార్చేశారు. తన మూడ్‌బాగుంటే చర్చలో పాల్గొంటానని వ్యాఖ్యానించారు. కాలిఫోర్నియాలో విలేకరుల సమావేశంలో ఆయన కమలాహారిస్‌తో మరో చర్చకు సిద్ధమేనా అని విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు.

# వైద్యులపై దాడికి కుట్ర..

## టిఎంసి సంచలన ఆరోపణలు




**కోల్‌కతా, సెప్టెంబర్ 14:** నిరసన తెలుపుతున్న వైద్యులపై దాడి చేసేందుకు కుట్ర జరుగుతోందని తృణమూల్ కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. మమతాబెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీసిందుకు కొన్ని విపక్ష శక్తులు యత్నిస్తున్నాయని విమర్శించింది. ఈ ఆరోపణలకు ఒక వీడియో క్లిప్‌ను రుజువుగా చూపింది. ఈనేపథ్యంలో ఆరోగ్యవిభాగం ప్రాంగణం సమీపంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కుట్రతో ప్రమేయం ఉందని అనుమానిస్తోన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ ఆరోపణలకు సంబంధించి టిఎంసి ఓ ఆడియో క్లిప్‌ను విడుదల చేసింది. అందులో ఇద్దరు వ్యక్తుల సంభాషణ వినిపించింది. స్వస్థ్ భవన్ వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులపై దాడికి ప్లాన్ చేసినట్లు అందులో వినిపించింది. దీనిని సుమోటోగా తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్లిప్‌తో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అందులో ఓ సిపిఎం నేత కూడా ఉన్నారు. ఇదిలా ఉంటే స్వస్థ్ భవన్ వద్ద మంగళవారం నుంచి వైద్యులు నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల్లో మెరుగైన భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. బెంగాల్ హత్యాచార ఘటన నేపథ్యంలో మెడికల్ సెక్టార్‌లో జరుగుతోన్న అవకతవకల గురించి వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి ఆరోగ్య విభాగంలోని ఉన్నతస్థాయి అధికారులపై వేటు వేయాలని వారు పట్టుబడుతున్నారు. అలాగే బాధితురాలి కుటుంబానికి న్యాయం దక్కాలంటూ వారు నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారితో చర్చలు జరిపేందుకు మమతా బెనర్జీ ప్రభుత్వం సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే చర్చల విషయంలో ప్రభుత్వం, వైద్యుల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. దీనికి ముగింపు పలికేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని జూనియర్ వైద్యులు కోరారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. పశ్చిమబెంగాల్ జూనియ్ డాక్టర్స్ ఫ్రంట్ తరఫున రాసిన నాలుగు పేజీల లేఖను ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డాకు సైతం పంపారు.

## ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్‌కుంభకోణంపై సిట్ ఛార్జిషీట్



**బెంగళూరు, సెప్టెంబరు 14:** జనతాదళ్ సెక్యూలర్ ఎంపిప్రజ్వల్ రేవణ్ణపై సెక్స్ కుంభకోణానికి సంబంధించి దర్యాప్తుచేస్తున్న ప్రత్యేక దర్యాప్తు టీమ్ (సిట్) 1690 పేజీలతో మూడో ఛార్జిషీట్ దాఖలుచేసింది. ఎంపి, ఎమ్మెల్యేల కేసుల విచారణ కోర్టుకు ఛార్జిషీట్‌ను నివేదించిన సిట్ కొన్ని అనూహ్యమైన వివరాలను కూడా పొందుపరిచింది. ఈ నివేదికలో బాధితుల వివరాలను కూడా వెల్లడించింది. లైంగికంగా విపరీతంగా వేధించేవాడని అకృత్యాల సమయంలో మహిళలు నవ్వాలని బెదిరిస్తుండేవాడని, అనేక సార్లు తుపాకిని చూపించి మాపై అత్యాచారాలుచేసినట్లు బాధిత మహిళలు వాంగ్మూలం ఇచ్చినట్లు ఛార్జిషీట్‌లో వివరించింది. 2020 నుంచి 2023 మధ్యకాలంలో రేవణ్ణ ఈ లైంగిక దాడులన్నింటినీ విడియోలు తీసి వాటిపై ఎవరికి చెప్పినా వాటిని సోషల్‌మీడియాలో పోస్టుచేస్తానని బెదిరించేవాడన్నారు. ప్రజ్వల్‌కు ఉన్న హోలేనరిసిపుర నివాసంలోని మూడో అంతస్తు గదిలో ఈ అకృత్యాలు జరిగేవని ప్రతి మహిళపై జరిగే అత్యాచారాన్ని ముందు జాగ్రత్తగా విడియోలు తీసేవాడని మహిళలు తెలిపినట్లు ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. ఈ ఛార్జిషీటులో ఒక ఎమ్మెల్యే సాక్ష్యం కూడా పొందుపరిచారు. ప్రజ్వల్ ఒక బాధితురాలితోజరిగిన వాగ్వాదాన్ని స్వయంగాచూసానని, ఇద్దరూ హాజరయిన ఒక కార్యక్రమంలో ఆమహిళను గెస్టుహౌస్‌కు రావాలని బెదిరించారని, ఆ తర్వాత ఆమెను బెదిరించి లైంగికంగా లోబరుచుకున్నారని ఎమ్మెల్యే వెల్లడించినట్లు ఛార్జిషీట్‌లో సిట్ వెల్లడించింది. తమ దర్యాప్తులో సుమారు 120 సాక్షులను ప్రశ్నించామని, సుదీర్ఘ వాంగ్మూలాలు సేకరించినట్లు వెల్లడించింది.

పదేపదే అత్యాచారంకింద సెక్షన్ 376(2)ఎన్, బెదిరింపులు 506, ఆమోదనీయం కాని లైంగిక వైఖరి 354(ఎ)(1), నేరపూరితంగా ఒత్తిడి లొంగుబాటు 354(బి),354(సి),ఐటి చట్టం పరిధిలోని పలు సెక్షన్ల కింద కేసులునమోదు చేసినట్లు ఛార్జిషీటులో పొందుపరిచారు. ఇదిలా ఉంటే ప్రజ్వల్‌రేవణ్ణ బెయిల్ పిటిషన్‌పై ఈనెల 19న కర్ణాటక హైకోర్టు విచారణచేయనున్నది.

## ఆధార్ అప్‌డేషన్‌కు మరో మూడునెలలు గడువు పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్‌చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ముగుస్తున్నవేళ మరోమారు ఈ గడువును పొడిగించారు. ఆధార్ జారీ సంస్థ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) ఒక ప్రకటనచేస్తూ 2024 డిసెంబరు 14వరకూ పెంచుతున్నట్లు తెలిపింది. దీనితో ఆధార్ కార్డులో చిరునామాల మార్పులు చేసుకోవాలనుకునేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్‌చేసుకోవచ్చు. ప్రతి పదేళ్లకోసారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్‌చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం ఆయా రుజువుపత్రాలు అందించాలి. ఉచిత సేవలు మై ఆధార్ పోర్టల్‌ద్వారా మాత్రమే లభిస్తాయి. పేరు, పుట్టినతేదీ,చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిసాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో 50 రూపాయలు చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు. ముందు ఆధార్ వెబ్‌సైట్‌లో ఆధార్‌నెంబరుతో లాగిన్ అయిన తర్వాత రిజిస్టరు అయిన మొబైల్ నంబరుకు ఒటిపివస్తుంది. ఆ తర్వాత క్లిక్‌చేస్తే వివరాలన్నీ స్క్రీన్‌పైకి వస్తాయి. వివరాల్లో సవరణ ఉంటే చేసుకుని ఉన్న వివరాలను మరోసారి పరిశీలించుకుని నెక్ట్స్‌పై క్లిక్‌చేయాలి. తర్వాత డ్రాప్‌డౌన్ లిస్ట్‌లో డాక్యుమెంట్లు ఎంచుకోవాలి. డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీలను అప్‌లోడ్‌చేసి సబ్మిట్‌పై క్లిక్‌చేయాలి. 14 అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నంబరు వస్తుంది. దీనిద్వారా అప్‌డేట్ స్టేటస్ ఎక్కడివరకూ వచ్చిందో ఎప్పటికప్పుడు చెక్‌చేసుకోవచ్చు.

## అణ్వాయుధాల తయారీ పెంపునకు కిమ్ ఆదేశం

**ప్యాంగాంగ్(ఉ.కొరియా), సెప్టెంబరు 14:** నిత్యం క్షిపణులు శక్తివంతమైన బాంబుల పరీక్షలతో కవ్వించే ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ మరోసారి వార్తల్లోకి వచ్చారు. అణ్వాయుధాల తయారీలో కీలకమైన యురేనియం శుద్ధికేంద్రాన్ని సందర్శించి శత్రుదేశాలపై మరింత ఒత్తిడిపెంచే ప్రయత్నంచేసారు. ఆ కేంద్రానికి కిమ్ వెళ్లిన చిత్రాలను శాస్త్రవేత్తలతో ఆయన మాట్లాడుతున్న దృశ్యాలను ఉత్తరకొరియా అధికారిక మీడియా వెల్లడించింది. అణ్వాయుధాల ఉత్పత్తి కార్యకలాపాలగురించి కిమ్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయుధాల సంఖ్యను భారీగా పెంచడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యురేనియం శుద్ధి కేంద్రం సాంకేతికసు ఆమర్థ్యం పట్ల కిమ్ సంతృప్తి వ్యక్తంచేసారని మీడియా సంస్థ వివరించింది. ఈ కేంద్రానికి సంబంధించి చాలా ఏళ్లుగా గోప్యత పాటించిన ఉత్తరకొరియా కొత్తగా ఆచిత్రాలు బయటపడటంపై సర్వత్రా ఆసక్తి పెరిగింది. శుద్ధికేంద్రం సందర్శించిన తర్వాత ఒక రాకెట్ లాంచర్‌ప్రయోగాన్ని కిమ్ వీక్షించారు. అనంతరం ప్రత్యేకదళాలు శిక్షణపొందుతున్న ప్రాంతానికి వెళ్లి వారితోగ్రూప్ ఫోటో దిగారు. ఈ క్రమంలోనే గన్‌చేతపట్టి కాల్పులు జరిపారు. యురేనియం శుద్ధికేంద్రం ఎక్కడ ఉంది. దానివద్దకు కిమ్ ఎప్పుడు వెళ్లారన్న వివరాలు సంస్థ వెల్లడించలేదు.

2010లో యోంగ్‌బ్యోన్‌లోని యురేనియం శుద్ధి కేంద్రాన్ని ఉత్తరకొరియా తొలిసారి బాహ్య ప్రపంచానికి చూపించింది. అప్పట్లో దానిని అమెరికా ప్రతినిధుల బృందం సందర్శించింది. ఇటీవలి కాలంలో యోంగ్‌బ్యోన్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌లో శుద్ధీకరణ సౌకర్యాలను మరింత విస్తరించుకున్నట్లు ఉపగ్రహ చిత్రాల ఆధారంగా తెలుస్తోంది.

# అద్దేపల్లి దాతృత్వం అందరికీ ఆదర్శం

- ఘనంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అద్దేపల్లి జయంతి
- వేడుకల్లో మంత్రి రామానాయుడు



7వ పేజీలో



ప్రభాతవార్త.. పాలకొల్లు నరసాపురం : శనివారం అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ అద్దేపల్లి



సత్యనారాయణ మూర్తి 125 జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అద్దేపల్లి చిత్రపటానికి పూల మాలలువేసి మంత్రి ఘన నివాళు లర్పించారు. కేక్ ను మంత్రి కట్ చేశారు. సేవా కార్య క్రమంలో భాగంగా 98 వ రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించగా పలువురు యువకులు రక్త దానం చేశారు. ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు,

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# శబ్దంతో యుద్ధం



- విపరీతంగా పెరిగిన శబ్ద కాలుష్యం
- ఊరేగింపుల్లో డీజే శబ్దాల పైపరీత్యం
- అతి శబ్దం... అనర్థాలకు మూలం
- పోటాపోటీగా గణేష్ ఉత్సవ డీజే శబ్దాలు
- 80 డెసిబుల్స్ దాటితే అత్యంత ప్రమాదకరం
- గుండె పోటుకు గురయ్యే అవకాశాలున్నాయంటున్న వైద్యులు



**తణుకు (ప్రభాత వార్త):**
డాక్టర్ గారు...రెండు రోజుల నుంచి సరిగా వినిపించడం లేదు. గుయ్ అన్న శబ్దం వస్తోంది. ఎవరైనా గట్టిగా చెబితేగానీ వినపడడం లేదు. ఏమైందో అర్థం కావడం లేదు. వినాయకుడు నిమజ్జనం రోజునుంచి ఇదే పరిస్థితి అంటూ వేల్పూరు ప్రాంతానికి చెందిన ఓ యువకుడు రెండు రోజుల క్రితం తణుకు ఈఎన్‌టీ వైద్యుడిని సంప్రతించాడు. వినాయక చవితి ఉత్సవాలు జరుగుతుండగా సుమారు 10 మందికిపైగా యువకులు చెవి నొప్పి అంటూ వచ్చారు. వినపడడం లేదన్నారు. వారికి పరీక్షలు నిర్వహించగా కొందరికి కర్ణభేరి రంధ్రం పడినట్టు తేలింది. మరికొందరికి ఆడిటరీ నరం దెబ్బతినడం వల్ల సడన్ హియరింగ్ లాస్ ఏర్పడినట్టు తేలిందని నగరంలోని ఒక ఈఎన్‌టీ వైద్య నిపుణుడు తెలిపారు. భారీ శబ్దాలు ప్రమాదకరమనడానికి ఇవి ఉదాహరణలు మాత్రమే. పెళ్లిళ్లు, పండగల సమయంలో పరిధికి మించిన శబ్దం వింటూ ఎంతోమంది చేతులారా సమస్యను కొనితెచ్చుకుంటున్నారు. మహారాష్ట్రలో నాగపూర్ కొద్దిరోజులకిందట డీజే సౌండ్స్ మోత భరించలేక వధువు గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆలాగే గతవారంలో డీజే శబ్దానికి గోడకూలి పదుల్లో జనాలు ప్రమాదానికి గురికావడం చూశాము. ఈ పరిస్థితి అధికంగా వినాయక చవితి, దీపావళి పండుగల్లో వెలువడే విపరీత శబ్దాలు కారణం కావడం గమనార్హం. తెలుగు రాష్ట్రాల్లో భక్తుల్లో సైతం రాజకీయ పార్టీల వారీగా, వర్గాల వారీగా వారిలో వారికీ పోటీ తత్వం పెరిగిపోయి ఒకరినిమించి ఒకరు విపరీత ధోరణులు అవలంభించడంతో ఉత్సవాలు భారీగా నిర్వహిస్తూ వారి ఉనికిని కాపాడుకోవడం కోసం కొందరు, ఆధిపత్యం చూపించుకోవాలనే తపన ఇలాంటి పరిణామాలకు దారితీస్తున్నాయి. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసే డీజే సౌండ్స్ వద్ద డ్యాన్సలు చేసేవారిలో పలువురు మరుసటిరోజు సమస్యను గుర్తించి తమ వద్దకు వస్తుంటారని వైద్యులు చెబుతున్నారు. అదేవిధంగా పెళ్లిళ్లకు ఏర్పాటుచేసే డీజే సౌండ్స్‌తో ఇబ్బందులు పడి కొంతమంది వస్తుంటారన్నారు. దీపావళి బాణసంచా కాల్చిన తరువాత ఎక్కువగా పిల్లలు, పెద్దలు వస్తుంటారని చెబుతున్నారు.

**80 డెసిబుల్స్ దాటితే ప్రమాదమే:**
సహజంగా శబ్ద తీవ్రతను డెసిబుల్స్‌లో కొలుస్తారు. మనం వినే శబ్దాలు 80 డెసిబుల్స్ వరకు వుంటే ఎటువంటి ఇబ్బందీ ఉండదు. 85 డెసిబుల్స్ దాటితే ప్రమాదంగా భావించాలి. 85 డెసిబుల్స్ దాటిన శబ్దాలను ఎనిమిది గంటలపాటు వింటే కొద్దిరోజుల్లోనే చెముడు వచ్చే అవకాశముంది. ప్రభుత్వం 75 డెసిబుల్స్ వరకు అనుమతి ఇస్తుంది. 88 డెసిబుల్స్ దాటి నాలుగు గంటలు వింటే అత్యంత ప్రమాదమని, 91 డెసిబుల్స్ దాటితే తీవ్రమైన ప్రమాదంగా భావించాలి. ప్రతిఒక్కరూ సాధారణంగా మాట్లాడుకునే మాటలు 20 డెసిబుల్స్, గట్టిగా మాట్లాడితే 30-40 డెసిబుల్స్‌లో ఉంటాయి. రోగుల వినికిడి సామర్థ్యాన్ని బట్టి మైల్డ్, మోడరేట్, మోడరేట్ సివియర్‌గా విభజిస్తారు.

**అతి అత్యంత ప్రమాదకరం:**
ప్రమాదకర స్థాయిలో శబ్దాలు వినడం వల్ల వినికిడి సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా పెళ్లిళ్లు, ఉత్సవాల్లో ఏర్పాటుచేసే డీజే సౌండ్స్ వల్ల యువతకు వినికిడి సమస్య పెరుగుతోంది. డీజే సౌండ్స్ 200 డెసిబుల్స్ దాటిపోతోంది. అలాగే, బాణసంచా పేలుళ్ల సమయంలో వచ్చే శబ్దం 120 నుంచి 180 డెసిబుల్స్ వరకు ఉంటోంది. వీటితోపాటు వాహనాల హారన్స్ 100 డెసిబుల్స్ వరకు చేరుకుంటున్నాయి. పరిధికి మించిన శబ్దాలను వినడం వల్ల వచ్చే సమస్యలతో నగరంలో ఈఎన్‌టీ, ఇతర వైద్యుల వద్దకు నెలకు వందలాది మంది వస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి.

**ఆరోగ్యపరంగానూ ఎన్నో సమస్యలు**
పరిధికి మించి శబ్దాలను వినడం వల్ల వినికిడి సమస్యతోపాటు ఇతర సమస్యలు వచ్చే అవకాశముంది. భారీ శబ్దాల వల్ల గుండెపోటు రావచ్చు. యాంగ్జైటీ (గుండె దడ) ఉన్నవాళ్లు డీజే శబ్దాలను వినడం వల్ల తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. వీక్‌నెస్‌తో బాధపడే వారికి కార్డియాక్ అరెస్టు కావచ్చునని నిపుణులు చెబుతున్నారు. విపరీతమైన శబ్దాలు విన్నప్పుడు గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు ముడుచుకుపోతాయి. దీనివల్ల గుండెకు రక్త సరఫరా ఆగిపోయి గుండెపోటు రావచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అలాగే నరాల సిస్టమ్ దెబ్బతినే అవకాశముందని పేర్కొంటున్నారు. చెవిలో వుండే కాక్లియా అనే భాగం శబ్ద తరంగాలను మెదడుకు చేరుస్తుంది. పరిధికి మించిన శబ్దాలను వినడం వల్ల కాక్లియాలో వుండే నరాలు ఒత్తిడికి గుర్రై డ్యామేజీ అయి వినికిడి కోల్పోయే ప్రమాదం ఉంది. పెద్ద శబ్దాలు వినడం వల్ల కొందరికి కళ్లు తిరగడం, వాంతులు కావడం, తలనొప్పి, చిరాకు రావడం జరుగుతుంది. ఇంకా గర్భిణుల్లో అధిక శబ్దాలు అబార్షన్‌కు కారణమవుతాయని ఈఎన్‌టీ వైద్య నిపుణురాలు డాక్టర్ ఎం జ్యోతి,

## ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ అధ్వర్యంలో జాబ్ మేళా
## 566 మంది ఎంపిక నియామక పత్రాలు



**ఏలూరు: సెప్టెంబర్ 14 : ప్రభాతవార్త :**
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా యంపి పుట్టా మహేష్ కుమార్ మరో ముందడుగు వేశి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారు జాబ్ మేళా ను ఏలూరులో గిరిజన భవన్ లో నిర్వహించారు. 1226 మంది హాజరుకాగా 566 మంది ఎంపికైనారు. ఎంపికైన వారికి యంపి పుట్టా మహేష్ కుమార్ నియామకపత్రాలు అందచేశారు. ముందుగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గారు జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళా ను ప్రారంభించారు. అనంతరం జాబ్ మేళాను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న యువతీ యువకుల కోసం వారి నైపుణ్యాల ప్రకారం ఈరోజున 11 కంపెనీలు వచ్చాయన్నారు. నైపుణ్యం లేని అభ్యర్థుల వలన కంపెనీలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తమపై ఉందని ఎంపీ అన్నారు. స్కిల్స్ నేర్చుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పై ఉందన్నారు. కంపెనీలు లాభాల కోసం పనిచేస్తాయి నైపుణ్యం గల యువత కోసం చూస్తున్నాయి. వచ్చే రోజుల్లో మరిన్ని కంపెనీలు తెస్తాము. రెజ్యూమ్ లు పంపినంత మాత్రాన ఉద్యోగాలు రావు సంబంధిత విధాగం లో నైపుణ్యత పెంచుకోవాలన్నారు. వచ్చే రోజుల్లో పెద్ద ఐటి కంపెనీలు తీసుకువస్తామన్నారు. అందరికీ ఉద్యోగాల కల్పనే తన ధ్యేయమన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు కు పెద్దఎత్తున పరిశ్రమలు తెస్తానన్నారు. స్కిల్ సెన్సెస్ చేయిస్తానన్నారు. స్కిల్ ఇంక్యుబేషన్ సెంటర్ తీసుకువస్తానన్నారు. . ప్రతి ఒక్కరికి కూడా ఉద్యోగాలు వచ్చే వరకు స్థానిక యువతీ యువకులకు ఒక అన్నగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాట్రు బాలు,మాగంటి హేమసుందర్,ముమ్మిడి చింతయ్య, నందిగం బాబి,కరణం పెద్దిరాజు,దాసరి అంజనేయులుస్థానిక కూటమి నాయకులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఊహించిన దానికి మించి వేలాదిగా ఉద్యోగాల కోసం తరలి వచ్చారు.

## చెక్ బౌన్స్ కేసులో రూ 5.5 కోట్లు - ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో
# 2500 కేసులు రాజీ

**ఏలూరు ప్రభాతవార్త :**
ఏలూరు కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించినజాతీయ లోక్ అదాలత్ నందు ఏలూరులోని ప్రముఖ వాణిజ్య సంస్థల మధ్య ఉన్న చెక్ బౌన్స్ కేసు నందు 5 కోట్ల 50 లక్షల రూపాయలకు రాజీ చేయడం జరిగింది, గత 17 సంవత్సరముల నుండి పెండింగ్లో ఉన్న భూ సేకరణకు సంబంధించిన రెండు కేసులను పరిష్కరించడంతోపాటు ఒక వాహన ప్రమాద బీమా కేసుల్లో 50 లక్షల రూపాయలను పరిహారముగా బాదితలకు ఇవ్వటం జరిగింది. వీటితోపాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్ లో రాత్రి 8 గంటలకు వరకు అందిన సమాచారం ప్రకారం 2466 రాజీ చేయడం జరిగిందని వీటిలో 2149 క్రిమినల్ కేసులు, 193 సివిల్ కేసులు, 124 వాహన ప్రమాద భీమా కేసులు ఇవి కాక 130 ప్రీలిటిగేషన్ కేసులను రాజీ చేయడం జరిగింది.

# జాతీయ లోక్ అదాలత్ లో 134. కేసులు పరిష్కారం
## - అందరి కృషితో మంచి ఫలితం - న్యాయమూర్తి పి. విజయ దుర్గ



**నరసాపురం ప్రభాతవార్త :**
శనివారం స్థానిక కోర్ట్ ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 134 కేసులు పరిష్కరించినట్లు నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు 10వ అదనపు జిల్లా జడ్జి పి. విజయ దుర్గ తెలిపారు. ప్రింటింగ్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రభావం, వల్లనే అయా కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ చేయడం జరిగిందన్నారు. మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు ఇంతకుముందులా ఏలూరు జిల్లా కోర్ట్ కి వెళ్లకుండా ఇక్కడ నుండే మైక్రోసాఫ్ట్ టీమ్ యాప్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో మాట్లాడి రాజీ చేసుకోవడం విశేషం. ప్యానల్ లాయర్స్ పారా లీగల్ వాలంటీర్లు, మీడియా సహకరించడం వల్లనే ఈ సారి ఎక్కువ కేసులు రాజీ చేసినట్లు తెలిపారు. ఈ అదాలత్ లో సివిల్ కేసులు... 28, ఎం. వి. ఒ.పి కేసులు. 4, కుటుంబ తగాదాలు. 3, నర్సాపురం టౌన్, రూరల్, మొగల్తూరు, యలమంచిలి పోలీస్ స్టేషన్ లకు సంభందించిన క్రిమినల్ కేసులు -80 ,చెక్ బౌన్స్ కేసులు - 10 బిఎస్ఎన్ఎల్ -3 కేసులు , బరోడా బ్యాంక్ కేసులు.. 6. మొత్తం.. 134 కేసులను ఉభయ పార్టీల కోరిక మేరకు రాజి చేసినట్లు 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ పత్రికలకు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను 4 బెంచ్ లుగా ఏర్పాటుచేశారు. బెంచ్ అధికారులుగా న్యాయమూర్తులు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి. గంగ రాజు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్. వరలక్ష్మి, 1వ అ.సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె. శ్రీనివాస్ , మరియు సభ్యులుగా కె దుర్గా భవాని, వి. నాగేశ్వర రావు, ఐ. జాన్ కేనడి, డి. సుభాష్ బాబు,బెంచ్ సభ్యులుగా వ్యవహరించారు. సీనియర్ న్యాయవాది కె. స్వామి నాయుడు కక్షిదారులకు వెజ్ బిర్యానీ పంపిణీ చేసినారు. పోలీస్ అధికారులు మరియు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## ప్రతి మండలంలోనూ పశు వైద్య శిబిరం
## సమాచార శాఖ మంత్రి వెల్లడి



**అగిరిపల్లి, సెప్టెంబర్, 14: ప్రభాతవార్త :**
జిల్లాలో ప్రతి మండలాలలోనూ పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు ఆగిరిపల్లి మండలం సీతారామపురం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరన్ని మంత్రి పరిశీలించి, గొర్రెలు, మేకల దాణాను వాటి పెంపకందారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వరదల కారణంగా పశువులకు ఎటువంటి అంటూ అంటువ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి మండలంలోనూ ప్రత్యేక పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, పశువులకు చికిత్స అందించాలన్నారు. గొర్రెలు మేకలకు నట్టల మందులు, పశువులకు వాక్సినేషన్ అందించాలన్నారు. భారీ వర్షాలు వరదల కారణంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. వరదలలో పశువులను కోల్పోయినవారికీ నిబంధనలను అనుసరించి బీమా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీమా పొందేందుకు అవసరమైన విధానాన్ని వారికి తెలియజేయాలని మంత్రి పార్థసారథి పశు సంవర్ధక శాఖా అధికారులను ఆదేశించారు. అనంతరం పశువైద్య శిబిరంలో పశువులకు అందిస్తున్న వైద్య సేవలను మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# మావుళ్ళమ్మకు బంగారం



**భీమవరం సెప్టెంబర్ 14 ప్రభతవార్త :**
శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి నరసరావు పేటకు చెందిన కె జగన్మోహన్ రెడ్డి 8 గ్రాముల బంగారం మరియు డి విశ్వేశ్వరావు 2 గ్రాముల బంగారం అమ్మవారికి విరాళంగా అందచేసిసారు. వీరికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు కొప్పేశ్వరరావు పూజలు నిర్వహించారు..ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదాలు అందించారు.

# మానసిక ప్రశాంతతో జీవించడానికి జాతీయ లోక్ అధాలత్ దోహదం...
## - న్యాయ విజ్ఞాన సదస్సులో డిఎల్ఎస్ఎ కె. రత్నప్రసాద్ వెల్లడి...



**ఏలూరు, సెప్టెంబరు, 14: ప్రభాతవార్త :**
సామరస్య దోరణిలో సమస్యలను పరిష్కరించుకొని మానసిక ప్రశాంతతో జీవించడానికి జాతీయ లోక్ అధాలత్ ఎంతగానో దోహదపడుతుందని జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లాకోర్టులోని న్యాయ సేవాసదన్ భవనంలో జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమానికి ముందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ ఇతర న్యాయమూర్తులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా కోర్టులో జాతీయ లోక్ అధాలత్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుకోకుండా పరిస్థితుల ప్రభావం వల్ల కోర్టు కేసుల్లో ఉన్న కక్షిదారులు కేసుల నుండి విముక్తి పొంది సంతోషంతో జీవించడానికి జాతీయం లోక్ అధాలత్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అలాగే ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఐ. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేయకుండా లోక్ అధాలత్ ద్వారా కేసుల నుండి విముక్తి పొందాలని అన్నారు. అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కె.కె.వి బుల్లి కృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించిన రెండవ జాతీయ లోక్ అధాలత్ లో కేసుల రాజీ పరిష్కారంలో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే 5వ స్థానం సాధించిందని ఈ రోజు జరుగుతున్న జాతీయ లోక్ అధాలత్ లో దీనికంటే ఇంకా ముందుస్థానం సాధించాలని అన్నారు. బార్ అసోషియేషన్ అధ్యక్షులు కోనే సీతారాం మాట్లాడుతూ రాజీ పడటం అంటే ప్రశాంతతను కొనితెచ్చుకొనుటయే నన్నారు. లోక్ అధాలత్ లో ఇరుపార్టీల వారు రాజీ పడటం వల్ల ఇద్దరూ గెలిచినట్టేనని తెలిపారు. ప్రభుత్వ న్యాయవాది బి.జె రెడ్డి మాట్లాడుతూ జాతీయ లోక్ అధాలత్ కేసుల పరిష్కారంలో జిల్లా మొదటి స్థానం సాధించాలని అన్నారు. న్యాయవాది టి. సుబ్బారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కక్షిదారులు వినియోగించుకోవాలని 1995 లో జాతీయ లోక్ అధాలత్ ఏర్పాటుచేసి అనేక కేసులు రాజీ చేసి కేసుల నుండి విముక్తి పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎస్. వాసుదేవ్, స్పెషల్ జడ్జి ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ యం.డి. అబుతాలిబ్ పర్వీజ్ షేక్ , సిఐ డిసిఆర్బి సుబ్బారావు, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు వై.ఎన్ కళాశాల వితరణ






**ప్రభాతవార్త నరసాపురం:**
స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల సామాజిక సేవా కేంద్రం, వశిష్ట స్కూల్ మరియు నర్సాపురం రాయల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు 600 మందికి ఒక దుప్పటి, ఒక పల్లి చెక్కి ప్యాకెట్ ఒక మరమరాలు ఉండ ప్యాకెట్ పంపిణీ చేశారు. విజయవాడ సింగ్ నగర్ లోని రాజేశ్వరి పేట నందు ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కళాశాల సెక్రటేరియట్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు పంపిణీ సరుకుల వ్యానును జెండా ఊపి సాగనంపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చింతపల్లి కనకారావు, సామాజిక సేవా కేంద్ర సమన్వయకర్త బి ఎన్ ఎస్ వి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆఫీసర్ చింత సోమేశ్వరి, వశిష్ట స్కూల్ ఉపాధ్యాయులు ఫణి, రాయల్ క్లబ్ సభ్యులు గణేశ్వరరావు, నళిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్డీఓ అంబరీష్ను సత్కరించిన సూర్యా

### - శ్రీ సూర్య కళాశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుక



ప్రభాతవార్తనర్సాపురం : నరసాపురం శ్రీ సూర్య జూనియర్ కళాశాలలో టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి, సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని శనివారం (14-9-2024) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపురం ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ గారు, తణుకు ప్రగతికళాశాల కరెస్పాండంట్ రాజా , ఆది కవి నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు టి. సత్యనారాయన పేరాల మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజనల్ఆఫీసర్ అచ్యుత్ అంబరీష్ మాట్లాడుతూ " విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడకాన్ని తగ్గించాలని, ఆ సమయాన్ని విద్యకు కేటాయించి, ఉన్నత లక్ష్యం చేరాలని" విద్యార్థులకు సూచించారు. ప్రగతి కళాశాల కరెస్పాండంట్ రాజా మాట్లాడుతూ " ప్రతి ఉదయం అమ్మ పాదాలకు నమస్కరించడం, తల్లిదండ్రులను గౌరవించడం చేసిన, ఏ విద్యార్థి జీవితంలో ఓడిపోయినట్టు తాను చూడలేదని, మీరు అలానే చేసి, గొప్పగా జీవితంలో స్థిరపడాలని కోరుకుంటున్నాను" అని తెలియజేశారు. తెలుగు ఆచార్యులు టి. సత్యనారాయణ మాట్లాడుతూ " విద్యార్థి జీవితంలో తల్లిదండ్రులు, గురువులే నిజమైన హీరోలని, వారిని గౌరవిస్తూ ఇరవై సంవత్సరాలు శ్రద్ధగా చదువుకుంటే, అరవై సంవత్సరాలు గౌరవంగా జీవించవచ్చని" తెలిపారు. పేరాల మోహన్ మాట్లాడుతూ " తల్లిదండ్రులను గురువులను గౌరవిస్తూ చదివిన చదువే, విద్యార్థిని ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తుందని, అలా క్రమశిక్షణ అలవరుచుకోవాలని" సూచించారు. 2023-24 విద్యా సంవత్సరంలో శ్రీ సూర్య కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను వీరి సమక్షంలో ప్రత్యేకంగా సన్మానించారు. కళాశాల అధ్యాపకులను, మేనేజ్మెంట్ మరియు విద్యార్థినీ విద్యార్థులు అత్యంత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ ,డాక్టర్ కుమార్, డాక్టర్ ఫాజిల్ , డాక్టర్ జానకి రామ్, డాక్టర్ ఆర్. సతీష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యు. లక్ష్మీ కాంత్, డిగ్రీ ప్రిన్సిపల్ పి.పుల్లారావు , డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపాల్ శ్రీ టి. కృష్ణ గుప్తా, అకడమిక్ అడ్వైసర్ శ్రీ బోయి రామచంద్రారెడ్డి , కడలి త్రిమూర్తులు , బి. రాజేంద్ర ప్రసాద్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## మద్ది ఆంజనేయస్వామి క్షేత్రంలో ఘనంగా మూడవరోజు పవిత్ర ఉత్సవాలు

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : గురవాయిగూడెం గ్రామములో వేంచేసియున్న శ్రీ మద్ది ఆంజనేయస్వామి దేవస్థానము నందు మూడవ రోజు శ్రీ స్వామి వారి పవిత్రోత్సవాల లో భాగంగా ఈ రోజు విష్వక్సేన పూజ, పుణ్యహావాచనం,సప్త కలశస్నపన, పవిత్ర ఆరోహణ, శాంతి హెూమములు, చతుర్వేద ద్యాయనం నీరాజన మంత్ర పుష్పములు జరిగినవి. సాయంత్రం గం.06.00 లకు విష్వక్సేన పూజ, పుణ్యహావాచనం, మాహా శాంతి హెూమములు, చతుర్వేద ద్యాయనం నీరాజన మంత్ర పుష్పములు జరుగునని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలియజేసినారు.రేపటి కార్యక్రమములు రేపు అనగా ది.15.09.2024 వ తేదీ ఉదయం గం.06.00 ల నుండి పవిత్ర విసర్జన, మాహాపూర్ణాహుతి, దీక్షా విరమణ, మహదాశీర్వచనం, పండిత సత్కారములు జరుపబడును. అనంతరం మద్యాహ్నం గం.03.00 ల నుండి శ్రీ స్వామి వారి గర్భాలయ దర్శనం పునఃప్రారంభించబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలియజేసినారు.



## సంఘటిత భావానికి క్రీడలు అవసరం

ఆగిరిపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు ఆధ్వర్యంలో మండల స్థాయి బాలబాలికల అండర్ 14 మరియు అండర్ 17 స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ ఆగిరిపల్లి మండలం జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ సెలక్షన్స్ కు మండలంలోని అన్ని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల నుంచి షుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిలు గా ఆగిరిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పులి పుష్పలత, మండల విద్యాశాఖ అధికారి 2 ఆనంద్ కుమార్, ఈదులగూడెం ప్రధానోపాధ్యాయులు తాడి ప్రసాద్ లు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత మాట్లాడుతూ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం చెడు వ్యసనాల నుండి దారి మళ్లింపు కలిగించే ఈ యొక్క ఆటలు ఎంతో ఉపయోగకరం అని అన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు నూజివీడు నియోజకవర్గ స్థాయిలో జరగబోయే పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.

## బేటి పడావో బేటి బచావో కార్యక్రమం



పోడూరు, సెప్టెంబర్-14, ప్రభాతవార్త: మండలంలోని పెనుమదం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పీతల రాజమణి మాట్లాడుతూ విద్యార్థినులు మంచి స్పర్శ-చెడుస్పర్శ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కిశోర బాలికలు బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలు, వీటిని అరికట్టాల్సిన ఆవశ్యకతపై, చట్టపరంగా తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సురేష్ బాబు, సిహెచ్ఓ వీరమ్మ, ఏఎన్ఎం సుబ్బాయమ్మ, అంగన్వాడీ మరియు పాఠశాల సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## మద్ది సొసైటీ తృతీయ వార్షికోత్సవం



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : పట్టణంలోని కాలేజ్ రోడ్ లోని శ్రీ మద్ది ఆంజనేయ మ్యూచువల్లి ఎయిడెడ్ కో -ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కార్యాలయంలో తృతీయ మహాజనసభ శనివారం ఉదయం జరిగింది.సమావేశంలో పాల్గొన్న ఖాతాదారుల సమక్షంలో 2023-24 ఆర్థిక సంవత్సర లావాదేవీలతో కూడిన ఆడిట్ రిపోర్ట్ ను శ్రీ మద్ది ఆంజనేయ మాక్స్ డైరెక్టర్ బండారు సత్యనారాయణ ప్రవేశపెట్టారు.సమావేశం ఈ అంశాన్ని ఏకగ్రీవంగా ఆమోదించగా డైరెక్టర్ దాకారపు కృష్ణ మూడు సంవత్సరాలుగా లాభాలతో ప్రయాణిస్తున్న మాక్స్ ప్రస్థానాన్ని వివరించారు.సమావేశంలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు.కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ వ్యవస్థీకృత విజయంలో మాక్స్ యాజమాన్యం సమన్వయం,పారదర్శక విధానాలు ప్రధాన భూమిక వహించాయని అభినందించారు.డైరెక్టర్ లు దాకారపు నరసింహామూర్తి, దూబగుంట్ల బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చింతలపూడి శాసనసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసిన జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు . ప్రభాతవార్త:



## భారీ అన్న సమారాధన



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: గణపతి నవరాత్రులను పురస్కరించుకొని గ్రామంలోని సొసైటీ పెట్రోల్ బంక్ వద్ద ఏర్పాటుచేసిన గణపతిని మండపము వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం నిర్వహించారు. వివిధ రుచికరమైన పిండి వంటకాలతో 3వేల మంది భక్తులకు అన్న సమారాధన నిర్వహించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ఆర్చి గేటు వద్ద, స్టేట్ బ్యాంక్ కూడలిలో ఏర్పాటుచేసిన గణనాధుని నిమజ్జన కార్యక్రమాన్ని రకరకాల నృత్యాలు వివిధ దేవతామూర్తులు అలంకరణలతో డిజె సౌండ్ సిస్టంతో కుర్ర కారు జై గణేష్ మహారాజ్ కి గణపతి పప్పా మోరియా కేరింతలతో గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు.అలాగే ఆర్చ్ గేటు వద్ద గణనాధుని పూజలు అందుకున్న లడ్డు లాటరీ సిస్టంలో తీయగా దొరసానిపాడు గ్రామానికి చెందిన చిట్టిబొమ్మ దేవి వరప్రసాద్ లక్కీ డ్రా లో గెలుపొందారు.

## గుమ్ములూరులో పౌష్టికాహార మాసోత్సవాలు



పోడూరు, సెప్టెంబర్-13, ప్రభాతవార్త: మండలంలోని గుమ్ములూరు బండారి వారి చెరువు, వెలగలమ్మ చెరువు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు కె మోహన రాణి, ఎం ఎన్ పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు తీసుకునే ఆహారంలో పాలు, గుడ్లు, పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు ఉండాలన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు చిరుధాన్యాలు, మునగాకు తీసుకోవడం వల్ల రక్తహీనత నుండి బయటపడొచ్చు అన్నారు. అంగన్వాడీ కేంద్రం ఇచ్చే బాలామృతాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వీరమ్మ, ఏఎన్ఎం విమల, అంగన్వాడి టీచర్స్ కే అరుణ, ప్రిస్కిల్లా, శ్రీరంగ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పారిజాత గిరి కి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి బంగారు నామం బహుకరణ

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: ఉత్తరం వైపు ఏడుకొండల లో ఆరో కొండపై పారిజాత వృక్షాలలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారు ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో వేకువ జామున ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ తోమాల సేవ ఆరాధన తీర్థ ప్రసాద గోష్టి బాల భోగ నివేదన అనంతరం భక్తులకి దర్శమిచ్చారు ఈరోజు శనివారం కావడంతో భక్తులు జిల్లా నలుమూల నుండి వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అష్టోత్తర పూజలు జరిపించుకుని స్వామివారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు శ్రీ అబ్బిన దత్తాత్రేయగారు శ్రీమతి సత్యవతి గారి కుటుంబ సభ్యులు శ్రీ స్వామివారికి బంగారు నామం బహుకరించినారు సుమారు 60,000/రూ కలదు అని తెలియజేశారు. ప్రతి శనివారం దాతల సహకారం తో ఉచిత అన్న ప్రసార వితరణ అత్యంత వైభవం జరిపించబడుతుంది. ఈ రోజు ఈ ఉచిత అన్న ప్రసాద దాతలుగా జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు 1 బండారు సత్యనారాయణ, 2 యీడుపు గంటి వెంకట సుబ్బారావు, గంగన్నగూడెం వాస్తవ్యులు 3 కోనేటి హనుమంతరావు, దర్భ గూడెం వాస్తవ్యులు దాతలుగా వ్యవహరించారు, అలాగే అన్నదాతలకు ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్, ఆచార్యులు రాఘవాచార్యులు స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలు స్వామివారి వేద ఆశీస్సులతో సన్మానించారు అని ఆలయ కార్య నిర్వహణ అధికారి మానికల రాంబాబు తెలియజేశారు.

## నూజివీడు పట్టణ సిఐగా సత్య శ్రీనివాస్



నూజివీడు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: నూజివీడు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సత్య శ్రీనివాస్ శనివారం నూతన బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా శ్రీ సత్య శ్రీనివాస్ ని నూజివీడు నియోజకవర్గం జనసేన పార్టీ తరఫున మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించడం జరిగింది. వారితో కాసేపు మాట్లాడి శుభాకాంక్షలు తెలియచేసిన నూజివీడు జనసేన పార్టీ నాయకులు తోట వెంకట్రావు,పాశం నాగబాబు, బొబ్బిలి శ్రీకాంత్, గొంగడాఉ మామహేశ్వరరావు, షేక్ ఇమ్రాన్ ,గొల్లపల్లి శ్రీకాంత్, బళ్ళ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయం చేసిన వేంపాడు గ్రామ టీడీపీ పార్టీ



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలం లోని వేంపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబం సభ్యులు 25000 వేల రూపాయలు విరాళం గా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ కు అందచేశారు,వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసిన మండల అధ్యక్షులు.

## ఆగిరిపల్లిఎస్సైగా శుభ శేఖర్



ఆగిరిపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాత వార్త.: స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐగా కే. శుభ శేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సురేంద్రబాబు ను (వి ఆర్) కు బదిలీ అయ్యారు. పెదపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా పని చేస్తున్న శుభ శేఖర్ సాధారణ బదిలీలో భాగంగా జిల్లా ఎస్పీ ఆగిరిపల్లి స్టేషన్కు బదిలీ చేశారు. శనివారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టిన అనంతరం,ఎస్సై ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలుసుకునేందుకు వెళ్లారు.

## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### - రాష్ట్ర మంత్రి పార్థసారథి

### -గణేష్ కు ప్రత్యేక పూజలు



నూజివీడు,సెప్టెంబరు14 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర గృహనిర్మాణ , సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూజివీడు మండలం మీర్జాపురం గ్రామం , నూజివీడు పట్టణంలో ఆర్, ఆర్, పేట, మొగల్ చెరువు ప్రాంతం గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన గణేష్ కు గత 8 రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ సభ్యులు, లడ్డూ వేలం పాట వేయగా వచ్చిన నగదును విజయవాడ వరద బాధితులకు సహాయార్థం వెచ్చించనట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు. భారీవర్షాలు,వరదల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలతో వినాయక చవితి నవరాత్రుల పండుగ సంబరాలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పి,సాంబశివరావు,తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు తదితరులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## అద్దేపల్లి దాతృత్వం అందరికీ ఆదర్శం

విద్యాదాత, నిస్వార్ధ ప్రజా సేవకులు అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి పోరాట స్ఫూర్తి, దాతృత్వ సేవలు, త్యాగాలు నేటి భావితరాలతో పాటు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆ స్ఫూర్తిని తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతి వేడుకలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరం పొడవునా ప్రతినెలా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.పాలకొల్లులో ఆనాడు కళాశాలల ఏర్పాటుకు తన దగ్గర డబ్బులు సమకూరక పోతే స్వంత మిల్లును అమ్మి కళాశాలను ఏర్పాటు చేసిన మహెూన్నత వ్యక్తి అని అన్నారు. విద్య దాతగా లక్షాలాది మందికి అద్దేపల్లి ఆనాడే విద్యను అందించారన్నారు. 2024 మూడవసారి నియోజకవర్గ ప్రజలు మంచి మనసుతో మంచి మెజార్టీతో శాసనసభకు పంపారని, రాష్ట్ర మంత్రిగా అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కల్పించారన్నారు. మూడు కార్యక్రమాలు నా చేతులు మీదుగా జరుపుకునుట అదృష్టంగా భావిస్తున్నాని మంత్రి తెలిపారు. స్వాతంత్రం ఉద్యమ స్ఫూర్తిని ఆనాడు ప్రజల్లో కలిగించేందుకు పాలకొల్లు వచ్చిన గాంధీజీ ఆయన ఇంట బసచేసారని మంత్రి గుర్తు చేసారు. బ్రిటిష్ పాలనలో పాలకొల్లు పురపాలక సంఘం చైర్మన్ పనిచేశారని, వారికి వ్యతిరేకంగా కౌన్సిల్ సమావేశం నిర్వహించిన ధైర్యవంతుడని, ప్రజాభివృద్ధికి పాటుపడిన ప్రజా నాయకుడని అన్నారు. పాలకొల్లు మొదటి శాసన సభ్యునిగా విలువలు కల రాజకీయాలు చేసి, ప్రజా సేవ అంటే ఏమిటో ప్రజలకు చూపించారని మంత్రి తెలిపారు. కళాశాలలో గదులు చాలక ఒకే గదిలో రెండు క్లాసులు బోధించుట అధ్యాపకుడిగా పనిచేసిన నాకు ఆ భాధలు తెలుసునన్నారు. అదనపు క్లాసు రూమ్ లు ఏర్పాటు, కళాశాల సుందరీకరణ కోసం, కార్పొరేటు కళాశాల దీటుగా కళాశాలను తీర్చిదిద్దుతానని మంత్రి అన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదని, దాతల నుండి సేకరించిన రక్త ద్వారా ప్లాస్మా, ప్లేట్లెట్స్, రక్తం మూడు విభాలుగా విభజించి మరో ముగ్గురికీ ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు. 18 సంవత్సరాలు నుండి 55 ఏళ్ల లోపు ఉన్నవారు రక్తదానానికి అర్హులని, స్వచ్ఛందంగా రక్తదానం ఇచ్చుటకు ముందుకు రావాలన్నారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు రెండు నెలలు ఒకసారి రక్తాన్ని ఇవ్వవచ్చునని, ఇది ఒక మహా పుణ్య కార్యక్రమాన్ని మంత్రి తెలిపారు. కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి విగ్రహాన్ని, కళాశాల అధ్యాపకులు ఏర్పాటు చేసి సరస్వతి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు.శ్రీ క్షీరపురి అన్నదాన సమాజం సత్రం ఆధ్వర్యంలో 279 మంది విద్యార్థిని,విద్యార్థులకు నోటు పుస్తకాలు,100 మంది విద్యార్థులకు యూనిఫామ్స్ ను మంత్రి అందజేశారు.ఆర్యవైశ్య ప్రముఖులు 11 మందికి శాలువా, జ్ఞాపిక, గజమాలను వేసి మంత్రి నిమ్మల రామానాయుడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్,మాజీ శాసనసభ్యులు బంగారు ఉషారాణి, కళాశాల ప్రిన్సిపాల్ వి.కె.మల్లేశ్వరరావు, నాయకులు జివీ, పెచ్చేటి బాబు, మామిడి శెట్టి పెద్దిరాజు, ఉన్నమట్ల కబర్ధి, బోణం చినబాబు, కోడి విజయ భాస్కర్, కర్నేని రోజారమణి, కర్నేని గౌరు నాయుడు, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, మహమ్మద్ జానీ, రావూరి అప్పారావు, పాలవలస తులసీ రావు,పీతల శ్రీనివాస్, చినమిల్లి గణపతి రావు, అద్దేపల్లి కుటుంబ సభ్యులు, సమన్వయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, పట్టణ ప్రముఖులు,అధ్యాపకులు,టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రై డే డ్రై డే పాటిదాం కీటక జనిత వ్యాధులను అరికాడదాం



నిడమర్రుప్రభాతవార్త 1: నిడమర్రు మండలం చిన్న నిండ్రకొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శనివారం ఫ్రైడే డ్రైవ్ డే నిర్వహించడం వలన లార్వాను మట్టి పెట్టవచ్చు అన్నారు లార్వాను క్లస్టర్ 21 20 ల లో కనుగొని పాటిద్దాం సమిష్టి కృషితో దోమలవ్యాప్తిని అరికట్టవచ్చునీటి నిలవలు దోమలకు నిలయాలు- నీటి నిల్వలు దోమలకు నిలయాలని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వై వి.లక్ష్మణ రావు అన్నారు, పెదనిండ్రకొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంముల పరిధిలోని చిన నిండ్ర కొలను గ్రామములో ఈ రోజు జరుగుతున్న ఫ్రై డే డ్రై ఫీవర్ సర్వే,వెక్టార్ కంట్రోల్ హైజీన్ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన నిర్వహించారు, ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత వాతావరణం వలన వ్యాధులు ప్రభలతా యి అన్నారు, నీరు నిలవ ఉండే ప్రాంతంలో పెరుగుతున్న లార్వాను గుర్తించి వాటిని నిర్మూలించాలన్నారు, ప్రతివారం డ్రై డే ఫ్రైడే నిర్వహించడం వలన లార్వాను మట్టు పెట్టవచ్చు అన్నారు, లార్వాను క్లస్టర్ గృహస్తులకు చూపించే ఈ విధంగా నిర్మూలించాలో చూపించుట జరిగినది. ఈ కార్యక్రమంలోఎం.ఎల్.హెచ్.పి మౌనిక,గ్రామ ఆరోగ్య కార్యదర్శులు ర ఆశాలు శ్రీజ భారతి,లక్ష్మి మొదలగు వారు పాల్గొన్నారు


## ప్రభాతవార్తకు విలేకరులు కావలెను

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# పాస్టర్ హెూప్ ఆర్థిక సహాయంతో..,
## నిత్యవసరాలు పంపిణీ



పెనుమంట్ర, సెప్టెంబర్–14, ప్రభాతవార్త: ఆచంట మండలం వల్లూరు గ్రామ అగాపే సంఘకాపరి పాస్టర్ హెూప్ ఆర్థిక సహాయంతో సుమారు అయిదు కుటుంబాలుకు, ఒక్కో కుటుంబానికి 10 కేజీలు బియ్యం, కేజీ పంచదార, లీటర్ మంచి నూనె, కేజీ కందిపప్పు, కేజీ పంచదార ,కేజీ ఉల్లిపాయలు తదితర సరుకులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే వల్లూరు గ్రామంలో నిరుపేదలను గుర్తించి నాణ్యమైన నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకున్న సంపదలో ఎంతో కొంత ఇతరులకు సహాయపడే గుణం కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుతం అకాల వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న వారిని సహాయం చేయడానికి ముందుకు వచ్చిన పాస్టర్ హెూప్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసుమే సత్యనారాయణ, చింతపర్తి రాజేష్, బెజవాడ ఉపేంద్ర, అడపా హేమంత్ , చిల్లే రాజబాబు,కాపవరపు రామకృష్ణ, చిల్లే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానానికి దారి ఇవ్వలేదని రోడ్డుపై బైఠాయించిన బంధువులు



పాలకోడేరు ప్రభాత వార్త సెప్టెంబర్( 14 ).:పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండల కేంద్రంలో స్మశాన వాటిక రహదారి వివాదం మరల తెరపైకి వచ్చింది.. ఎస్సీ ,బీసీ, కన్వర్ట్ క్రిస్టియన్స్ స్మశాన దారి వివాదం రోడ్డుపైకి చేరింది.. స్మశానానికి తీసుకు వెళుతున్న శవంతో రోడ్లపై బైఠాయించి దారి చూపి మాకు న్యాయం చేయండి.. న్యాయం జరిగే వరకూ శవాన్ని రోడ్డు పై నుండి తీయమంటూ ధర్నాకు దిగారు.. ఈవిషయం పై గతంలో కూడా కలెక్టర్, ఆర్డీవో అధికారులు వచ్చి పరిశీలించి సర్ది చెప్పడం జరిగిందని, ఇప్పుడు అదే వివాదం మరల నెలకొంది. చివరికి పోలీసులు రంగ ప్రవేశం చేసి వారికీ సర్దిచెప్పి తాత్కాలిక పరిష్కారం తో శవాన్ని దగ్గరుండి స్మశాన రహదారి అడ్డును తొలగించి తీసుకువెళ్ళటం జరిగింది.. త్వరలో శాశ్వత పరిష్కారం ఉన్నత అధికారులతో ,ఊరు పెద్దలతో మాట్లాడి ఎవరికి ఇబ్బంది లేకుండా సమస్య పరిష్కరిస్తామని పోలీసులు తెలిపారు..

### యండగండి ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్
## చదలవాడ నాగరాణి



ఉండి. సెప్టెంబర్ 14.ప్రభాతవార్త. : ఉండి మండలంలోని యండగండి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం ఆకస్మిక సందర్శించారు. క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. బాగా చదువుకుని మంచి భవిష్యత్తుని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రామ ప్రియ ను కాలేజీలో ఏన్నీ గ్రూపులు వున్నాయి, ఎంతమంది చదువు చున్నారు అని కలెక్టర్ ప్రశ్నించారు. ఎంపిసి , సీఈసి, హెచ్ఈసి గ్రూపులు అన్ని కలిపి 105 మంది విద్యార్థులు చదువుతున్నారని కలెక్టర్ నాగరాణికి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మరింత ఎక్కువ మంది విద్యార్థులు కాలేజీలో జాయిన్ అయ్యేలా చూడాలన్నారు. క్లాస్ రూములు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కాలేజీ సందర్శన సందర్భంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్.రామ ప్రియ, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# తల్లుల పోషకాహారమే పిల్లలకు రక్ష
### ప్రగడవరం పంచాయతీలో పోషకాహార మహెూత్సవ కార్యక్రమం.



చింతలపూడి ప్రభాతవార్త : చింతలపూడి సిడిపిఓ.పి మాధవి ఆధ్వర్యంలో పోషకాహార మహెూత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ, మాధవి. మాట్లాడుతూ గర్భవతులు తీసుకునే ఆహారంపై శ్రద్ధ చూపాలని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్నామని దీన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. పోషకాహారాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. గర్భవతులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగడవరం సర్పంచ్ తోమ్ముంద్రు భూపతి లోకల్ లీడర్స్ శ్రీనివాస్ రెడ్డి. సెక్టార్ సూపర్వైజర్ కె. కమల బాయమ్మ, లీలా కుమారి, రామలక్ష్మి, ఎమ్మెస్కే, అనుష, అంగన్వాడి టీచర్లు. తల్లులు.తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో 123 కేసులు రాజీ




. అత్తిలి – సెప్టెంబర్ 14 ( ప్రభాత వార్త ):తణుకు కోర్టు ఆవరణలో.జాతీయ లోక్ అదాలత్ ను 4వ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి న్యాయమూర్తులు నిర్వహించి మొత్తం 123 కేసులు రాజీ చేసారు. సివిల్ కేసులు 25, క్రిమినల్ కేసులు 60, చెక్కు బౌన్స్ కేసులు 05, యమ్ సి కేసులు 4, టెలిఫోన్ బకాయి కేసులు 26, బ్యాంక్ బకాయి కేసులు 03 రాజీ చేసారు. సివిల్ కేసులు లో 56,45,000 రూపాయలు ఇరు పార్టీలు ఇచ్చిపుచ్చుకునేలా రాజీ చేసారు, చెక్కు బౌన్స్ కేసులో రూపాయలు 8,62,000 యిచ్చిపుచ్చుకునేలా రాజీ చేసారు, రాజీయే రాజ మార్గమని లోక్ అదాలత్ లో కేసుల రాజీ చేసుకొనుట వల్ల విలువైన సమయం,డబ్బు ఆదా అవుతుందని, కోర్టు కు కట్టిన కోర్టు ఫీస్ తిరిగి తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. డిసెంబర్ నెల రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తారని ఇప్పుడు రాజీ చేసుకోలేనివారు అప్పుడు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో న్యాయమూర్తులు సత్యవతి, 4వ అదనపు జిల్లా జడ్జి సత్యవతి, సీనియర్ సివిల్ జడ్జి కృష్ణ సత్య లత, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పి. సాయ్ రామ్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి యన్ వి రంజిత్ కుమార్, స్పెషల్ కోర్టు మెజిస్ట్రేట్ చిరంజీవి, న్యాయవాదులు,బెంచ్ మెంబెర్స్ ముప్పిడి సుబ్బయ్య, కౌర్ వెంకటేశ్వర్లు, ఐ ఎస్ కృష్ణవేణి, యమ్. మృత్యుంజయ రావు, టి. సత్యనారాయణ రాజు , బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాసు, బ్యాంక్ మేనేజర్లు, టెలిఫోన్ డిపార్టుమెంటు అధికారులు, పోలీసు అధికారులు, కక్షి దారులు పాల్గొన్నారు.

## వరసిద్ధి వినాయకుడు ను దర్శించుకున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి .



అత్తిలి – సెప్టెంబర్ 14 ( ప్రభాత వార్త ): అత్తిలి పెద్ద వంతెన వద్ద గల వర సిద్ధి వినాయక స్వామి వారి ఆలయాన్ని తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధ కృష్ణ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే ఆరిమిల్లి కి స్వాగతం పలికారు. ఆలయం లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే రాధ కృష్ణ ను సత్కరించారు. అత్తిలి బస్సు స్టాండ్ సమీపంలో గల నాగమ్మ తల్లి ఆలయాన్ని కూడా ఎమ్మెల్యే రాధ కృష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భం గా నవుదూరు గ్రామానికి చెందిన బొల్లెం పల్లి ప్రసాద్ విజయవాడ వరద బాధితులు సహాయార్ధం 10 వేలరూపాయల డిడి ని తణుకు శాసన సభ్యుడు రాధ కృష్ణ కు అందచేశారు. మండల తెలుగు దేశం అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ దాసం బాబ్జీ ,పోలిశెట్టి చంటి , ఆల్తి సత్యనారాయణ , బోడపాటి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# భాష్యంలో హిందీ భాషా దినోత్సవ వేడుకలు



పెనుమంట్ర, సెప్టెంబర్–14, ప్రభాతవార్త: పెనుగొండ భాష్యం పాఠశాలలో శనివారం హిందీ భాషా దినోత్సవం వేడుకలను విద్యార్థులు ఎంతో ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు తెలిపారు. విద్యార్థులు హిందీ భాషా సాహిత్యానికి చెందిన మీరాబాయి, జ్యోతిరావు పూలే, రహీం, మహాదేవ్ వర్మ లాంటి ప్రముఖుల వేషధారణలో అలరించారు. హిందీ అధ్యాపకులందరూ హిందీ భాషా సాహిత్యాన్ని కృషి చేసిన కొందరి ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రిన్సిపల్ ఎన్ వెంకట అప్పారావు మాట్లాడుతూ జాతీయ ఉద్యమ కాలంలో అఖిలభారతాన్ని జాగృతం చేసి ఏకతాటిపై నడిపించేందుకు మన నాయకులకు ఆనాడు హిందీ భాష ఎంతో దోహద పడిందని తెలిపారు. అందుచేతనే గాంధీజీ హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించారని అన్నారు. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన హిందీ భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలియజేశారు.విద్యార్థులకు పాఠ్యాంశంలోని అర్థసంపద తెలుసుకొని ప్రపంచంలో ఏ మూలకు వెళ్లిన బ్రతకడానికి భాషా పరిజ్ఞానం ఎంతో అవసరం అని అన్నారు. దాని కొరకు మాతృభాషపై పట్టు, అట్లానే జాతీయ భాష హిందీ, అంతర్జాతీయ భాష ఆంగ్లములపై అందరికీ పట్టు అవసరమని అన్నారు. అనంతరం అందరికీ హిందీ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇంచార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి, చాంప్స్ ఇంచార్జ్ శ్రీమతి రాణి రోజాజీ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పితాని



పెనుమంట్ర, సెప్టెంబర్–14, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తేతలి వెంకటరామారెడ్డి సతీమణి నాగమణి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శనివారం పరామర్శించారు. అదేవిధంగా పెనుగొండ మండలం దొంగరావిపాలెం మాజీ సర్పంచ్ కడలి సత్యనారాయణ మాతృమూర్తి నాగమణి ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శనివారం పరామర్శించారు. వీరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు కర్రి అయ్యప్ప రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కడలి ఏడుకొండలు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పడాల నర్సిరెడ్డి, కార్యదర్శి సుధారాణి, గణపతినీడి రామమోహన్(రాంబాబు) ఎంపీటీసీ సభ్యులు పితాని శేఖర్, మాజీ సర్పంచ్ జుత్తిగ భాస్కరరావు ,సిద్ధాంతం టిడిపి గ్రామ అధ్యక్షులు ఉండవల్లి సత్యనారాయణ మూర్తి చిన్ని ,పిల్లి కోటేశ్వరరావు,వెూక సూర్య చంద్రరావు,పమ్మి రవికుమార్,కోన సత్తిపండు, ,దార్లంక మారుతి,కట్టా చిన్న శ్రీను,మాక బాబ్జీ, దార్లంక శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలు రాకుండా నివారించండి
## - మండల ప్రజలు డిమాండ్



చాట్రాయి, సెప్టెంబర్ 14 , ప్రభాతవార్త : అత్యధిక లోడుతో భారీ వాహనాలు చాట్రాయి వైపు తిరుగుతుండగా వాటికి చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యధిక లోడుతో ఈ రోడ్డులో ప్రయాణం చేయకూడదని నిబంధన ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ లోడు లారీల వల్ల రోడ్డు చిత్రమైపోతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు నాలుగు మాసాల క్రితం అధిక లోడుతో ఈ రోడ్డు తిరగటానికి వీలులేదని బ్రేక్ ఇన్స్పెక్టర్ ఆపి వేలాది రూపాయలు ఫైన్ వేసి ఇక తిరగవద్దు అని చెప్పినప్పటికీ మళ్లీ షరా మామూలే అయిపోయింది. భారీ వాహనాలు నిత్యం 50కు పైగా తిరుగుతున్నప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఫైన్ వేసిన మళ్లీ ఎందుకు తిరుగుతున్నాయని అధికారులు అమ్యామ్యాలు తీసుకుని అనుమతులు ఇచ్చారా అని ఆరోపిస్తున్నారు. అధిక లోడుతో పాటు అత్యధిక శబ్దం వచ్చే హారన్లు ఉపయోగించటం వల్ల సెంటర్లో చిన్నపిల్లలు పెద్దలు ఉలిక్కిపడి పోతున్నారు. అవసరం లేకపోయినా హారన్ కొట్టి ప్రజలుకు శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వాహనాలు తిరిగిన తర్వాత రోడ్లన్నీ గుంతలు పడి ఇబ్బందులు పడుతున్నామని పలువురు తెలియజేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే నెంబర్ ప్లేట్లు లేకుండా కూడా తిరుగుతున్నారు.అసలే రోడ్లు అద్వానంగా ఉండగా భారీ వాహనాల వల్ల మరింత చిత్తు అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ భారీ వాహనాలను ఈ రోడ్లో నిలుపుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

# నిమ్మలగూడెంలో పర్యటించిన చింతలపూడి
## ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : మండలంలోని నిమ్మలగూడెం గ్రామ టిడిపి మాజీ అధ్యక్షుడు కంకిపాటి నాగరాజు ఈ నెల 12 వ తారీకు తన వ్యవసాయ పొలంలో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందడంతో.నాగరాజు కుటుంబాన్ని శనివారం చింతలపూడి శాసనసభ్యులు పరామర్శించారు.తన కుమారుడు చేతికి విద్యుత్ షాక్ తగిలి రెండు చేతులకి ఇన్ఫెక్షన్ అవ్వడం తో వెంటనే వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి విజయవాడ మణిపాల్ హాస్పిటల్ డాక్టర్లతో ఫోన్లో మాట్లాడి తక్షణమే గాయపడిన నాగరాజు కుమారుడు జ్యోతిరా ఆదిత్యకు.తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని తెలియజేశారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుంచి వచ్చే ఇన్సూరెన్స్ వారం రోజుల్లో వారి కుటుంబానికి అందేలా చూడాలని ఎలక్ట్రికల్ ఏడిని ఆదేశించారు.పార్టీ పరంగా కూడా ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఆ కుటుంబంలో గాయపడిన జ్యోతిరా ఆదిత్యకు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ నుంచి ఉద్యోగం వచ్చేలా అన్ని విధాల కృషి చేస్తానని భరోసా కల్పించారు.అలాగే మరో కుటుంబాన్ని పరామర్శించిన శాసనసభ్యులు 15 రోజుల క్రితం నిమ్మలగూడెం గ్రామ టిడిపి ఉపాధ్యక్షుడు మొండేటి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు ఆ కుటుంబాన్ని కూడా అన్ని విధాల అండగా ఉంటామని చింతలపూడి శాసనసభ్యులు భరోసా కల్పించారు.ఇక పై ఎల్ సి విషయంలో ఒక ప్రమాదం కూడా జరగకూడదు అని నాగరాజు మృతి తీరని లోటని ఇకపై విద్యుత్ షాక్ తో ఒక్కరు కూడా మృతి చెందారు అనే మాట ఈ నియోజకవర్గంలో వినిపించకూడదని ఎలక్ట్రికల్ అధికారులను చింతలపూడి శాసనసభ్యులు ఆదేశించారు. ఎలక్ట్రికల్ లైన్మెన్లు గ్రామాల్లోనే నివాసాలు ఉండాలని అలా కాకుండా లైన్మెన్లు వేరే గ్రామాల్లో నివాసం ఉంటూ హెల్పర్లతో ఎల్ సి తీసుకోవడం దగ్గర లేకుండా వారితో విద్యుత్ పనులు చేపించడం జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఎమ్మెల్యేను కలిసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణం బాబు నిమ్మలగూడెంలో చింతలపూడి శాసనసభ్యులను మర్యాదపూర్వక కలిశారు.

## లాభ సాటి వ్యవసాయానికి మందుల పిచికారీ లో డ్రోన్లు వినియోగించాలి.
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపు.



ఉండి. సెప్టెంబర్14. ప్రభాతవార్త.:రైతులు లాభసాటి వ్యవసాయానికి మందుల పిచికారీ లో డ్రోన్లు వినియోగించాలని జిల్లా కలెక్టర్ చందలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. మండలం పరిధి లోని యండగండి గ్రామంలో రైతుల పొలంలో డ్రోన్ల ద్వారా పురుగు మందులు పిచికారీ చేసే కార్యక్రమమును చదలవాడ నాగరాణి శనివారం పరిశీలించి రైతులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ ఖర్చులు తగ్గించడానికి డ్రోన్ ల ద్వారా స్ప్రయెర్ చేసే విధానమును అవగాహన కల్పించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నమో దీదీ ప్రోగ్రాం కింద జిల్లాలో ఆరు సెల్ఫ్ వెల్ఫేర్ గ్రూపులను సెలెక్ట్ చేసి కేంద్ర ప్రభుత్వ సహకారంతో కోరమాండల్ మరియు మహేంద్ర మహేంద్ర కంపెనీలు ద్వారా సుమారు 60 లక్షలు విలువ గల 6 డ్రోన్లను ఆరు గ్రూపులకు ఉచితంగా ఇవ్వటం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ద్వారా ఆరుగురు సభ్యులకు పైలట్ కో పైలట్ ట్రైనింగ్ ను గుంటూరు లాం ఫామ్ నందు ట్రైనింగు డి ఆర్ డి ఎ వారు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ డోన్లు ఉపయోగించి రైతుల పొలాలలో పిచికారి చేసి ఉపాధి పొందే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా రైతులకు వ్యవసాయ ఖర్చులు తగ్గించడానికి స్ప్రేర్ చేయడం అవగాహన కల్పించడం ప్రభుత్వం సంకల్పించింది. జిల్లాలో ఉన్న ఆరు డోన్నులు వినియోగం లోనికి తీసుకురావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ట్రైనింగ్ అయినవారికి డ్రోన్లు ద్వారా పనిని కల్పించడం జరుగుతుందని అన్నారు. ఇంకా కొంతమందిని ట్రైనింగ్ కి పంపటం జరుగుతుందని ఆమె అన్నారు. ఫెర్టిలైజర్స్ మందులను మనుషుల ద్వారా పిచికారి చేయడం వలన అనేకమైన ఆరోగ్య సమస్యలు, సమయం వృధా కావటం ఖర్చుతో కూడిన పని అవుతుందని అన్నారు. డ్రోన్లు ద్వారా పిచికారికి ఉపయోగిస్తే ఖర్చు తగ్గి రైతులకు లాభసాటిగా ఉంటుందని ఖర్చు కూడా తగ్గుతుందని అన్నారు. ఈ విధానమును అందుబాటులోకి తీసుకురావడంలో వ్యవసాయ శాఖ పిడి, డి ఆర్ డి ఎ ద్వారా ట్రైనింగ్ కి పంపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వర్లు, పి డి ఆర్ డి ఏ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె.శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామం విలేజి అగ్రికల్చర్ అసిస్టెంట్లు, ఏపీఎంలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి



చాట్రాయి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త : అనారోగ్యంతో యువకుడు మృతి చెందిన సంఘటన చాట్రాయి మండలం యాదవ బజారులో శనివారం జరిగింది. వివరాల ప్రకారం చాట్రాయి గ్రామానికి చెందిన అప్పారావు కుమారుడు ఆనంద్(16) గత వారం రోజుల నుండి జ్వరంతో బాధపడుతుండగా విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా ప్లేట్లెట్స్ పడిపోయిన అని చెప్పడంతో వైద్యం అందించారు.కానీ ఆనంద్ శనివారం ఉదయం మృతి చెందగా చాట్రాయి తీసుకొచ్చినట్లు కుటుంబీకులు తెలియజేశారు. చిన్న వయసులో కుమారుడిని కోల్పోవడంతో తల్లిదండ్రులు ఆవేదన చెప్పనలవి కాకుండా ఉంది. కుటుంబీకులు బోరున వినిపిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న చాట్రాయి తెలుగుదేశం పార్టీ మాజీ బీసీ సెల్ నాయకుడు కంపసాటి చెన్నారావు కుటుంబీకులను పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయంగా 5000 అందించారు.

## దాతలు ధాత్రుత్వం అభినందనీయం



భీమవరం సెప్టెంబర్ 14 ప్రభతవార్త :రాష్ట్రంలో అధిక వర్షాలు, విజయవాడలో వరదలు లో చిక్కుకున్న ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని, ఆపదలో ఉన్న వారికి సహాయపడేందుకు దాతలు భారీ విరాళాలు అందించడం అభినందనీయమన్నారు భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు. ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2 లక్షల 50 వేలు జనసేన నాయకులు వేగేశ్న శివరామరాజు, చింతలపాటి బంగార్రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి అందించారు. నిరంతరం కురుస్తున్న వర్షాలతో విజయవాడలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి సహాయం అందించేందుకు ప్రభుత్వానికి విరాళం ఇచ్చిన నాయకులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో అల్లూరి సత్యనారాయణ రాజు (ఉనికిలి), నడింపల్లి లక్ష్మీపతిరాజు, ఎస్ ఎస్ రావు, కందుల అరవింద్ పాల్గొన్నారు.

# వానాకాలం ఆనందంగా !



వానాకాలం.. వ్యాధుల కాలం కూడా. వర్షాకాలాన్ని ఆస్వాదించాలంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. వైరస్‌లూ ఇతర రకాల సూక్ష్మక్రిములవల్ల ఇంట్లో చిన్న, పెద్ద అందరికీ ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఇంటిల్లిపాది ఆరోగ్యాన్ని కాపాడ్డానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే.. వర్షాకాలం నీటి వనరులు కలుషితమవుతాయి. కాబట్టి నీటిద్వారా వచ్చే వ్యాధుల బారిన పడే ముప్పు ఎక్కువ. దీనివల్ల జ్వరంలాంటి సమస్యలూ వస్తాయి. నీటిని మరిగించి తాగడం మర్చిపోవద్దు. బయటకు వెళ్లినప్పుడూ వెంట మంచినీటిని తీసుకువెళ్లలి.

★ వాతావరణం చల్లగా ఉందంటే.. వేడివేడిగా ఏదైనా తినాలనిపిస్తుంది. ఈ సమయంలో బయట ఆహారాన్ని అస్సలు తినొద్దు. బహిరంగంగా ఉంచే ఆహార పదార్థాలమీద చెడు బ్యాక్టీరియా పెద్ద మొత్తంలో చేరుతుంది. అవి తింటే అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

★. దోమల సంతానోత్పత్తికి ఇది అనుకూల సమయం. ఇంట్లో మూతలు లేని నీటి నిల్వలు, ఇంటి చుట్టూ నీటి గుంతలు లేకుండా చేసుకోవాలి.

★ పండ్లు, కూరగాయలపై ఈ సీజన్లో వివిధ రకాల సూక్ష్మక్రీములు వృద్ధి చెందుతాయి. కాబట్టి ఇంటికి తెచ్చిన వాటిని మంచినీటితో లేదంటే గోరువెచ్చని నీటితో ఉప్పువేసి శుభ్రపరిచి తీసుకోండి.

★. ఫ్లూ, జలుబు నుంచి రక్షించుకోవాలంటే 7-8 గంటలు నిద్రపోవాలి.

★. వర్షం అనగానే వ్యాయామానికి బై చెప్పేస్తారు. కానీ వాకింగ్, స్కిప్పింగ్, యోగా, సైక్లింగ్.. మీకు ఏది వీలుటే అది చేయడం మర్చిపోవద్దు. వ్యాయామంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

★. బయట నుంచి వచ్చిన ప్రతిసారీ, భోజనానికి ముందు సబ్బుతో చేతులు తప్పనిసరిగా కడుక్కోవాలి.

★. బయటకు వెళ్లినప్పుడు రోజూ తడిచి అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తపడాలి. గొడుగు లేదా రెయిన్‌కోట్ వేసుకోవడం మర్చిపోవద్దు. □


# కేన్సర్‌పై అవగాహన కోసం నిధులు..



క్యాన్సర్ అనగానే వణికిపోతుంటారు చాలామంది. ఈ మహమ్మారితో ఇక బతకడం కొన్నాళ్లే అని తెలిస్తే.. రోజులు లెక్కపెడుతూ జీవితాన్ని నరకం చేసుకుంటారు. కానీ ప్రస్తుతం క్యాన్సర్‌తో పోరాడుతోన్న ఎమిలీ లాహే మాత్రం ప్రతి క్షణాన్నీ ఆస్వాదిస్తోంది. ఆమెకు సోకింది నయం కాని టర్మినల్ క్యాన్సర్. చికిత్సే లేని ఈ క్యాన్సర్‌తో గత ఐదేళ్లుగా పోరాడు తోన్న ఆమె.. తనచివరి రోజుల్ని నలుగురికీ ఉపయోగపడేలా చేయాలనుకుంది. ఈ క్రమంలోనే 'ఆస్ట్రేలియన్ క్యాన్సర్ రీసెర్చ్ ఫౌండేషన్' డిజైన్ చేసిన ఓ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషిస్తోందామె. దీని ద్వారా ఈ మహమ్మారిపై అవగాహన పెంచేందుకు నిధులు సమకూర్చుతోంది. ప్రస్తుతం నా జీవితంలో ప్రతి క్షణం నాకు ఆ దేవుడిచ్చిన బహుమతే! అంటోన్న ఎమిలీ క్యాన్సర్ కథ ఎంతోమంది మనసుల్ని పిండేస్తోంది. అయితే గతం గురించి ఆలోచిస్తాం. లేదంటే భవిష్యత్తు ప్రణాళికలు వేసుకుంటాం.కానీ వర్తమానంలో జీవించే వాళ్లు చాలా తక్కువమంది ఉంటారు. ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లో నివసిస్తోన్న ఎమిలీ మూడో కోవకు చెందుతుంది. 2019కంటే ముందు వరకు ఆమె జీవితం అందర మ్మాయిల్లాగే హాయిగా సాగిపోయింది. ఆ సమయంలో ఆస్ట్రేలియా రక్షణ రంగంలో సభ్యురాలిగా ఉన్న ఆమె.. త్వరలోనే పెళ్లి చేసుకొని కొత్త కొత్త జీవితం ప్రారంభించాలను కుంది.కానీ అంతలోనే క్యాన్సర్‌తో తన జీవితం మలుపు తిరుగుతుందని ఊహించలేకపోయింది.

**క్యాన్సరా? అని ఆశ్చర్యపోయా !......** ఎమిలీకి నుంచే సైనసైటిస్ సమస్య ఉంది. దీనికి తోడు తీవ్రమైన తలనొప్పి కూడా వేధించేది. అయితే 2019లో ఈ రెండు సమస్యల కారణంగా ఎడమ కంటి చూపు కూడా కోల్పోయింది ఎమిలీ. దీంతో డాక్టర్‌ని సంప్రదించగా.. అసలు సమస్యేంటో తెలుసుకోవడానికి పలు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ క్రమంలోనే ఆమె సైనస్ పుర్రె ఎముకలో క్రికెట్ బంతి పరిమాణంలో ఉన్న కణితిని గుర్తించారు. అది క్యాన్సర్ కణితి. నట్ కార్సినోమా/ టర్మినల్ క్యాన్సర్‌గా పిలిచే ఈ వ్యాధిని చికిత్స లేదు.. పైగా ఈ మహమ్మారి సోకిన వారు ఏడాదికి మించి బతకరు. తనకు ఇలాంటి ప్రాణాంతక వ్యాధి సోకిదని తెలుసుకున్నఎమిలీ ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది. ఇలాంటి ప్రాణాంతక వ్యాధి సోకిందని తెలుసుకున్న ఎమిలీ ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది. నాకు క్యాన్సర్ సోకిందని తెలిశాక ఆశ్చర్యపోయా.. ముందు నమ్మలేదు కూడా! ఎందుకంటే నేను పాటించిన జీవనశైలి అలాంటిది మరి! చిన్నతనం నుంచి ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలికి అధిక ప్రాధాన్యమిచ్చేదాన్ని రోజూ 5 నుంచి 10 కిలోమీటర్లు పరిగెత్తేదాన్ని. ఇంట్లో వండిన పోషకాహారమే తీసుకునేదాన్ని. కెరీర్‌లోనూ స్థిరపడ్డాను. ఇక పెళ్లి చేసుకొని కొత్త జీవితం ప్రారంభించడమే తరవాయి అనుకున్న తరుణంలో క్యాన్సర్ సోకిందన్న విషయం తెలిసింది. దీంతో నా కలలన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. అంటోంది ఎమిలీ.

**ఆ చికిత్సతో ఆయుష్షు పెరిగింది..** సాధారణంగా క్యాన్సర్ సోకిందంటే ఆయా దశల్ని బట్టి కీమోథెరపీ, రేడియోథెరపీ, శస్త్రచికిత్స వంటివి చేస్తారు వైద్యులు. కానీ ఎమిలీకి సోకిన టర్మినల్ క్యాన్సర్‌ను నయం చేసేందుకు ఎలాంటి చికిత్సలు లేవు. అయినా కీమో, రేడియో, ఇమ్యునో థెరపీలతో ఆమెకు చికిత్స అందించారు డాక్టర్లు. కానీ అవన్నీ విఫలమయ్యాయి. దాంతో ఆమెకు చికిత్స చేసే వైద్యులు అమెరికాలో అత్యాధునిక చికిత్సను అందించడానికి ప్రభుత్వ అనుమతి కోరారు. అయితే ఈ ప్రక్రియ కాస్త ఆలస్యమవడంతో ఎమిలీ ఆరోగ్యం మరింత క్షీణించింది. ఆపై అక్కడి ప్రభుత్వ సహకారంతోనే ఆమెకు చికిత్స అందిస్తున్నారు వైద్యులు. నిజానికి ఈ చికిత్సలతోనే తన ఆయుష్షు పెరిగిందంటోంది ఎమిలీ. 'ఈ క్యాన్సర్‌తో నాకు నెలల ఆయుష్షే మిలిగిందన్నారు డాక్టర్లు. కానీ ఆ తర్వాత వాళ్లిచ్చిన అత్యాధునిక చికిత్సల ఫలితంగానే నాకు ఐదేళ్ల ఆయుష్షు పెరిగింది. అసలు నేను ఇన్నేళ్లు బతుకుతానని అనుకోలేదు. అలాంటిది దేవుడిలా నన్ను కాపాడుతోన్న వైద్యులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇప్పుడు నా జీవితంలో నేను అనుభవిస్తోన్న ప్రతి క్షణం నాకు దేవుడిచ్చిన బహుమతే! ఎందుకంటే క్యాన్సర్ సోకినప్పట్నుంచి నేటి దాకా.. నా జీవితం రేపో, మాపో, లేక ఓ వారమో అన్నట్లు అత్యంత బాధా కరంగా గడిపిన రోజులు చాలానే ఉన్నాయి. అందుకే సమయం గడిచే కొద్దీ.. ప్రతి రోజూ, ప్రతి క్షణం ఆమెకు బోనసే! అంటోంది క్యాన్సర్ వారియర్. రెండేళ్ల క్రితం తన ప్రియుడు జాసన్ గ్రెగ్‌సన్‌ను వివాహం చేసుకుంది ఎమిలీ. ఆపై మెల్‌బోర్న్‌లో ఓ ఇల్లు కూడా కొనుక్కోనిన తన సొంతింటి కలను నెరవేర్చుకుంది.



**వాళ్ల కోసం మూడు నిమిషాలు....** అయితే గత ఐదేళ్లుగా క్యాన్సర్‌తో పోరాటం చేస్తూ.. మరింత దృఢంగా మారిన ఎమిలీ.. ఈ ఆఖరి రోజుల్ని నలుగుతరికి ఉపయోగపడేలా చేయాలనుకుంది. ఇలా ఆమెలో ఉన్న ఈ ఆఖరి రోజుల్ని నలుగురికీ ఉపయోగపడేలా చేయాలనుకుంది. ఇలా ఆమెలో ఉన్న ఈ ఆత్మవిశ్వాసాన్ని, పాజిటివిటీని గుర్తించిన ఆస్ట్రేలియన్ క్యాన్సర్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎసిఆర్‌ఎఫ్) అనే స్వచ్ఛంద సంస్థఎమిలీ కోసం టైమ్ టు లివ్ అనే ప్రత్యేక ప్రాజెక్ట్/ఎగ్జిబిషన్‌కు రూపకల్పన చేసింది. టర్మినల్ క్యాన్సర్‌పై సమాజంలో అవగాహన పెంచేందుకు, దీనిపై మరింత లోతుగా పరిశోధనలు చేసేందుకు నిధులు సమకూర్చే కార్యక్రమమిది. ఇందులో భాగంగా ఆసక్తి ఉన్న వారు ఎమిలీతో మూడు నిమిషాల సమయం గడపచ్చు. ఈ క్రమంలో ఎమిలీ జీవిత కథను, ఆమె క్యాన్సర్ అనుభవాల్ని ఒక తెరపై డాక్యుమెంటరీగా చూపిస్తారు. తాను కూడా తన అనుభవాల్ని పంచుకోవడం, ఆపై తనను కలవడానికి వచ్చిన విజిటర్స్‌కు క్యాన్సర్‌కు సంబంధించిన సందేహాలేమైనా ఉంటే తీర్చడం, తగిన సలహాల్విడం.. ఇలా ఈ మూడు నిమిషాల్లో క్యాన్సర్‌కు సంబంధించిన విలువైన సలహాలు, సూచనలు కూడా అందిస్తోంది ఎమిలీ. ఇలా ఈ మూడు నిమిషాల స్లాట్స్‌ని వేలం వేస్తూ నిధులు సమకూర్చుతోంది క్యాన్సర్ వారియర్. నన్ను కలవడానికి వచ్చిన వారితో నా అనుభవాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే ఈ మహమ్మారికి సంబంధించిన కనీస అవగాహనరర వాళ్లకు కల్పించడం, వాళ్లను ముందే అలర్ట్ చేయడం.. నాకు సంతృప్తినిస్తోంది. ఈ కార్యక్రమం విజయవంతమై క్యాన్సర్‌పై లోతైన పరిశోధనలకు కావాల్సిన డబ్బు సమకూరితే.. అంతకంటే నాకు కావాలినసందేముంటుంది? అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తోంది క్యాన్సర్ వారియర్. ఇలా ఓవైపు క్యాన్సర్ తనను కబళిస్తోన్నా.. నలుగురి కోసం ఎమిలీ పడే తాపత్రయం అందరినీ కంటతడి పెట్టిస్తోంది. ప్రస్తుతం ఆమె కథ సోషల్ మీడియాలో వైరలవుతోంది. చాలామంది ఆమె మరికొన్ని రోజులు బతకాలని కోరుకుంటూ ఎమోషనల్‌గా పోస్టులు పెడుతున్నారు. □

# మీది ఉంగాల జుట్టా !

ఉంగరాల జుట్టు నలుగురిలో మనల్ని ప్రత్యేకంగా నిలుపుతుంది. హడావుడిగా బయటకెళ్లేటప్పుడు చిన్న క్లిప్‌తోనే సహజసిద్ధమైన లుక్‌ని తెచ్చుకోవచ్చు. ఇలా ప్రయోజనాలెన్నో ఉన్నా చినుకుల్లో తడిచినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే పలు సమస్యలెదురై శిరోజాలు సహజ అందాన్ని కోల్పోతాయి. చినుకుల ప్రభావంతో శిరోజాలు తేమను కోల్పోతాయి. దీన్ని తిరిగి పొందాలంటే గోరువెచ్చని కొబ్బరి, ఆలివ్ నూనెల మిశ్రమంతో మసాజ్ చేయాలి. ఆ తర్వాత తలస్నానం చేస్తే జుట్టుని మృదువుగా ఉంచుకోవచ్చు.



★. తలపై చేరిన దుమ్ముతో వర్షపునీరు కలిసి మాడుపై చుండ్రుగా మారుతుంది. దీంతో శిరోజాలు రాలే సమస్య మొదలవుతుంది. క్లెన్సింగ్‌తో ఈ సమస్యను నివారించొచ్చు. దీన్నే హెయిర్ డిటాక్స్ అనొచ్చు. మూడొంతుల గోరువెచ్చని నీటికి ఒకవంతు బేకింగ్‌సోడా కలిపి మాడుకు రాసి మృదువుగా మసాజ్ చేసి, తలస్నానం చేస్తే చాలు. క్లెన్సింగ్ అవుతుంది. జుట్టూ పొడిబారదు.

★. తలస్నానం తర్వాత రెండు చెంచాల తేనె, నాలుగు చెంచాల ఆలివ్‌నూనె కలిపిన మిశ్రమాన్ని తలకు పట్టించి, 20 నిమిషాల తర్వాత షాంపూతో తిరిగి తలను శుభ్రపరిస్తే చాలు. శిరోజాలకు పోషకాలు అందుతాయి. పొడిబారకుండా, మృదువుగా ఉంటాయి.

★. వేడి ఎక్కువగా ఉన్న నీటితో తలస్నానం చేస్తే శిరోజాల్లో తేమ దూరమై నిర్జీవంగా మారుతుంది. బదులుగా గోరువెచ్చని నీటి స్నానంన మంచిది. □

## దానిమ్మ జ్యూస్ కోసం..



ఎర్రటి దానిమ్మ గింజలు చూడ్డానికి భలే ఆకర్షణీయంగా ఉంటాయి కదా. తినడానికి రుచిగానూ ఉంటాయి. కానీ బలుచుకుని తినాలంటేనే ఎక్కడలేని నీరసం ముంచు కొస్తుంది. పోనీ మిక్సీలో వేసి జ్యూస్ తీసుకోవాలంటే జార్ సిద్ధం చేసుకోవాలి. సమయానికి కరెంటు లేకపోతే మరో ఇబ్బంది కానీ ఇలాంటి జ్యూసర్ ఒకటి ఉంటే ఎలాంటి ఇబ్బందులూ ఉండవు. గింజలనుదీంట్లో వేసి చేత్తో ఒత్తుతూ పైభాగాన్ని తిప్పితే చాలు జ్యూస్ కింది పాత్రలోకి దిగుతుంది. తర్వాత దీన్ని సులువుగా శుభ్రం చేసుకోవచ్చు కూడా. □

# రుచుల పావ్ భాజీ

పావ్ అంటే బన్ను, భాజీ అంటే కూరగాయలు. వీటితో తయారయ్యే పావ్‌బాజీ.. మనందరికీ మహా ఇష్టం. చిన్న చిన్నగా చినుకులు పడుతుంటే. వేడి వేడిగా పావ్‌భాజీ తింటుంటే ఆహా.. ఎంత బాగుంటుందో.. వీధుల్లో దొరికే పావ్‌భాజీ రకాలు ఇంట్లోనే చేసుకుందామా !

## జైన్ పావ్‌భాజీ..



**కావలసినవి:** కాశ్మీరీ మిర్చి-12, నూనె-టేబుల్ స్పూన్, వెన్న-మూడు చెంచాలు, జీలకర్ర-చెంచా, క్యాప్సికం ముక్కలు- అర కప్పు, టొమాటో ముక్కలు-రెండు కప్పులు, కారం-2 చెంచాలు, పావ్‌భాజీ మసాలా-ఒకటిన్నర చెంచా, ఉప్పు-తగినంత, సన్నగా తుంచిన క్యాలీఫ్లవర్, పచ్చి బఠాణీలు-ఒక కప్పు చొప్పున, కొత్తిమీర తరుగు-అర కప్పు, బన్నులు-8, వేయించిన అప్పడాలు-8, నిమ్మరసం-చెంచా, **తయారీ:** కాశ్మీరీ మిర్చిని కొద్ది నీళ్లతో గ్రైండ్ చేసుకోవాలి. కడాయిలో నూనె, కొద్దిగా వెన్న వేసి వేడయ్యాక జీలకర్రను వేయించాలి. అందులో మిర్చి పేస్టు, క్యాప్సికం, టొమాటో ముక్కలు, అర కప్పు నీళ్లు,కారం, పావ్‌భాజీ మసాలా, ఉప్పు వేసి 5 నిమిషాలు ఉడికించాలి. తర్వాత క్యాలీఫ్లవర్ ఉడికించిన బఠాణీల గుజ్జు, కొత్తిమీర తరుగు వేసి మరో 5 నిమిషాలు ఉడికించాలి. మధ్య మధ్యలో కలియతిప్పుతూ, మెదుపుతూ ఉండాలి. కడాయిలోరెండు చెంచాల వెన్న, పావు చెంచా పావ్‌భాజీ మసాలా వేసి రెండు వైపులా వేయించుకోవాలి. ఉల్లి, టొమాటో స్లయిసులు, నిమ్మ చెక్క, పాపడ్‌లతో ఈ జైన్ పావ్ భాజీ సూపర్‌గా ఉంటుంది.

## చీజ్ పావ్‌భాజీ ...



**కావలసినవి :** నూనె-3 చెంచాలు, బంగాళదుంపలు-3, టొమాటోలు-5, క్యారెట్-1, బీన్స్-6, ఉల్లిపాయలు-2, పచ్చిమర్చి-3, క్యాప్సికం-1, కాశ్మీరీ చిల్లీ పౌడర్-2 చెంచాలు, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్-చెంచా చొప్పున, ఉప్పు- తగినంత, పసుపు-అర చెంచా, ధనియాల పొడి, గరం మసాలా-రెండు చెంచాల చొప్పున, పావ్‌భాజీ మసాలా, బన్‌లు-8, చీజ్-కప్పు, నెయ్యి-2 చెంచాలు,కొత్తిమీర తరుగు-అరకప్పు

**తయారీ :** బంగాళదుంపలు, టొమాటోలు,క్యారెట్ బీన్స్‌లను కడిగి ముక్కలు కోసి ఉడికించాలి. చల్లారాక మెత్తగా మెదపాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఉల్లి, పచ్చిమర్చి, క్యాప్సికం వేసి వేయించాలి. ఉడికించిన కూరగాయల మిశ్రమం, ఉప్పు, పసుపు, కారం, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్, ధనియాల పొడి, గరం మసాలా, పావ్‌భాజీ మసాలా,కొన్ని నీళ్లు వేసి కలియతిప్పి మగ్గనివ్వాలి. కొత్తిమీర, చీజ్ తరుగు వేసి దించేయాలి. పావ్‌ను నేతిలో వేయించాలి. వేడివేడిగా ప్లేటులో వడ్డించుకుని తినడమే తరువాయి.

## ముంబై పావ్‌భాజీ..



**కావలసినవి :** బన్నులు-8, వెల్లుల్లి ముక్కలు-2 చెంచాలు, ఉల్లి, క్యారెట్, టొమాటో,క్యాబేజ్, పచ్చి బఠాణీలు- ఒక కప్పు చొప్పున, క్యాప్సికం-అర కప్పు, కట్ చేసిన క్యాలీఫ్లవర్-2 కప్పులు, బంగాళదుంపలు-4, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు, అల్లం మిర్చి ముద్ద-చెంచా, నిమ్మరసం-చెంచా, వెన్న-2 చెంచాలు, కొత్తిమీర తరుగు-పావు కప్పు, ఉప్పు-తగినంత నూనె- అరకప్పు.

**తయారీ :** ముందుగా బన్నులను నేతిలో వేయించి పెట్టుకోవాలి. కడాయిలో నూనె కాగాక వెల్లుల్లి, అల్లం మిర్చి ముద్ద వేసి కొన్ని క్షణాలు వేయించాలి. తర్వాత ఉల్లి, టొమాటో, క్యారెట్ ముక్కలు, క్యాలీఫవర్ , క్యాబేజ్, పచ్చి బఠాణీలు, బంగాళదుంప ముక్కలు వేయించాలి. చివర్లో పావ్‌భాజీ మసాలా, ఉప్పు, నిమ్మరసం వేసికలియబెట్టి దించేయాలి. ఉల్లి, మిర్చి ముక్కలు, కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేస్తే సరి ఘుమఘుమలాడే పావ్‌భాజీ సిద్ధం. ఎక్కువ మంది ఇష్టంగా తినే ముంబై రకం ఇది.

## పనీర్ పావ్‌భాజీ ..



**కావలసినవి :** బన్నులు-8, బంగాళదుపంలు-3, టొమాటోలు-4, ఉల్లిపాయలు-2, పనీర్-కప్పు, ఉప్పు-కొద్దిగా,అ ల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, కారం-చెంచా, పసుపు-అరచెంచా, నెయ్యి, కసూనతరి మెంతి,, పావ్‌భాజీ మసాలా-2 చెంచాల చొప్పున, కొత్తిమీర తరుగు-అర కప్పు, నిమ్మరసం-చెంచా.

**తయారీ :** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో కొద్దిగా నెయ్యి వేసి అందులో టొమాటో ముక్కలు, పచ్చి బఠాణీలు, క్యాప్సికం, ఉడికించి చిదిమిన బంగాళదుంప, అల్లం వెల్లుల్లి ముద్ద, ఉప్పు వేసి రెండు నిమిషాలు వేయించాలి. అరకప్పు నీళ్లు పోసి మూత పెట్టాలి. మగ్గిన తర్వాత మెత్తగా మెదపాలి. కారం, పసుపు, పావ్‌భాజీ మసాలా, కస్తూరి మెంతి వేసి కలియతిపానపలి. చరివర్లో పనీర్ నెయ్యి, ఉల్లి, కొత్తిమీర తరుగు, నిమ్మరసం వేసి ఒక నిమిషం ఉంచి దించేయాలి. అంతే నేతిలో వేయించిన బన్నుతో భాజీ అమోఘంగా ఉంటుంది.

## గ్రీన్ పావ్‌భాజీ



**కావలసినవి :** బన్నులు-6, క్యాలీఫ్లవర్, క్యాప్సికం, బూడిద గుమ్మడి ముక్కలు, సొరకాయ ముక్కలు, బచ్చలి కూర, కొత్తిమీర, ఉల్లి కాడల తరుగు, పచ్చి బఠాణీలు-అన్నీ ఒక కప్పు చొప్పున, వెల్లుల్లి ముక్కలు- 2 చెంచాలు, బంగాళ దుదంపలు-3, పచ్చిమిర్చి ముద్ద-చెంచా, ఉప్పు, పసుపు-చెంచా చొప్పున, వెన్న, నూనె-పావు కప్పు చొప్పున, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు,ఉల్లి ముక్కలు-కొద్దిగా, నిమ్మకాయ-ఒకటి.

**తయారీ :** బన్నులను నేతిలో వేయించాలి. బూడిద గుమ్మడి, సొరకాయ, బంగాళదుంపల ముక్కలు, పచ్చి బఠాణీలనుకుక్కర్లో ఉడికించుకోవాలి. బచ్చులి, ఉల్లికాడల ముక్కలను రెండు నిమిషాలు ఒక పాత్రలో ఉడికించి చల్లారాక గ్రైండ్ చేయాలి. వెల్లుల్లి, మిర్చి ముద్దను నేతిలో వేయించాలి. అందులో సన్నగా తుంచిన కానయలీఫ్లవర్, క్యాప్సికం ముక్కలు వేసి అడుగంటకుండా కలియతిప్పుతూ మగ్గనివ్వాలి. ఇందులో కుక్కర్లో ఉడికించిన ముక్కలు,కొన్ని నీళ్లు, పసుపు వేయాలి. దగ్గర పడ్డాక బచ్చులి పేస్టు, పావ్‌భాదజీ మసాలా వేసి నిమిషం పాటే సన్న సెగ మీద ఉంచి దించేస్తే సరిపోతుంది. ఉల్లి, నిమ్మ రసాలతో వహ్వా అనిపిస్తుంది. □

# మనమంతా ఒకే కుటుంబం

'యేసు-నా గొఱ్ఱెపిల్లలను మేపుమని అతని(పేతురు)తో చెప్పెను..'నా గొఱ్ఱెలను కాయుము...'నా గొఱ్ఱెలను మేపుము' (యోహాను 22:15-18). యేసుక్రీస్తు శిష్యులు 12మంది. వీరిలో ఇస్కరియోతు యూదా ఆత్మహత్యకు పాల్పడగా, మిగిలిన 11 మంది శిష్యుల మధ్యలో పేతురుతో అన్నమాటలు ఇవి. మూడుసందర్భాలలో ప్రభువు మూడువిధాలుగా చెప్పారు. మొదట గొఱ్ఱెపిల్లలను మేపుము అన్నాడు, తర్వాత నా గొఱ్ఱెలను కాయుము, అనంతరం నా గొఱ్ఱెలను మేపుము అన్నాడు. అంటే గొర్రెలకు కేవలం మేతమాత్రమే పెడితే సరిపోదు, గొర్రెలకు కానీ, వాటి పిల్లలకు కానీ కాపరి కాపుదల చాలా అవసరం. లేకపోతే క్రూరమృగాలు వచ్చి వాటిని హతమారుస్తాయి. తోడేళ్ల ముప్పుకూడా వాటికి తరచూ ఉంటాయి. అంటే సంఘంలోని విశ్వాసులకు ఆధ్యాత్మిక ఆహారం మాత్రమే కాదు, వారి ఆధ్యాత్మిక జీవనవిధానం ఏవిధంగా ఉందో కూడా గమనిస్తూ ఉండాలి. అంటే సంఘం లోని విశ్వాసులను సంఘకాపరి గమనిస్తూ ఉండాలి. మన ప్రవర్తన ఒకవిధంగాను, ఆధ్యాత్మిక జీవితం మరోలా ఉంటే మనం దేవుడిని సేవిస్తున్నట్లుగా కాదు. మన ఆధ్యాత్మిక జీవితంలోనే వ్యక్తిగత జీవితం ప్రతిబింబిస్తుంది. భక్తి వేరు, నడవడిక వేరు అంటే కుదరదు. భక్తి వ్యక్తి నడవడికను పూర్తి మార్చివేస్తుంది. ఆ శక్తి యేసుక్రీస్తు భక్తిలో మాత్రమే ఉంది. ఒకప్పుడు సంఘ కాపరి లేదా సేవకుడిని బట్టి విశ్వాసులు బలంగా జీవించేవారు. సేవకుడికి, విశ్వాసులకు మధ్య ఆప్యాయత, అనురాగాలు ఉండేవి. కానీ నేడు కార్పొరేట్ సంఘాలు వచ్చాక, సేవకులకు, విశ్వాసులకు మధ్య దూరం పెరిగిపోతున్నది. సేవకులేమో తక్కువ సమయంలో పాపులర్ అయిపోతున్నారు. అంతేస్థాయిలో ధనం కూడా పెరుగుతున్నది. సేవలో ఏమాత్రం సమయం లేనంతగా బిజీగా అయిపోయారు. రాష్ట్రాలు, దేశాలను తిరుగుతూ బిజీబిజీగా ఉంటున్నారు. విశ్వాసులు కూడా తమ అనుదిన జీవితంలో ఉద్యోగం, సంపాదనతో క్షణం తీరికలేనివిధంగా ఉంటున్నారు. సేవకులు, విశ్వాసుల మధ్య దూరం పెరిగి పోతున్నది. తద్వారా చాలా మంది విశ్వాసులు ఆధ్యాత్మికంగా బలహీనంగా మారిపోతున్నారు. యూట్యూబ్ ద్వారా చాలామంది తమనుతాము భక్తిలో ముందుకు సాగిపోతున్నారు. సంఘాలలో వేలసంఖ్యలో విశ్వాసులు రావడం బట్టి, సేవకులకు కూడా వారితో ఆప్యాయత అనురాగాల ఎడబాటు పెరుగుతున్నది. అందుకే యేసుప్రభువు పేతురుకు నొక్కిమరీ చెప్పారు. గొర్రెలను మేపు, కాయుము అని. నిజమైన సేవ కూడా ఇదే కదా. భక్తులు దేవుడిలో ఎంత బలంగా ఉంటారో సంఘం కూడా అంతేబలంగా ఉంటుంది. కాబట్టి సేవకులకు, భక్తులకు మధ్య యూట్యూబ్ అను బంధాలు, ఆన్‌లైన్ ఆప్యాయతలు కాదు కావాల్సింది, భుజంపై చేయి వేసి, 'సహోదరుడా దేవుడిలో నమ్మకంగా జీవిస్తున్నావా?' అని అడిగి, ప్రోత్సహించేవారు కావాలి. విశ్వాసులు కూడా సేవకులపై అంతే అభిమానం, ప్రేమను చూపాలి. మెట్టుకు మనమంతా ఒకే కుటుంబం, క్రీస్తులో ఒక ఇంటి వారమనే సత్యాన్ని మరవకూడదు.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

## క్యారెట్‌తో ఫ్లూట్

వేణువు.. వహ్వా అనిపించే వాయిద్యం కదూ! దీనికి మురళి, పిల్లనగ్రోవి, ఫ్లూట్.. అంటూ చాలానే పేర్లున్నాయి. తియ్యటి రాగాలు పలికించే వేణువును వెదురు కర్రతో చేయడమే మనందరికీ తెలుసు.కానీ ఇప్పుడు ఎథాన్ టైలర్ స్మిత్ అనే డిజిటల్ క్రియేటర్ క్యారెట్‌తో ఫ్లూట్ తయారుచేశాడు. మునోరా అఫీళషియల్ పేరుతో ఇన్‌స్టాలో పోస్టయిన ఈ వీడియో వైరలై వీక్షకులను మురిపిస్తోంది. క్యారెట్‌కు రంధ్రాలు చేసి, క్షణాల్లో మన కళ్లముందే మురళిగా మార్చడం అబ్బురపరిచేలా ఉంది. పోస్టయిన



కొన్ని గంటలకే ఈ వీడియోకి 56 లక్షల వ్యూస్, దాదాను నాలుగు లక్షల లైక్స్ వచ్చాయి. మీరూ ఓ లుక్కేయండి. □

# ఆస్ట్రేలియాకు షాక్

## వరల్డ్ ఛాంపియన్ ఫైనల్‌కు అడ్డు

### న్యూజిలాండ్‌కే ఎక్కువ అవకాశం



**ఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కోసం కసరత్తులు ఇప్పటికే మొదలయ్యాయి. పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని పటిష్టం చేసుకునే పనిలో అన్ని జట్లూ బిజీగా ఉన్నాయి. ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియాలు పాయింట్ల పట్టికలో టాప్-2 స్థానాలను ఆక్రమించాయి. ఈ వరల్డ్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఈ రెండు జట్ల మధ్య మరోసారి టైటిల్ పోరు కనిపించవచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే పాయింట్ల పట్టికలో వేరే నంబర్ల గేమ్ జరుగుతోంది. ఆస్ట్రేలియా ముందు ఓ జట్టు అడ్డుగా నిలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కూడా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ సమీకరణాన్ని పంచుకుంది. పాయింట్ల పట్టికలో టీమిండియా అగ్రస్థానంలో ఉంది. ఈ నెల 19వ తేదీ నుండి బంగ్లాదేశ్‌తో భారత్ జట్టు స్వదేశంలో 2 టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. దీంతో పాయింట్ల పట్టికలో తన స్థానం రింత పటిష్టం చేసుకోవచ్చు. కానీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో భారత్‌కే అత్యధిక అవకాశాలు ఉన్నాయి. బాంగ్లాదేశ్ తర్వాత భారత్ కూడా న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఆస్ట్రేలియా టూర్‌లో 5 టెస్టుల్లో కనీసం 3 టెస్టుల్లో భారత్ గెలిస్తే ఫైనల్స్‌లో చోటు ఖాయం చేసుకోవచ్చు. టీమిండియా మొత్తం 10 టెస్టుల్లో గెలిస్తే ఆ జట్టు పాయింట్ల శాతం 85.09 అవుతుంది. ఆస్ట్రేలియా టూర్‌తో పాటు, సొంతగడ్డపై 5 టెస్టుల్లోనూ భారత్ గెలిస్తే పాయింట్ల శాతం 79.76కు చేరుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం టీమిండియాకు ఫైనల్ చేరే మార్గం సులభమైంది. ఇక ఆస్ట్రేలియా విషయానికి వస్తే గత 10 ఏళ్లుగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని దక్కించుకోలేకపోయింది. ఈ సారి కూడా వచ్చే గవాస్కర్ ట్రోఫీ ఈ జట్టుకు పెద్ద సవాల్‌గా మారనుంది. ఆస్ట్రేలియా జట్టు భారత్‌పై 5 టెస్టులు, శ్రీలంకతో సవ్దఏశంలో 2 టెస్టులు గెలిస్తే అది గరిష్టంగా 76.32 శాతం పాయింట్లను స్కోర్ చేస్తుంది. ఇది ఫైనల్‌కు మంచిది. అయితే ఆస్ట్రేలియా ముందు న్యూజిలాండ్ జట్టు అడ్డంకిగా మారుతోంది. ఆస్ట్రేలియా కంటే న్యూజిలాండ్‌కే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కివీస్ జట్టు భారత్‌తో 3 టెస్టులు, శ్రీలంకతో 2 టెస్టులు ఆడాల్సి ఉంది. ఆ తర్వాత స్వదేశంలో ఇంగ్లండ్‌తో 3 టెస్టుల సిరీస్ కూడా జరగనుంది. ఈ జట్టుకు ఇంకా 8 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం న్యూజిలాండ్ 50 శాతం పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. అయితే అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే ఈ జట్టు 78.57 పాయింట్లు పొందే అవకాశం ఉంది.



## ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్

# ఘన విజయం

### లివింగ్‌స్టన్ విధ్వంసం

**ఢిల్లీ:** స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగున్న టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ తిరిగి పుంజుకుంది. కార్డిఫ్ వేదికగా జరిగిన రెండో టీ20లో 3 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసిస్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 193 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో యువ ఆటగాడు ఫ్రైజర్ మెక్‌గర్క్ 50 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, జోష్ ఇంగ్లిష్ 42 పరుగులు, హెడ్ 31 పరుగులు, మాథ్యూ షార్ట్ 28 పరుగులతో రాణించారు.

ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 2 వికెట్లు, లివింగ్ స్టోన్ 2 వికెట్లు పడగొట్టగా, సామ్ కుర్రాన్, రషీద్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 194 పరుగుల లక్ష్యాన్ని 19 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ ఆల్ రౌండర్ లైమ్ లివింగ్‌స్టోన్ విధ్వంసం సృష్టించాడు. ఆసిస్ బౌలర్లను ఊతకోత కోశాడు. కేవలం 47 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 87 పరుగులు చేశాడు. అతడితో పాటు, జాకబ్ బితల్ 24 బంతుల్లో 44 పరుగులు చేయగా, కెప్టెన్ సాల్ట్ 23 బంతుల్లో 39 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడారు. ఆస్ట్రేలియా బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్ మాథ్యూ షార్ట్ 5 వికెట్లు పడగొట్టి ఔరా అన్పించాడు. అతడితో పాటు, అబాట్ రెండు వికెట్లు సాధించాడు.

స్ట్రేలియా బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్ మాథ్యూ షార్ట్ 5 వికెట్లు పడగొట్టి ఔరా అన్పించాడు. అలాగే అబాట్ రెండు వికెట్లు సాధించాడు. మిగితా బౌలర్లందరూ విఫలమయ్యారు. ఆల్ రౌండ్ షోతో అదరగొట్టిన లైమ్ లివింగ్ స్టోన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక సిరీస్ ఫలితాన్ని తేల్చే మూడో టీ20 మాంచెస్టర్ వేదికగా ఈ నెల 15వ తేదీన జరగనుంది.



## చెన్నైలో బంగ్లా టెస్టుకు టీమిండియా ప్రిపరేషన్

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో త్వరలో జరగనున్న టెస్ట్ మ్యాచ్‌కు రోహిత్ శర్మ కెప్టెన్సీలోని టీమిండియా ప్రిపరేషన్ మొదలుపెట్టింది. బాంగ్లాదేశ్‌తో జరిగే ఈ టెస్టు సిరీస్ కోసం భారత్ క్రికెటర్ల బృందం చెన్నై చేరుకుంది. తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ భారత్ బృదంలో కలిశారు. నెల రోజుల బ్రేక్ తర్వాత మళ్లీ టీమిండియా క్రికెటర్లు ప్రాక్టీస్ షురూ చేశారు. కొత్త కోచ్ గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలో శిక్షణ జరుగుతోంది. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్, బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ కూడా ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటున్నారు. ఈ క్రికెటర్లనశిక్షణకు సంబంధించిన ఫొటోలను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రసవత్తరమైన హోం సీజన్ కోసం టీమిండియా కౌంట్‌డౌన్ మొదలైనట్లు అందులో పేర్కొంది. కాగా బంగ్లాదేశ్‌తో రెండు టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ నెల 19వ తేదీ నుండి చెన్నైలో తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. కోచ్ గంభీర్‌తో పాటు, అతని సపోర్టు స్టాఫ్‌కు ఇది తొలి టెస్టు సిరీస్ కానుంది.

# భారత్ చేతిలో పాక్ ఓటమి

### 2-1 తేడాతో సెమీస్‌కు



**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. టోర్నీ ఆఖరి లీగ్ నామమాత్రపు మ్యాచ్‌లో దాయాదిని 2-1తో ఓడించింది. తద్వారా లీగ్ దశలో ఓటమన్నది లేకుండానే సెమీస్ వరకూ అజేయంగా నిలిచింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించిన భారత్ సెమీస్ చేరుకోగా, చైనా లోని మోకీ వేదికగా శనివారం పాక్‌తో నామమాత్రపు మ్యాచ్ ఆడింది. ఇందులో కూడా విజయం సాధించింది. కాగా ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ ఇప్పటికే సెమీ ఫైనల్ చేరుకున్నాయి. టీమిండియా 12 పాయింట్లతో పాక్ 8 పాయింట్లతో టాప్-4 బెర్తులను ఖరారు చేసుకున్నాయి. అయితే లీగ్ దశలో నామమాత్రపు పోరులో దాయాదులు పోటీ పడటం మరింత ఆసక్తిని పెంచింది. ఈ నేపథ్యంలో ఆది నుండి వరుస విజయాలతో జోరు మీదున్న హర్మన్‌ప్రీత్ సింగ్ సేన నామ మాత్రపు పోరులోనూ దుమ్ము లేపింది. తొలి గోల్ పాకిస్థాన్ కొట్టగా, ఆట 8వ నిముషంలో అహ్మద్ నదీం తమ జట్టుకు తొలి పాయింట్ అందించాడు. అయితే భారత్ జట్టు కెప్టెన్, ఉత్తమ డ్రాగ్‌ఫికర్లలో ఒకడైన హర్మన్‌ప్రీత్ దాయాదిని పై చేయి సాధించనివ్వకుండా అడ్డుకున్నారు. మ్యాచ్ తొలి అర్థ భాగంలోనే పెనాల్టీ కార్నర్ ద్వారా 2 గోల్స్ కొట్టి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. మిగిలిన ఆటగాళ్లంతా సమిష్టిగా రాణించి మ్యాచ్ ముగిసే వరకూ పాక్‌కు మరో గోల్ చేసే అవకాశం ఇవ్వకుండా గెలుపు సాధించింది. ఇక ఈ టోర్నీలో భారత్ అంతకు ముందు చైనాను 3-0తోను, మలేషియాను 8-1, కొరియాను 3-1తో ఓడించింది. ఇక భారత్‌తో పాటు పాకిస్థాన్, దక్షిణ కొరియా సెమీ ఫైనల్ బెర్తులను ఇప్పటికే ఖరారు చేసుకున్నాయి. మలేషియా, చైనాలలో ఏదో ఒక జట్టు వీటితో పాటు సెమీస్‌లో నిలిచే అవకాశం ఉంది.



## ఏసియన్ ఛాంపియన్స్ విజేతగా భారత్

### 48 పతకాలను కొల్లగొట్టిన దేశ అథ్లెట్లు

**ఢిల్లీ:** సౌత్ ఏషియన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో పతకాల పంట పండింది. వీటితో పాటు, ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సైతం భారత్ కైవసం చేసుకుంది. చెన్నైలో జరిగిన ఈ ఏషియన్ జూనియర్ అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో భారత్ అథ్లెట్లు తమ సత్తా చూపించారు. ఫలితంగా ఈ టోర్నమెంట్‌లో భారత్ ఏకంగా 48 పతకాలను కొల్లగొట్టింది. అంతేకాకుండా ఓవరాల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ టోర్నమెంట్ చివరి రోజు ముగిసే సమయానికి భారత్ అథ్లెట్లు సాధించిన మొత్తం పతకాల్లో 21స్వర్ణాలు, 22రజతాలు, 5కాంస్య పతకాలుఉన్నాయి.ఇక రెండో స్థానంలో శ్రీలంక నిలిచింది. శ్రీలంక అథ్లెట్లు 35 పతకాలను దక్కించుకున్నారు.వీటిలో 9 స్వర్ణాలు, 9 రజతాలు, 5 కాంస్య పతకాలు ఉన్నాయి.

# వాణిజ్యం

## సెబి చీఫ్‌పై మరోసారి కాంగ్రెస్ ఆరోపణలు


**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** సెబి చీఫ్ మాధబి పురి బచ్‌ని కాంగ్రెస్ పార్టీ మరోసారి లక్ష్యంగా చేసుకుంది. గతంలో చేసిన ఆరోపణలకు ఆమె, ఆమె భర్త శుక్రవారం సుదీర్ఘ వివరణ ఇచ్చిన వేళ, మరోసారి కొత్త ఆరోపణలతో ముందుకొచ్చింది. సెబి ఛైర్‌పర్సన్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ ఆ పార్టీ నేత పవన్ ఖేర్ మరోసారి ఆరోపణలు గుప్పించారు. సెబీలో ఉంటూ 2017నుంచి 2023మధ్య లిస్టెడ్‌సెక్యూరిటీల్లో రూ.36.9 కోట్లు ట్రేడింగ్ చేశారంటూ ఆరోపించారు. 2018-19 పెద్ద మొత్తంలో ట్రేడింగ్ నిర్వహించారని పేర్కొన్నారు. విదేశీ ఫండ్స్‌లోనూ మదుపు చేశారని పవన్ ఖేరా ఆరోపించారు. ఇందులో చైనాకు చెందిన పెట్టుబడులూ ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం నాలుగు అంతర్జాతీయ ఫండ్స్‌లో ఆమె మదుపు చేయగా, అందులో చైనాకు చెందిన గ్లోబల్ ఎక్స్ ఎంసిఎస్‌సిఐ చైనా కన్జ్యూమర్, ఇన్వెస్కోచైనా టెక్నాలజీ ఇటిఎఫ్‌లో ఆమె పెట్టుబడులు ఉన్నాయని ఆరోపించారు. ఈ పెట్టుబడుల గురించి ఆమె ఎప్పుడు ప్రకటించారు? ఈ విషయం



ప్రభుత్వ ఏజెన్సీలకు తెలుసా? అని నిలదీశారు. అలాగే సెబీ ఛైర్‌పర్సన్ ఇచ్చిన వివరణనూ తోసిపుచ్చారు. ముఖ్యంగా ఐసిఐసిఐ, మహీంద్రా గ్రూప్ విషయంలో ఇచ్చిన వివరణ ఏమాత్రం సరిపోదని పేర్కొన్నారు. సెబి చీఫ్‌పై తమ పార్టీ నేత పవన్ ఖేరా తాజా ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోడీపై విమర్శలు ఎక్కుపెట్టింది. సెబి ఛైర్‌పర్సన్‌పై వస్తున్న ఆరోపణల గురించి మోడీకి తెలుసా? అంటూ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రశ్నించారు. బయటకు పొక్కని సున్నితమైన ధరల సమాచారం కలిగిన లిస్టెడ్ సెక్యూరిటీల్లో సెబి ఛైర్‌పర్సన్ ట్రేడింగ్ చేసిన విషయం తెలుసా? భారత్ వెలుపల సెబి చీఫ్‌కు పెట్టుబడులు ఉన్న విషయం తెలుసా? అంటూ నిలదీశారు. ఒకవేళ తెలిస్తే, పెట్టుబడులు, ఆయా తేదీలు చెప్పగలరా? ఓ వైపు చైనాతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ సెబి ఛైర్‌పర్సన్ చైనా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన విషయం తెలుసా? అని ప్రశ్నించారు.


## ప్రపంచ అత్యుత్తమ వెయ్యి కంపెనీల్లో భారత్ నుంచి 22 కంపెనీలు..

**ముంబై, సెప్టెంబరు 14:** ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీల జాబితాను తాజాగా విడుదల చేసింది. టైమ్ బెస్ట్ కంపెనీస్ 2024 పేరిట విడుదల చేసిన ఈ లిస్ట్‌లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1000 కంపెనీలు ఉండగా, వీటిలో భారత్‌కు చెందిన 22 సంస్థలు చోటు దక్కించుకున్నాయి. ఇందులో కంపెనీల జాబితాలో తొలి స్థానంలో ఏ అదానీ సంస్థనో, అంబానీకి చెందిన సంస్థనో చోటు దక్కించుకుందను కుంటే పొరపాటే. ప్రముఖ టెక్ కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ తొలి స్థానా న్ని కైవసం చేసుకుంది. టైమ్ విడుదల చేసిన అత్యుత్తమ భారతీయ కంపెనీల జాబితాలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 112 ర్యాంక్‌తో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఆ తర్వాత 119 ర్యాంకుతో ఇన్ఫోసిస్, 134ర్యాంక్‌తోవిప్రో, 187ర్యాంక్‌తో మహీంద్రా గ్రూప్ నిలిచాయి. బ్యాంకుల విభాగంలో 504 ర్యాంక్‌తో యాక్సిస్‌బ్యాంకు ముందంజలో ఉంది. ఆ తర్వాత స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 518 ర్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు 525 ర్యాంక్‌తో, కోటాక్ మహీంద్రా బ్యాంకు 551 ర్యాంకు దక్కించుకున్నాయి. ఇక రిలయన్స్ ఇండస్ట్రీస్ 646 ర్యాంకు, అదానీ గ్రూప్ 736 ర్యాంకు సంపాదించుకున్నాయి. ఉద్యోగుల సంతృప్తి, ఆదాయాల్లో వృద్ధి, సుస్థిరత, సమానత్వం ఆధారంగా టైమ్, ఈ కంపెనీకు ర్యాంకింగ్ ఇచ్చింది. 50 దేశాల్లో మొత్తం 1,70,000 మంది ఉద్యోగులపై ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపింది. దీంతోపాటు 2021 నుంచి 2023 వరకు కంపెనీ వృద్ధిని పరిగణనలోకి తీసుకుంది. 2023 నాటికి కంపెనీలు 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆదాయం కలిగి ఉన్న వాటిని ఎంపిక చేసింది. హెచ్‌సిఎల్ టెక్ 112, ఇన్ఫోసిస్ 119, విప్రో 134, మహీంద్రా గ్రూప్ 187, యాక్సిస్‌బ్యాంకు 504, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 518, ఐసిఐసిఐ బ్యాంకు 525, ఎల్‌అండ్‌టి 549, కోటాక్ మహీంద్రాబ్యాంకు 551, ఐటిసి 586, హీరో మోటోకార్ప్597, రిలయన్స్ ఇండస్ట్రీస్646, మథర్ సన్‌గ్రూప్ 697, అదానీగ్రూప్ 736, ఎన్‌టిపిసి లిమిటెడ్ 752, ఎస్ బ్యాంకు 783, బ్యాంకు ఆఫ్‌ఇండియా 850, గోద్రెజ్ 921, బజాజ్ గ్రూప్ 952, సిప్లా 957, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ 987, ఎంఆర్‌ఎఫ్ 993.



## ఆల్‌టైమ్ గరిష్టానికి భారత్ విదేశీ నిల్వలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** భారత్ విదేశీ నిల్వలు సరికొత్త రికార్డు గరిష్టాలకు చేరాయని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటనలో తెలిపింది. ఈ నెల 6వ తేదీతో ముగిసిన వారానికి భారత్ విదేశీ నిల్వలు 5.2 బిలియన్ డాలర్లు పెరిగి ఆల్‌టైమ్ హై 689.24 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకుముందు ఆగస్టు 30తో ముగిసిన వారంలో నిల్వలు 2.3 బిలియన్ డాలర్లు పెరిగి 683.99 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఆర్‌బిఐ వీక్లీ స్టాటిస్టికల్ డేటా ప్రకారం, మొత్తం విదేశీ నిల్వల్లో విదేశీ కరెన్సీ ఆస్తులవిలువ 5.10బిలియన్ డాలర్లు పెరిగి 604.1 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. విదేశీ కరెన్సీల్లో యూరో, పౌండ్, యెన్, యూఎస్ డాలర్ వంటి కరెన్సీ ఆస్తులు అధికంగా ఉన్నాయి. అలాగే బంగారం నిల్వలు 129మిలియన్ డాలర్లు పెరిగి 61.98 బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. ఐఎంఎఫ్ వద్ద మనదేశ స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 9 మిలియన్ డాలర్లు పెరిగి 4.63 బిలియన్ డాలర్లకు చేరాయి. అమెరికా డాలరుతో భారత్‌కరెన్సీ రూపాయిమారకం క్షీణతను నియంత్రించేందుకు ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు లిక్విడిటీ మేనేజ్‌మెంట్ ద్వారా జోక్యం చేసుకుంటోంది.



## పెరగనున్న వంట నూనె ధరలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** మన దేశంలో గత కొన్ని రోజులుగా స్థిరంగా ఉన్న వంట నూనెల ధరలు ఇప్పుడు మరింత పెరగనున్నాయి. ముడి, రిఫైన్డ్ వంటనూనెలపై ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఒక్కసారిగా దిగుమతి సుంకం పెంచేసింది. దీనికి సంబంధించి కేంద్రం ఒక ప్రకటనచేసింది. గతంలో వీటిపై అసలు ఎలాంటి టాక్స్ లేదు. ఇప్పుడు దాదాపు 20శాతం వరకుపెంచేసింది. ప్రపంచంలోనే అతిపెద్దవంట నూనెల ఎగుమతిదారుగా ఉన్న భారత్, స్థానికంగా నూనె పండించే రైతులకు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నిర్ణయంతో వంట నూనెల ధరలు పెరగనున్నాయి. డిమాండ్ తగ్గనుండమే దీనికికారణంగా చెప్పవచ్చు. ఈ క్రమంలోనే పామాయిల్, సోయా ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ వంటి వాటి విదేశీ కొనుగోళ్లు తగ్గుతాయని చెప్పొచ్చు. చాలా కాలం తర్వాత ప్రభుత్వం వినియోగదారులు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా వెజిటబుల్ ఆయిల్ బ్రోకరేజ్ సంస్థ సన్‌విన్ గ్రూప్ సిఇఒ సందీప్ బజోరియా అన్నారు. ఈ చర్యతో సోయాబీన్ సహా ఆయా పంటలను పండించిన రైతులకు నిర్ణయించిన కనీస మద్దతు ధర లభించనుంది. దేశీయ సోయాబీన్ ధరలు 100 కిలోలకు దాదాపు రూ.4,600 ఉన్నాయి. రాష్ట్ర సెట్ మద్దతు ధర రూ.4,892 కంటే తక్కువగా ఉంది. భారతదేశంలో కూరగాయల నూనె డిమాండ్‌లో 70శాతానికి పైగా దిగుమతుల ద్వారా వస్తుంది. ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ నుంచి పామాయిల్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుంచి సోయా ఆయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నారు. భారతదేశం ఎడిబుల్ ఆయిల్ దిగుమతుల్లో 50శాతానికిపైగా పామాయిల్ కలిగి ఉంది. కాబట్టి వచ్చే వారం పామాయిల్ ధరలపై భారత్ సుంకం పెంపు ప్రతికూల ప్రభావం చూపుతుందని న్యూఢిల్లీకి చెందిన గ్లోబల్ ట్రేడింగ్ హౌస్ డీలర్ అన్నారు.




## 'ఇవి'లను ప్రోత్సహించేందుకు కేంద్రం నయా పాలసీ..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పలు రాయితీలను అందిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి సహాయక పర్యావరణ వ్యవస్థ మెరుగుపర్చేందుకు పిఎం ఈ ఎలక్ట్రిక్ డ్రైవ్ పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటివరకు భారతదేశంలో అందుబాటులో ఉన్న ఫేమ్ స్కీమ్ గడువు ఈ యేడాది మార్చిలో ముగిసింది. పిఎం ఈ డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్కులతో పాటు ఎలక్ట్రిక్ అంబులెన్స్‌ల కొనుగోలుపై రాయితీలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు మొత్తం 10,900 కోట్లను కేటాయించింది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం పిఎం ఇ-బస్ సేవా-చెల్లింపు భద్రతా మెకానిజం పథకాన్ని కూడా ప్రవేశపెట్టింది. ఇది 33,435 కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్ వ్యయంతో 2028-29 వరకు భారతదేశం అంతటా 38వేల కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులను విడుదల చేయాలనే లక్ష్యంతో ఉంది. కొత్తగా ప్రవేవపెట్టిన పిఎం ఇ-డ్రైవ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పిఎం ఇ-డ్రైవ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.10,900 కోట్లు కేటాయించింది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కింద పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ మూడు చక్రాల వాహనాలు, ఎలక్ట్రిక్ అంబులెన్స్‌లు, ఎలక్ట్రిక్ ట్రక్కులు, ఇతర ఇవిలను ప్రోత్సహించడానికి రూ.33,679 కోట్ల విలువైన రాయితీలు లేదా డిమాండ్ ప్రోత్సాహకాను అందిస్తుంది. పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ కార్లు, హైబ్రిడ్ కార్లకు ప్రోత్సాహకాలు అందించడానికి బడ్జెట్ కేటాయింపులు లేవు. అంటే పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన కొనుగోలుదారులకు మద్దతు ఇవ్వదు. అయితే ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన కొనుగోలుదారులకు మద్దతు ఇవ్వదు.



## ఉల్లిగడ్డలపై నిషేధం ఎత్తివేత

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దేశీయంగా ఉల్లి ధరలు పెరగకుండా ఎగుమతులపై కేంద్రం గతేడాది ఆంక్షలు విధించింది. తాజాగా వీటిని ఎత్తేయడంతో తిరిగి ఎగుమతులు పెరిగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వంతొలుత ఆంక్షలు పెట్టిన సమయంలో 40శాతం ఎగుమతి సుంకం చెల్లించాలనే నిబంధన తీసుకొచ్చారు. ఈ యేడాది మే నెలలో ఆ సుంకాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే అదే సమయంలో టన్ను ఉల్లి ఎగుమతికి 550 డాలర్లు కనీస ధరను నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువకు ఉల్లిని విదేశాలకు అమ్మకూడదు. దాంతో ఎగుమతులు తగ్గి దేశీయంగా ధరలు పెరగకుండా కట్టడి చేయొచ్చని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా జూన్‌లో ఉల్లి ఎగుమతులు 50శాతానికిపైగా పడిపోయాయి. 2024-25 యేడాదికిగాను జులై 31, 2024 వరకు 2.60 లక్షల టన్నుల ఉల్లిపాయలను ఎగుమతి చేశారు. అదే 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా 17.17 లక్షల టన్నుల ఉల్లి పాయలను ఎగుమతి చేశారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో దేశంలోనే అతిపెద్ద ఉల్లి మార్కెట్ ఉంది. ఏప్రిల్-జూన్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి స్థానికంగా ఓట్లుతగ్గిపోవడంకొంత ఆందోళన కలిగించే అంశంగా పరిణమించింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.